RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 17-04-2026 శుక్రవారం | సంపుటి : 13 | సంచిక : 46 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal
Follow us on

## మహిళల బిల్లును వారు వ్యతిరేకిస్తే
# నాకే పేరొస్తుంది

## 2029 లోక్ సభ ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్ల అమలు

- మొదలైన పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
- మూడు రాజ్యాంగ సవరణ బిల్లుల ప్రతిపాదన
- దేశ చరిత్రతలో కీలక ఘట్టమని ప్రధాని మోడీ ప్రశంసం
- 25-30 యేళ్ల క్రితం మొదలైన చట్టసభల్లో మహిళల రిజర్వేషన్ల ఆలోచనను ఇప్పుడు పరిణత దశకు తీసుకువచ్చాం
- ఇదే మన ప్రజాస్వామ్య ఘనత
- మనదేశం ప్రజాస్వామ్య మాతృభూమి : ప్రధాని నరేంద్ర మోడీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం):** లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుతో పాటు చర్చకు వచ్చిన డీలి మిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్న ప్రతిపక్ష పార్టీలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం నాడు పరోక్ష విమర్శలు చేశారు. ఈ బిల్లుల వెనుక తనకు రాజకీయ స్వార్థం ఉందని కొందరు భావిస్తున్నారని, ఒకవేళ వారు ఈ చట్టాలను వ్యతిరేకిస్తే, దానివల్ల తనకు రాజకీయ లబ్ధి చేకూరడం సహజమే అని ఆయన వ్యాఖ్యానించారు. లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ చట్టాన్ని త్వరితగతిన అమలు చేసేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న ప్రధాని మోడీ, ఈ బిల్లులు ఆమోదం పొందితే ఆ ఘనతను అందరూ పంచుకుంటారని, రేపు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ ప్రకటనలు ఇవ్వడానికి, అందరి ఫోటోలను ముద్రించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందితే ఎవరికీ ఎలాంటి రాజకీయ లబ్ధి చేకూరదని ఆయన అన్నారు. ఇక్కడ, ఇందులో మోడీకి ఏదో రాజకీయ స్వార్థం ఉందని కొందరు భావిస్తున్నారు. ఒకవేళ వారు దీనిని వ్యతిరేకిస్తే, నాకు రాజకీయ లబ్ధి చేకూరడం సహజమే. కానీ వారు కనుక సహకరించి ముందుకు సాగితే, ఎవరికీ ఎటువంటి రాజకీయ ప్రయోజనమూ దక్కదు. మాకు ఆ ఘనత (క్రెడిట్) ఏమీ వద్దు, అని ఆయన అన్నారు. ఇది ఆమోదం పొందిన వెంటనే, అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ రేపే ప్రకటనలు ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను. అందరి ఫోటోలను ముద్రించడానికి కూడా నేను సిద్ధమే. ఆ ఘనతను మీరే తీసుకోండి. మీలో ఎవరి ఫోటోనైతే ముద్రించుకోవాలని మీరు కోరుకుంటారో, ప్రభుత్వ ఖర్చుతో దానిని ముద్రించి ఇవ్వడానికి నేను సిద్ధంగా ఉన్నాను, అని ఆయన అన్నారు. రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026, డీలిమిటేషన్ బిల్లు, 2026 బిల్లులను గురువారం ఉదయం లోక్‌సభలో ప్రవేశపెట్టి, పరిశీలన, ఆమోదం నిమిత్తం చర్చకు స్వీకరించారు.

## మహిళల బిల్లు కాంగ్రెస్ ఆలోచన

### డీలిమిటేషన్ ను ముందుకు తీసుకువచ్చి ఒబిసిలకు అన్యాయం చేస్తున్నారు : కాంగ్రెస్ ఎంపి ప్రియాంకగాంధీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం) :** మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రక్రియ, అమలుపై పలు ఆందోళనలను వ్యక్తం చేస్తూ, ఈ చట్టాన్ని కేంద్రం తొందరపాటుతో తీసుకువస్తోందని, పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. ప్రభుత్వం తొందరపాటుతో పనిచేస్తోందని, 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను చేపట్టడానికి ప్రయత్నిస్తోందని, ఇది సరైనది కాదని ఆమె వాదించారు. ఆమె ప్రకారం, ఇంతటి ప్రధాన సంస్కరణకు పటిష్టమైన, నవీకరించిన సమాచారం అవసరం.

**డీలిమిటేషన్ పై ఆందోళన :** పార్లమెంటును 50 శాతం విస్తరించాలన్న ప్రతిపాదనను గాంధీ ప్రశ్నించారు.

## తెలంగాణపై తేజస్వి సూర్య
# విపరీత వ్యాఖ్య

### తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోలుస్తూ లోక్ సభలో బిజెపి ఎంపి వ్యాఖ్య

### తేజస్వికి బుర్రలేదు : పొన్నం
## ఘాటు స్పందన





### తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన తేజస్వి : హరీశ్ రావు

### తెలంగాణ అస్తిత్వమంటే బీజేపీకి గౌరవం లేదు : కెటిఆర్





### తెలంగాణ ఆకాంక్షలంటే
## అంత చులకనా?
### రాష్ట్ర బిజెపి ఎంపిలు స్పందించాలి : జాగృతి అధ్యక్షురాలు కవిత



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం బ్యూరో) :** కాంగ్రెస్, యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ (యుపిఎ) అవిభజిత ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాన్ని ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణగా విభజించిన తీరు బ్రిటి షర్లు భారత్, పాకిస్తాన్‌ను విభజించిన తీరుకన్నా ఘోరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఆంధ్రపదేశ్ విభజనను ఆయన భారత విభజనతో పోల్చారు. డీలిమిటేషన్ బిల్లుపై ప్రతిపక్షాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఎలాగైనా అడ్డుకోవాలని చూస్తున్నార న్నారు. అది ఆలస్యమయ్యేలా చేసేందుకే ప్రతిపక్షాలు కొత్త దారులు వెతుకుతున్నాయని ఆయన మండిపడ్డారు.గురువారం లోక్‌సభలో డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా తేజస్వీ.. సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు, రాష్ట్రాల జీఎస్‌డీపీ ఆధారంగా లోక్‌సభ సీట్ల సంఖ్యను పెంచాలన్న రేవంత్ రెడ్డి ప్రతిపాదనను చూసి తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. సీట్ల సంఖ్యను జీఎస్‌డీపీ ముడిపెట్టాలన్న రేవంత్ రెడ్డి సలహా అత్యంత మూర్ఖత్వంగా ఉందన్నారు.

## బండలు పగులుతున్న
# ఎండలు

### 12 జిల్లాలకు వాతావరణ శాఖ హై అలర్ట్

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (ఎఎంఎస్) :** తెలంగాణలో ఎండలు ఉగ్రరూపం దాలుస్తున్నాయి. భానుడి ప్రతాపంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అల్లాడిపోతున్నారు. పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. దీంతో వాతావరణ శాఖ గురువారం హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. వచ్చే రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం పేర్కొన్నది. ఉష్ణోగ్రతలు క్రమేపీ 1 నుంచి 2 డిగ్రీల వరకు పెరగొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. గురువారం నుంచి మూడు రోజులపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వడగాలులు వీచే ప్రమాదం ఉంది. ఆరెంజ్ హెచ్చరికలు ఉన్న జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు తీవ్రంగా ఉంటాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.



# ఏ రాష్ట్రానికి ఎన్నెన్ని?

### డీలిమిటేషన్ తరువాత రాష్ట్రాల వారీగా పెరగనున్న సీట్లపై అమిత్ షా వివరణ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం) :** ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన, రాజ్యాంగ సవరణ చర్యల వల్ల దక్షిణ రాష్ట్రాలపై పడే ప్రభావం గురించి లోక్‌సభలో వ్యక్తమవుతున్న ఆందోళనలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం స్పందిస్తూ, వారి ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గదని స్పష్టం చేశారు. చర్చ సందర్భంగా షా మాట్లాడుతూ, దక్షిణాది ప్రాంతం రాజకీయ ప్రాబల్యాన్ని కోల్పోతుందన్న వాదనలు తప్పుదోవ పట్టించేవి అని, వాస్తవానికి సీట్ల పునర్విభజన వల్ల ఆ ప్రాంతం నుంచి ఎంపీల సంఖ్య పెరుగుతుందని, సభలో వారి వాటా స్వల్పంగా మెరుగుపడుతుందని అన్నారు.

**సీట్లు పెరగనున్నాయి :** కీలక దక్షిణ రాష్ట్రాల్లో అంచనా వేసిన సీట్ల పెరుగుదలను షా వివరించారు. కర్ణాటక ప్రాతినిధ్యం 28 నుంచి సుమారు 42-43 సీట్లకు పెరగవచ్చని, ఆంధ్రప్రదేశ్‌లో సీట్ల సంఖ్య 38కి చేరవచ్చని అంచనా. తెలంగాణ సీట్లు 17 నుంచి 26కు, తమిళనాడు సీట్లు 39 నుంచి 59కి పెరగవచ్చు. ఈ మార్పులు జనాభా సర్దుబాట్లను ప్రతిబింబిస్తున్నాయని, దక్షిణ రాష్ట్రాల సాపేక్ష బలాన్ని ఏమాత్రం తగ్గించవని ఆయన నొక్కి చెప్పారు. అసమతుల్యత ఉందన్న ప్రతిపక్షాల వాదనలను తిప్పికొడుతూ, ఎలాంటి నష్టం లేదు, అని షా అన్నారు.

**వాటా స్థిరంగా ఉంటుంది :** తన వాదనను బలపరిచేందుకు హోం మంత్రి శాతాల వారీగా వాటాలను కూడా ప్రస్తావించారు. కర్ణాటకకు ప్రస్తుతం లోక్‌సభ సీట్లలో సుమారు 5.15% వాటా ఉంది, ఈ పెరుగుదల తర్వాత కూడా అది దాదాపుగా స్థిరంగా ఉంటుంది. ప్రస్తుతం సుమారు 4.60%గా ఉన్న ఆంధ్రప్రదేశ్ వాటా కూడా యథాతథంగా కొనసాగుతుంది. అదేవిధంగా, తెలంగాణ వాటా 3.13% నుండి సుమారు 3.18%కి స్వల్పంగా పెరుగుతుంది,

## రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ఎన్నికను బాయ్‌కాట్ చేయనున్న ప్రతిపక్షం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం):** పార్లమెంటరీ సంప్రదాయాలను కేంద్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం బలహీన పరుస్తోందని ఆరోపిస్తూ, రాజ్యసభ ఉప చైర్మన్ పదవికి జరిగే ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రతిపక్షాలు గురువారం ప్రకటించాయి. లోక్‌సభలో గత ఏడేళ్లుగా ఉప సభాపతిని నియమించనందుకు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న నిరసనలో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజ్యసభ కాంగ్రెస్ చీఫ్ విప్ జైరాం రమేష్ తెలిపారు. నామినేటెడ్ సభ్యుడైన హరివంశ్‌ను ఆ పదవికి జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) అభ్యర్థిగా ఎంపిక చేశారని, గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని ఆయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం గత ఏడేళ్లుగా లోక్‌సభకు ఉప సభాపతిని నియమించలేదని రమేష్ ఎక్స్‌పై చేసిన పోస్టులో పేర్కొన్నారు. అంతే కాకుండా, జెడియు ఎంపీ హరివంశ్ పదవీకాలం

## ఫిరాయింపుల తీర్పుపై
# కౌంటర్ దాఖలు చేయండి

### స్పీకర్ కు, సంబంధిత ఎమ్మెల్యేలకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (ఎఎంఎస్) :** రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు అంశంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేయాలని స్పీకర్ సహా 9 మంది ఎమ్మెల్యేలను హైకోర్టు ఆదేశించింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నేపథ్యంలో పార్టీ మారలేదని స్పీకర్ ప్రకటించిన ఎమ్మెల్యేలు దానం నాగేం దర్, కడియం శ్రీహరి, పోచారం, అరికెపూడి గాంధీ, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాష్ గౌడ్, సంజయ్, తెల్లం వెంకట్రావుతో పాటు స్వయంగా స్పీకర్ కూడా ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. వీరం తా తమ వాదనలతో కూ డిన కౌంటర్ అఫిడవిట్‌లను దాఖలు చేయాలని కోర్టు స్పష్టం చేస్తూ తదుపరి విచారణ వచ్చే నెల 6వ తేదీకి వాయిదా వేసింది.



**హైకోర్టుకు బీఆర్ఎస్:** గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, అరికెపూడి గాంధీ, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి,

## కాంగ్రెస్ సౌత్,
# నార్త్ కుట్ర

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆగ్రహం



## ఇందిరమ్మ ఇంటి కోసం మహిళ
# ఆత్మహత్యాయత్నం

- సూర్యాపేట కలెక్టర్, ఎస్పీల సమక్షంలోనే పురుగుల మందు తాగిన ఘటన
- హుటాహుటీనా ఆస్పత్రికి తరలింపు



## విదేశీ కరెన్సీ
# పట్టివేత

### శంషాబాద్ ఎయిర్ పోర్టులో రూ. 45 లక్షల విలువైన విదేశీ కరెన్సీ స్వాధీనం



## మహిళల బిల్లుకు, డీలిమిటేషన్‌కు లింకు ఎందుకు?

- పార్లమెంట్ లో తెలంగాణ ప్రాతినిధ్యం తగ్గితే ఒప్పుకోం
- 50 శాతం సీట్ల పెంపు ప్రతిపాదన కుట్ర పూరితమైనది
- బీహార్ లో పెరిగే సీట్లకు
- తెలంగాణలో అదనంగా వచ్చి చేరే స్థానాలకు తేడా ఉంటుంది
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





“బీజేపీ నారీ (మహిళలను)ని తమ నారా (నినాదం)గా మార్చుకుంది. పెరుగుతున్న గృహ ఖర్చులు, ఎల్పీజీ సిలిండర్ల వంటి నిత్యావసరాల కొరతపై మహిళల్లో నెలకొన్న అసంతృప్తి ఉంది. కనుక, ఆ పార్టీ విజయం సాధించలేదు. బీజేపీ పాచికలు సరిపోవు. దాని ఓట్లు తగ్గుతున్నాయి, అందుకే వారు రిజర్వేషన్లు తీసుకొస్తున్నారు. బీజేపీ ఈ ఎత్తుగడను మహిళల ద్వారా వేస్తోంది, కానీ అత్యంత ఇబ్బందుల్లో ఉన్నది మహిళలే. వారి వంటగదులు ఖాళీగా ఉన్నాయి. ఆ విషయాన్ని బిజెపి గుర్తించడం లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఎన్నికల ప్రయోజనాలే ధ్యేయంగా రూపొందించారు. సంస్కరణలను తీసుకురావడం కంటే బీజేపీ అధికారంలో కొనసాగడానికి సహాయపడటమే దీని లక్ష్యం.”

* – అఖిలేష్ యాదవ్, సమాజ్‌వాది పార్టీ అధినేత

## వేమన పద్యం

అంతరంగమందునపరాధములు చేసి
మంచివానివలెను మనుజుడుండు
ఇతరు లెరుగకున్ననీశ్వరు డెరుగడా
విశ్వదాభిరామ! వినురవేమ



## సంపాదకీయం

# ఇక భారీ పార్లమెంటు!

అధికారంలో ఉన్నవారు తమకున్న సంఖ్యా బలంతో ఎంత చీకటిని కుమ్మరించినా అనుభవించి తీరవలసిందే. విపక్షం అప్రమత్తత ఒక్కటే దీని నుంచి ఎంతో కొంత ఊరట కలిగించగలదు . మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని దేశం ఏనాడో సంకల్పం చెప్పుకున్నది.అయితే అది అదే పనిగా ఆలస్యమవుతూ వచ్చింది .బిజెపి నాయకత్వం లోని ఎన్ డి ఎ ప్రభుత్వం 2023 లో ఇందుకోసం తీసుకొచ్చిన బిల్లు సైతం మహిళల కోటాను తక్షణమే అమల్లోకి తేవాలని ఉద్దేశించలేదు.ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత జరిగే మొదటి జనాభా లెక్కల సేకరణ పిమ్మట మహిళల కోటా ను అమలు చేయాలని ఆ బిల్లు పేర్కొన్నది. అది 2023 సెప్టెంబర్ 21న పార్లమెంటు ఆమోదం పొంది చట్టమయింది.ఆ చట్టం ప్రకారం వచ్చే సంవత్సరంలో ముగియనున్న ప్రస్తుత జనగణన తర్వాత జరగవలసిన దీలిమిటేషన్ ను, మహిళల రిజర్వేషన్ల అంశాన్ని ఇంత తొందరగా ఇప్పుడే ఎందుకు బయటకు తీయాలి, అలాగే దీనికి అవసరమంటూ నియోజక వర్గాల పునర్విభజనను ఇప్పుడే ఎందుకు చేపట్టాలి? ఈ రెండు ప్రశ్నలూ ప్రధాని మోడీ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాయి. బయటకు చూపించేది మహిళలపై వల్లమాలిన ప్రేమాభిమానాలు, ఆచరణలో లోక్ సభలో ఉత్తరాదికి భారీ సంఖ్యలో సీట్ల పెంపు.అలాగే కీలకమైన తమిళ నాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో మహిళల ఓట్లను ఆకట్టుకోడం కూడా ఈ బిల్లులను ఇంత ఆకస్మాత్తుగా ముందుకు తేవడంలోని ఆంతర్యమని వినవచ్చిన విమర్శను త్రోసి పుచ్చలేము. బిజెపి ఇంచుమించుగా ఉత్తరాది పార్టీగానే స్థిరపడిపోయింది. కర్ణాటకలో సైతం అధికారాన్ని కోల్పోయిన తర్వాత ప్రస్తుతానికైతే ఇదే సత్యం. ఈ పరిస్థితుల్లో పార్లమెంట్ లో ఉత్తరాది రాష్ట్రాల బలాన్ని పెంచుకుంటే తనకు తిరుగుండదని అది భావిస్తున్నట్లున్నది.కాని జనాభా నియంత్రణను సాధించి దేశ సంపద వృద్ధిలో విశేషంగా పాటుపడుతున్నందుకు తమకు మంచి చేయడానికి బదులు అన్యాయం చేశారని దక్షిణాది రాష్ట్రాల్లోకలిగే వేదన ను కేంద్ర పాలకులు గమనించలేదు. డీలిమిటేషన్ కు మరికొంత వ్యవధి తీసుకొని ఉండవలసింది.ఇంత హడావిడిగా ఈ చట్టాన్ని తేవడం వల్ల మహిళల కోటాలో ఉపకోటా ఇచ్చి తీరాలని గట్టిగా డిమాండ్ చేస్తూవచ్చిన ఒబిసిలకు, సామాజిక న్యాయవాదులకు ఉద్దేశపూర్వకంగా అన్యాయం తలపెట్టినట్టు అభిప్రాయపడడానికి ఆస్కారం కలిగి తీరుతుంది. మహిళల పై అంత ప్రేమ ఉంటే ఇప్పుడున్న 543 లోక్ సభ స్థానాల్లోనే వారికి మూడోవంతు కేటాయిస్తే ఎంతో ఘనంగా ఉండేది. కేవలం సీట్లు పెంచుకోవడం వల్లనే ప్రయోజన ముండదు. దానిని ప్రజాస్వామ్య భారత వికాసానికి ఎంత బాగా వినియోగించుకుంటామనేది కీలకం.





## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020


# రిటైర్మెంట్ హక్కులకు హైకోర్టు రక్షణ

హైకోర్టు తన పరిశీలనలో ఒక కీలకమైన అంశాన్ని ప్రస్తావించింది—పెన్షన్, రిటైర్మెంట్ ప్రయోజనాలు అనేవి ఉద్యోగి హక్కులు గానీ, ప్రభుత్వం ఇచ్చే దయాధర్మం కాదని. ఉద్యోగి సేవలు పూర్తయిన వెంటనే ఈ చెల్లింపులు జరగాల్సిందేనని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు గత తీర్పులను ఉటంకిస్తూ, పెన్షన్ చెల్లింపుల్లో జాప్యం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనకు సమానమని పేర్కొంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న ఉద్యోగులు తమ జీవిత అవసరాలకు ఈ నిధులపై ఆధార పడతారని, చెల్లింపుల్లో ఆలస్యం వారి గౌరవాన్ని దెబ్బతీస్తుందని కోర్టు అభిప్రాయ పడింది. “రెగ్యులర్ ఉద్యోగులకు ఒక నెల జీతం ఆగినా వారు కొంతవరకు ఎదుర్కోగలరు. కానీ పదవీ విరమణ చేసినవారికి రావాల్సిన సొమ్ము నిలిపివేయడం అనుమతించలేము. అది ప్రభుత్వ సొమ్ము కాదు, వారి సొంత సొమ్ము” అని కోర్టు స్పష్టం చేసింది. పిల్లల చదువులు, వివాహాలు వంటి కీలక అవసరాలకు ఈ నిధులు ఉపయోగపడాల్సి ఉండగా, చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించింది.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ అనంతరం వారికి చెల్లించాల్సిన ప్రయోజనాల విషయంలో నెలకొన్న జాప్యం, నిర్లక్ష్యం, పరిపాలనా లోపాలపై హైకోర్టు గట్టిగా స్పందించడం ఇటీవలి కాలంలో పరిపాలనా వ్యవస్థపై విస్తృత చర్చకు దారి తీసింది. జీవితాంతం ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులు రిటైర్ అయిన తర్వాత వారికి రావాల్సిన కేపీఎఫ్, కమ్యుటేషన్, గ్రాట్యుటీ, ఆర్జిత సెలవులు (లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్), గ్రూప్ ఇన్సూరెన్స్ వంటి కీలక ఆర్థిక ప్రయోజనాలు నెలలు, కొన్ని సందర్భాల్లో సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉండటం ఒక తీవ్రమైన సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో, ఏప్రిల్ 9లోగా అన్ని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పూర్తిస్థాయిలో చెల్లించాలని హైకోర్టు స్పష్టమైన గడువు విధించడం విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కేసు పూర్వాపరాలను పరిశీలిస్తే, రాష్ట్రంలోని పలు శాఖలకు చెందిన పదవీ విరమణ పొందిన ఉద్యోగులు తమకు రావాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో కోర్టును ఆశ్రయించడం ప్రధాన కారణంగా కనిపిస్తుంది. ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, రెవెన్యూ, పోలీస్ వంటి శాఖలకు చెందిన ఉద్యోగులు తమ ఆర్థిక ఇబ్బందులను కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కొందరికి ఆరు నెలలు, మరికొందరికి ఒకటి నుంచి రెండు సంవత్సరాలపాటు కూడా బకాయిలు అందకపోవడం వల్ల వారి జీవన విధానం తీవ్రంగా ప్రభావితమైందని వారు వాదించారు. ఈ నేపథ్యంలో దాఖలైన సుమారు 572కి పైగా కోర్టు ధిక్కరణ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వ తరపున 3,656 టోకెన్లు జారీ చేశామని, అందులో 1,056 చెల్లింపులు పూర్తయ్యాయని, మిగిలిన 2,600 టోకెన్లకు చెల్లింపులు చేయాల్సి ఉందని వివరించారు. అలాగే 758 కేసుల్లో 737 మందికి చెల్లింపులు చేశామని ప్రభుత్వం పేర్కొంది. అయితే కోర్టు ఈ వాదనలను పూర్తిగా అంగీకరించలేదు. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదిస్తూ, ఒక్కో ఉద్యోగికి 2 నుంచి 10 వరకు వేర్వేరు హెడ్ల కింద టోకెన్లు జారీ అయ్యాయని, వాటిలో కొన్నింటికి మాత్రమే చెల్లింపులు జరిగి, మిగిలినవి నిలిపివేశారని వివరించారు. కొందరికి కేవలం 20 శాతం వరకు మాత్రమే చెల్లింపులు అందాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ వాస్తవాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు “పాక్షిక చెల్లింపులు సరిపోవు, పూర్తిస్థాయిలో చెల్లించాల్సిందే” అని స్పష్టం చేసింది. ఏప్రిల్ 9లోగా చెల్లింపులు పూర్తి చేయాలని ఇచ్చిన గత ఆదేశాలను పూర్తిస్థాయిలో అమలు చేయక పోవడంపై కోర్టు తీవ్రంగా స్పందించింది. “ఒక్కటి పెండింగ్ ఉన్నా గత ఉత్తర్వుల ప్రకారం సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా హాజరుకావాల్సిందే” అని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియాకు స్పష్టంగా హెచ్చరించింది. కోర్టు మరోసారి గడువు ఇస్తున్నప్పటికీ, దాన్ని అలుసుగా తీసుకోరాదని, కోర్టుతో ఆటలు ఆడకూడదని ఘాటుగా వ్యాఖ్యానించింది. హైకోర్టు తన పరిశీలనలో ఒక కీలకమైన అంశాన్ని ప్రస్తావించింది——పెన్షన్, రిటైర్మెంట్ ప్రయోజనాలు అనేవి ఉద్యోగి హక్కులు గానీ, ప్రభుత్వం ఇచ్చే దయాధర్మం కాదని. ఉద్యోగి సేవలు పూర్తయిన వెంటనే ఈ చెల్లింపులు జరగాల్సిందేనని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు గత తీర్పులను ఉటంకిస్తూ, పెన్షన్ చెల్లింపుల్లో జాప్యం రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనకు సమానమని పేర్కొంది. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్న ఉద్యోగులు తమ జీవిత అవసరాలకు ఈ నిధులపై ఆధార పడతారని, చెల్లింపుల్లో ఆలస్యం వారి గౌరవాన్ని దెబ్బతీస్తుందని కోర్టు అభిప్రాయ పడింది. “రెగ్యులర్ ఉద్యోగులకు ఒక నెల జీతం ఆగినా వారు కొంతవరకు ఎదుర్కోగలరు. కానీ పదవీ విరమణ చేసినవారికి రావాల్సిన సొమ్ము నిలిపివేయడం అనుమతించలేము. అది ప్రభుత్వ సొమ్ము కాదు, వారి సొంత సొమ్ము” అని కోర్టు స్పష్టం చేసింది. పిల్లల చదువులు, వివాహాలు వంటి కీలక అవసరాలకు ఈ నిధులు ఉపయోగపడాల్సి ఉండగా, చెల్లింపులు ఆలస్యం కావడం వల్ల వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించింది. గణాంకాలను పరిశీలిస్తే, రాష్ట్రంలో ప్రతి ఏడాది సుమారు 60 వేల నుంచి 80 వేల వరకు ఉద్యోగులు పదవీ విరమణ పొందుతున్నారు. వీరిలో కనీసం 30 నుంచి 40 శాతం మంది రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులో ఆలస్యం ఎదుర్కొంటున్నట్లు అంచనా. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ఖజానా లోటు, నిధుల ప్రాధాన్యత మార్పు వంటి కారణాలతో ఈ చెల్లింపులు వాయిదా పడుతున్నాయి.



ఒక అంచనా ప్రకారం, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొత్తం విలువ వేల కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇందులో గ్రాట్యుటీ, కమ్యుటేషన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, డిఎ బకాయిలు ప్రధాన భాగం. ఇక ఉపాధ్యాయ సంఘాల నేతల సమాచారం ప్రకారం, కోర్టును ఆశ్రయించిన వారికి పాక్షిక చెల్లింపులు జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఇది పూర్తి పరిష్కారం కాదని, ఇంకా అనేక మంది తమ బకాయిల కోసం ఎదురు చూస్తున్నారని వారు పేర్కొంటున్నారు. కోర్టుకు వెళ్లని వారు కూడా వేలల్లో ఉన్నారని, వారికి కూడా ఈ ప్రయోజనాలు అందాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. విచారణను జూన్ 10కి వాయిదా వేసిన హైకోర్టు, ఆ తేదీకి ముందు ప్రతి పిటిషనర్‌కు పూర్తి చెల్లింపులు జరిపి, పిటిషన్ వారీగా వివరాల నివేదికలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇది పరిపాలనా యంత్రాంగానికి ఒక కీలక పరీక్షగా మారింది. ఈ ఆదేశాల నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వేగంగా క్లియర్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై పడింది. ఈ పరిణామాల ప్రభావం పరిపాలనా వ్యవస్థపై గణనీయంగా పడే అవకాశం ఉంది. మొదటిగా, ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు న్యాయ వ్యవస్థ ఎంతగానో కట్టుబడి ఉందనే సంకేతం వెలువడింది. రెండవది, భవిష్యత్తులో ఇలాంటి జాప్యాలను నివారించేందుకు ప్రభుత్వ శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. మూడవది, ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం స్పష్టమైంది. మొత్తం మీద, రిటైర్మెంట్ ప్రయోజనాల చెల్లింపుల విషయంలో హైకోర్టు జోక్యం ఒక మలుపు తిప్పే సంఘటనగా నిలిచింది. ఇది కేవలం ఒక కేసుకు సంబంధించిన తీర్పు మాత్రమే కాదు, పరిపాలనా బాధ్యతలను గుర్తు చేసే గట్టిపాఠంగా నిలుస్తోంది.

జీవితాంతం సేవలందించిన ఉద్యోగులకు వారి హక్కులను సమయానికి అందించడం ప్రభుత్వ ధర్మమనే భావనను ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసింది. భవిష్యత్తులో ఈ సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందా లేదా అనేది ప్రభుత్వ చర్యలపై ఆధారపడి ఉంటుంది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం——ఉద్యోగుల హక్కులను నిర్లక్ష్యం చేయడం ఇకపై సహించబోదని న్యాయ వ్యవస్థ గట్టిగా చెప్పింది.



సంగనబట్ల
9440595494

## హిందూ సంస్కర్తగా అంబేద్కర్?

నేడు దేశం ఒక క్లిష్టమైన సైద్ధాంతిక సంక్షోభంలో ఉంది. ఒకవైపు అధికార దాహంతో రాజ్యాంగ విలువలపై దాడులు జరుగుతుంటే, మరోవైపు పీడిత వర్గాల ఆరాధ్య దైవం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను కాషాయ శక్తులు తమ గుప్పిట్లోకి తీసుకునే కుట్రలు సాగుతున్నాయి. బాబాసాహెబ్‌ను కేవలం ఒక 'హిందూ సంస్కర్త' గా చిత్రించి, ఆయన విప్లవాత్మక బుద్ధ తత్వాన్ని, ప్రశ్నించే గుణాన్ని చంపేసే ప్రయత్నం జరుగుతోంది. ఈ మతతత్వ చీకట్లను చీల్చాలంటే.. అంబేద్కర్ – మార్క్స్ – బాలగోపాల్ ఆలోచనల కలయికతో ఒక బలమైన సామాజిక ఫ్రంట్ నిర్మించాల్సిన చారిత్రక అవసరం ఉంది. భారతదేశంలో 'కులం' అనే సామాజిక వాస్తవాన్ని విస్మరించి వర్గ పోరాటం విజయం సాధించదని అంబేద్కర్ ఏనాడో హెచ్చరించారు. అదే సమయంలో, ఆర్థిక దోపిడీని విస్మరించి కేవలం అస్తిత్వ రాజకీయాలతో పూర్తి విముక్తి రాదని మార్క్సిజం స్పష్టం చేస్తోంది. మార్క్స్ చెప్పినట్లు సంపద కేంద్రీకరణ ఒక సమస్య అయితే, ఆ సంపద అనుభవించే హక్కు కొందరికే ఉండాలని శాసించే కుల వ్యవస్థ మరో ప్రాథమిక సమస్య. ఈ రెండింటినీ కలిపి చూసినప్పుడే మనకు 'శ్రమ విభజన' వెనుక ఉన్న 'శ్రామికుల విభజన' అర్థమవుతుంది. మతతత్వ శక్తులు సరిగ్గా ఈ విభజననే ఆయుధంగా చేసుకుంటున్నాయి. శ్రామిక వర్గాన్ని కులం పేరుతో, మతం పేరుతో చీల్చి తమ పబ్బం గడుపుకుంటున్నాయి. అందుకే, ఎర్ర జెండా, నీలి జెండా భుజం భుజం కలిపితేనే ఈ దేశంలో శ్రమకు గౌరవం, మనిషికి గుర్తింపు దక్కుతాయి. ఈ రెండు సిద్ధాంతాల మధ్య ఉన్న అగాధాన్ని పూడ్చిన మేధావి కె. బాలగోపాల్. ఆయన దృష్టిలో సామాజిక విముక్తి అంటే కేవలం రాజ్య అధికారం చేపట్టడం కాదు, అది సమాజంలో ప్రతి వ్యక్తికి లభించాల్సిన 'మానవ హక్కు'. మతతత్వం అనేది కేవలం రాజకీయ అధికారం కోసం చేసే పోరాటం కాదు, అది ఒక సంస్కృతిని, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసే ప్రక్రియ అని బాలగోపాల్ ఎప్పుడో హెచ్చరించారు. ఒకవైపు అంబేద్కర్‌కు పూలమాలలు వేస్తూనే, ఆయన రాసిన రాజ్యాంగంలోని 'సెక్యులరిజం', 'సోషలిజం' వంటి పదాలను తుడిచేసే ప్రయత్నం చేయడం పాలకుల లోపాయికారీ కుట్ర. వారు అంబేద్కర్‌కు కండువా కప్పుతున్నారు కానీ, ఆయన రాసిన చట్టాలను మాత్రం కాలరాస్తున్నారు. అంబేద్కర్ ఆశించిన 'కుల నిర్మూలన'ను పక్కన పెట్టి, కేవలం 'కులాల సమన్వయం' పేరుతో ఎన్నికల రాజకీయం చేయడం నయా మనువాదం కాక మరేమిటి..? ఇలాంటి పరిస్థితుల్లో అంబేద్కర్ సంఘాలు కేవలం జయంతి ఉత్సవాలకే పరిమితం కాకూడదు. పాలకుల వద్ద 'బ్రోకర్లుగా' మారి పదవులు పొందే నాయకులను ఎండగట్టాలి. 'దళిత గృహాల్లో భోజనం' వంటి ప్రదర్శనలు చేస్తూనే, వెనుక కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ధారాదత్తం చేయడం అటు మార్క్స్‌కు, ఇటు అంబేద్కర్‌కు చేస్తున్న ద్రోహం. ఈ రెండింటినీ ప్రశ్నించే గొంతుకగా సామాజిక ఫ్రంట్ ఎదగాలి. అంబేద్కర్ కు నిజమైన నివాళి అంటే విగ్రహాల అలంకరణ కాదు.. మతతత్వానికి వ్యతిరేకంగా ఒకే వేదికపైకి రావడం. సంక్షేమ పథకాల కోసం చేయి చాపే యాచక స్థితి నుంచి, వనరుల పంపిణీలో భాగస్వామ్యం కోరే స్థాయికి సమాజం ఎదగాలి. బాలగోపాల్ ఆశించినట్లుగా.. కులం, వర్గం, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పనిచేసే అన్ని ప్రజాస్వామ్య శక్తులను ఒకే తాటిపైకి తీసుకురావాలి. అంబేద్కర్ వాదులు, మార్క్సిస్ట్ శిబిరాలు మనోవిశ్లేషణ సిద్ధాంతాన్ని జోడించుకొని ఆచరించాలి. అంబేద్కర్ అంటే కోటు వేసుకున్న విగ్రహం కాదు.. అన్యాయాన్ని చూసి తిరగబడే ఆలోచన. అంబేద్కర్ ఆశించిన సమానత్వం, మార్క్స్ కలగన్న దోపిడీ రహిత సమాజం, బాలగోపాల్ పోరాడిన మానవ హక్కులు.. ఈ మూడింటి కలయికే మతతత్వ చీకట్లను చీల్చే సూర్యోదయం. నీలి – ఎరుపు జెండాల కలయిక యయఈ రెండింటికీ మనోవిశ్లేషణను జోడించుకోవడమే ఈ దేశపు ప్రజాస్వామ్యానికి అసలైన రక్షణ కవచం..!

రాజేందర్ దామెర (దారా)

# రేపటి సమాజం కోసం.. నేటి సత్యం సాక్షిగా!

సత్యం అణచివేయబడినప్పుడు సమాజం ఎదుర్కొనే నష్టాలు అపారమైనవి. సమాజం అనేది మనుషుల మధ్య ఉండే పరస్పర విశ్వాసం మీద ఆధారపడి ఉంటుంది. పౌరులకు ప్రభుత్వం మీద, రోగికి డాక్టర్ మీద, విద్యార్థికి గురువు మీద నమ్మకం ఉండాలి. సత్యం అణచివేయబడినప్పుడు ఈ విశ్వాస పునాది కదిలిపోతుంది. నమ్మకం లేని సమాజం కేవలం భయం మీద మాత్రమే నడుస్తుంది, అది ఎంతో కాలం నిలబడదు.తప్పు చేసినవాడు సత్యాన్ని దాచగలిగితే, అతనికి శిక్ష పడదు. ఇది అతనికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. బాధితులకు న్యాయం లభించనప్పుడు, వారు వ్యవస్థ మీద నమ్మకం కోల్పోయి తిరుగుబాటు చేస్తారు లేదా నిరాశలో కూరుకుపోతారు. ఇది నేర ప్రవృత్తి పెరగడానికి దారితీస్తుంది. ఒక అబద్ధాన్ని కాపాడటానికి వంద అబద్ధాలు ఆడాలంటారు. అలాగే ఒక రంగంలో సత్యం అణచివేత మొదలైతే, అది క్రమంగా అన్ని రంగాలకు పాకుతుంది. విలువలు లేని అభివృద్ధి కేవలం రంగు పూసిన గోడ లాంటిది, అది ఎప్పుడైనా కూలిపోవచ్చు.చరిత్ర పుటలను తిరగేస్తే, సత్యాన్ని అణచివేసిన ప్రతిసారీ మానవాళి భారీ మూల్యాన్ని చెల్లించుకున్నట్లు స్పష్టమవుతుంది.

మన సమాజంలో నేడు మనం ఎదుర్కొంటున్న అనేక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్యలకు మూలకారణం ఏమిటని ఒక్క క్షణం ఆలోచిస్తే, బాహ్య కారణాల కంటే లోతైన ఒక మానసిక సత్యం మనకు కనిపిస్తుంది. మనస్సాక్షిని తట్టి అడిగితే వినిపించే ఆ చేదు నిజం ఏమిటంటే సత్యాన్ని అణచివేయడం. నిజాన్ని దాచిపెట్టడం, వాస్తవాలను వక్రీకరించడం మరియు ప్రశ్నించే గొంతుకలను నొక్కేయడం వంటివే నేటి అశాంతికి పునాదులు. భయం, స్వార్థం, అహంకారం వంటి మలినాలు మనస్సును ఆవహించినప్పుడు సత్యం బలైపోతుంది. అది ఒక చిన్న అబద్ధంగానో, మౌనంగానో మొదలై, కాలక్రమేణా సమాజాన్ని కబళించే ఒక మహా వృక్షంగా మారుతుంది. సత్యాన్ని అణచివేయడం అనేది కేవలం అబద్ధం చెప్పడం మాత్రమే కాదు, అది ఒక వ్యవస్థీకృత నేరంలా మారుతోంది. దీని స్వరూపం సందర్భాన్ని బట్టి మారుతుంటుంది. కొన్నిసార్లు ఇది అత్యంత క్రూరంగా, బహిరంగంగా జరుగుతుంది. అధికార బలమున్నవారు, ధనవంతులు తమకు వ్యతిరేకంగా వచ్చే వాస్తవాలను తొక్కిపెట్టడానికి హింసను లేదా అధికారాన్ని వాడుతుంటారు. బలహీనుల స్వరాలను వినబడకుండా చేయడం ద్వారా వారు ఒక కృత్రిమ నిశ్శబ్దాన్ని సృష్టిస్తారు.మరికొన్ని సార్లు, ఈ అణచివేత అత్యంత సూక్ష్మంగా జరుగుతుంది. నిజాన్ని నిర్భయంగా చెప్పేవారిని సమాజం నుండి వెలివేయడం, వారిని వ్యవస్థా వ్యతిరేకులుగా ముద్ర వేయడం లేదా వారిని మానసిక ఒత్తిడికి గురిచేసి ఒంటరిని చేయడం వంటివి ఇందులో భాగమే. కుటుంబ వ్యవస్థ నుండి మొదలుకొని అంతర్జాతీయ వేదికల వరకు ఈ ధోరణి కనిపిస్తుంది. ఉదాహరణకు, ఒక కుటుంబంలో ఒక పెద్ద వ్యక్తి తప్పు చేసినప్పుడు, గౌరవం పోతుంది అనే నెపంతో చిన్నవారిని మౌనంగా ఉండమని ఒత్తిడి చేస్తారు. కార్యాలయాల్లో ఉన్నతాధికారుల అవినీతిని ప్రశ్నిస్తే ఉద్యోగం ఊడుతుందనే భయం సత్యాన్ని గొంతు నొక్కుతుంది. రాజకీయాల్లో అయితే, ప్రజల దృష్టిని మళ్లించడానికి అసలు సమస్యలను పక్కన పెట్టి, భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా నిజాన్ని కప్పిపుచ్చుతారు.సత్యం అణచివేతకు ప్రధానంగా రెండు శక్తులు చోదకాల్లా పనిచేస్తాయి. మనిషి తన మనుగడ కోసం పడే ఆరాటం నుండి భయం పుడుతుంది. పర్యవసానాలకు భయపడి, సామాజిక బహిష్కరణకు వెరసి, లేదా భౌతిక దాడులకు భయపడి మనం మౌనం వహిస్తాం. కానీ ఈ మౌనం మనకు రక్షణ



ఇస్తుందా? తాత్కాలికంగా ఇస్తుంది కావచ్చు, కానీ దీర్ఘకాలికంగా ఆ మౌనమే మనం ఎదుర్కోబోయే పెద్ద విపత్తుకు కారణమవుతుంది. సత్యాన్ని దాచడం వల్ల పుట్టిన సమస్య రేపు మన ఇంటి తలుపు తట్టినప్పుడు, మనకు అండగా నిలబడే సత్యం అప్పటికే మరణించి ఉంటుంది.వ్యక్తిగత ప్రయోజనాలు, లాభాలు, హోదాను కాపాడుకోవడానికి చేసే ప్రయత్నమే స్వార్థం. నా కుటుంబం బాగుంటే చాలు, నా పదవికి ఢోకా లేకపోతే చాలు అనుకునే మనస్తత్వం ఇతరుల పట్ల మనల్ని బాధ్యతారాహిత్యంగా మారుస్తుంది. మన స్వార్థం మన కళ్లకు గంతలు కడుతుంది, దానివల్ల ఎదుటివారికి జరిగే అన్యాయం మనకు కనిపించదు. ఈ స్వార్థపూరిత నిర్ణయాలే చివరికి ఒక విచ్ఛిన్నకర సమాజానికి దారితీస్తాయి.

సత్యం అణచివేయబడినప్పుడు సమాజం ఎదుర్కొనే నష్టాలు అపారమైనవి. సమాజం అనేది మనుషుల మధ్య ఉండే పరస్పర విశ్వాసం మీద ఆధారపడి ఉంటుంది. పౌరులకు ప్రభుత్వం మీద, రోగికి డాక్టర్ మీద, విద్యార్థికి గురువు మీద నమ్మకం ఉండాలి. సత్యం అణచివేయబడినప్పుడు ఈ విశ్వాస పునాది కదిలిపోతుంది. నమ్మకం లేని సమాజం కేవలం భయం మీద మాత్రమే నడుస్తుంది, అది ఎంతో కాలం నిలబడదు.తప్పు చేసినవాడు సత్యాన్ని దాచగలిగితే, అతనికి శిక్ష పడదు. ఇది అతనికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది. బాధితులకు న్యాయం లభించనప్పుడు, వారు వ్యవస్థ మీద నమ్మకం కోల్పోయి తిరుగుబాటు చేస్తారు లేదా నిరాశలో కూరుకుపోతారు. ఇది నేర ప్రవృత్తి పెరగడానికి దారితీస్తుంది. ఒక అబద్ధాన్ని కాపాడటానికి వంద అబద్ధాలు ఆడాలంటారు. అలాగే ఒక రంగంలో సత్యం అణచివేత మొదలైతే, అది క్రమంగా అన్ని రంగాలకు పాకుతుంది. విలువలు లేని అభివృద్ధి కేవలం రంగు పూసిన గోడ లాంటిది, అది ఎప్పుడైనా కూలిపోవచ్చు.చరిత్ర పుటలను తిరగేస్తే, సత్యాన్ని అణచివేసిన ప్రతిసారీ మానవాళి భారీ మూల్యాన్ని చెల్లించుకున్నట్లు స్పష్టమవుతుంది. 1986లో జరిగిన చెర్నోబిల్ అణు విపత్తు దీనికి ఒక స్పష్టమైన ఉదాహరణ. అప్పటి ప్రభుత్వం తన వైఫల్యాన్ని దాచిపెట్టడానికి, సత్యాన్ని అణచివేయడానికి ప్రయత్నించడం వల్ల వేలాది మంది ప్రజలు ప్రాణాపాయ స్థితికి చేరుకున్నారు. ఒకవేళ వాస్తవాలను త్వరగా వెల్లడించి ఉంటే, అపారమైన ప్రాణ నష్టం జరగకుండా ఆపే అవకాశం ఉండేది.అదేవిధంగా, మన దేశంలో భోపాల్ గ్యాస్ దురంతం వెనుక కూడా సంస్థాగతమైన సత్యాల అణచివేత ఉంది. భద్రతా ప్రమాణాల లోపాన్ని ముందే గుర్తించినా, లాభాల కోసం వాస్తవాలను తొక్కిపెట్టడం వల్ల వేలాది కుటుంబాలు వీధిన పడ్డాయి. ఈ సంఘటనలన్నీ మనకు చెప్పేది ఒక్కటే సత్యాన్ని దాచడం వల్ల కలిగే లాభం క్షణికం, కానీ నష్టం శాశ్వతం.అయితే, చీకటి ఎంత దట్టంగా ఉన్నా సత్యం అనే చిన్న కిరణం దాన్ని చేదించగలదు. మహాత్మా గాంధీ గారు సత్యాన్ని ఒక ఆయుధంగా మలిచారు. "సత్యమేవ జయతే" అనేది కేవలం ఒక నినాదం కాదు, అది ఒక అజేయమైన శక్తి. డా. బి.ఆర్. అంబేద్కర్ గారు సమాజంలో పాతుకుపోయిన కులవివక్ష అనే చేదు సత్యాన్ని నిర్భయంగా బయటపెట్టారు. ఆ సత్యం చెప్పే ధైర్యమే నేడు కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపింది.నేటి కాలంలో కూడా 'విజిల్ బ్లోయర్లు' (అక్రమాలను బయటపెట్టే ధీరులు) తమ ప్రాణాలకు తెగించి సత్యాన్ని చెబుతున్నారు. వారు ఉన్నందునే ఇంకా వ్యవస్థల పట్ల ప్రజలకు ఆశ చావలేదు. ఒక చిన్న సత్యం ఒక పెద్ద సామ్రాజ్యాన్ని కూడా కదిలించగలదు.సత్యం అణచివేతను అడ్డుకోవాలంటే మనం వ్యవస్థాగత మార్పులతో పాటు వ్యక్తిగత మార్పులను కూడా ఆహ్వానించాలి.ప్రతి మనిషి తన పరిధిలో సత్యం మాట్లాడటం నేర్చుకోవాలి. అది చిన్న విషయమైనా సరే, అబద్ధానికి తోడుగా ఉండకూడదని నిశ్చయించుకోవాలి. సత్యం చెప్పేవారిని రక్షించే చట్టాలు బలంగా ఉండాలి. ఆర్టీఐ (RTI) వంటి చట్టాలను ప్రజలు విరివిగా ఉపయోగించుకోవాలి. ప్రభుత్వాలు, సంస్థలు తమ పనితీరులో పారదర్శకతను పెంచాలి. ప్రతి నిర్ణయానికి జవాబుదారీతనం ఉండాలి. మన విద్యా వ్యవస్థ మార్కుల కోసం కాకుండా, నైతికత కోసం పనిచేయాలి. పిల్లలకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పాలి. నిజం చెప్పడం వల్ల కలిగే లాభాల కంటే, దానివల్ల కలిగే మానసిక ప్రశాంతత గొప్పదని వారికి అర్థమయ్యేలా చేయాలి.నేటి కాలంలో మీడియాను సత్యం యొక్క కాపలాదారు అని పిలుస్తారు. కానీ దురదృష్టవశాత్తు, కొన్ని మీడియా సంస్థలు వ్యాపార ప్రయోజనాల కోసం సత్యాన్ని వక్రీకరిస్తున్నాయి. నిష్పక్షపాతంగా వార్తలను అందించడం మీడియా ధర్మం. అలాగే, సోషల్ మీడియా యుగంలో మనమందరం సమాచార వారధులమే. ఏదైనా వార్తను షేర్ చేసే ముందు అది సత్యమా కాదా అని నిర్ధారించుకోవడం మన కనీస బాధ్యత. మనం ఒక అబద్ధాన్ని ప్రచారం చేయడం కూడా సత్యం అణచివేతకు సహకరించడమే అవుతుంది.సత్యం అనేది సూర్యుడి లాంటిది. మేఘాలు కొద్దిసేపు దాన్ని కప్పి ఉంచవచ్చు కానీ, అది ఎప్పుడూ ఆరిపోదు. మనం ఏ సమాజాన్ని కోరుకుంటున్నాము? అబద్ధాల పునాదుల మీద కట్టిన భవనాల్నా? లేక సత్యం అనే రాతి మీద నిర్మించిన దృఢమైన సమాజాన్నా?సత్యం అణచివేత వల్ల కలిగే తాత్కాలిక సౌఖ్యం కంటే, సత్యం పక్షాన నిలబడడం వల్ల కలిగే గౌరవం మిన్న. మనం భవిష్యత్తు తరాలకు ఇచ్చే గొప్ప ఆస్తి ధనం కాదు, నిజాయితీతో కూడిన వ్యవస్థ. సత్యం మాట్లాడటం అంటే తిరుగుబాటు చేయడం కాదు, అది దేశభక్తికి చిహ్నం. మనలో ప్రతి ఒక్కరం సత్యం పక్షాన నిలబడదాం. ఎందుకంటే, సత్యం ఉన్నచోటనే శాంతి ఉంటుంది, శాంతి ఉన్నచోటనే ప్రగతి సాధ్యమవుతుంది. సత్యమేవ జయతే! మనందరం సత్యం వైపు అడుగులు వేస్తూ, అణచివేత లేని నవ సమాజాన్ని నిర్మిద్దాం. ఇది మన కర్తవ్యం, మన బాధ్యత, మన లక్ష్యం కావాలి.



డా.సూర్యదేవర రామకృష్ణ
9490754169



# జాతీయం-అంతర్జాతీయం



## పునరుద్ధరించిన ఓటర్లకు శుభవార్త

**పోలింగ్‌కు ముందు ఓటర్ల జాబితాను నవీకరించాలని**
**ఈసీని ఆదేశించిన సుప్రీం**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం):**
పోలింగ్ కు కనీసం రెండు రోజుల ముందు అప్పీలేట్ ట్రిబ్యునల్స్ ఓటరు జాబితాలో పేర్లను పునరుద్ధరించిన, పశ్చిమ బెంగాల్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అనుమతిస్తారని సుప్రీంకోర్టు గురువారం తీర్పు ఇచ్చింది.అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలపై జరుగుతున్న ప్రత్యేక విస్తృత సవరణ (సర్)లో తమ పేర్లు తొలగించిన బెంగాల్ ఓటర్లకు ఈ తీర్పు ఊరటనిచ్చింది.
రాష్ట్రంలో సర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరుపుతూ, భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జయమల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఈ ఉత్తర్వులను జారీ చేసింది.
అప్పీలేట్ ట్రిబ్యునళ్లు అప్పీళ్లను అనుమతించి, ఓటర్ల జాబితా నుండి పేర్లను చేర్చడానికి లేదా తొలగించడానికి తుది ఉత్తర్వులు జారీ చేస్తే, ఆ నిర్ణయాలను ఏప్రిల్ 23, ఏప్రిల్ 29 తేదీలలో జరిగే రెండు దశల పోలింగ్‌కు ముందే అమలు చేయాలని కోర్టు పేర్కొంది.
దీని ప్రకారం, ఏప్రిల్ 23న పోలింగ్ జరిగే నియోజకవర్గాలకు ఏప్రిల్ 21లోగా, ఏప్రిల్ 29న ఓటింగ్ జరిగే నియోజకవర్గాలకు ఏప్రిల్ 27లోగా, అనుబంధ సవరించిన ఓటర్ల జాబితాలను జారీ చేయడం ద్వారా ట్రిబ్యునల్ ఉత్తర్వులను అమలు చేయాలని భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)ని ఆదేశించింది.
అయితే, ట్రిబ్యునళ్ల ముందు తమ అప్పీళ్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నవారికి యాంత్రికంగా ఓటు హక్కు లభించదని కోర్టు స్పష్టం చేసింది. తమ అప్పీళ్లపై నిర్ణయం వెలువడే వరకు, తమ పేర్లను పునరుద్ధరించాలని కోరిన, జాబితాలో చోటు దక్కని ఓటర్లకు మధ్యంతర ఉపశమనం కల్పించడానికి ధర్మాసనం నిరాకరించింది. అటువంటి ఓటర్లను ఓటు వేయడానికి అనుమతిస్తే గందరగోళం ఏర్పడవచ్చని, ఎందుకంటే సవరించిన జాబితాలో కొత్తగా పేర్లు చేర్చిన వారిపై కూడా అభ్యంతరాలు వ్యక్తమయ్యే అవకాశం ఉందని అది పేర్కొంది.
పశ్చిమ బెంగాల్‌కు చెందిన న్యాయాధికారులు, జార్ఖండ్, ఒడిశా అధికారుల సహకారంతో, భారీ స్థాయి ధృవీకరణ ప్రక్రియను స్వల్ప వ్యవధిలోనే పూర్తి చేశారని న్యాయస్థానం పేర్కొంది.
శిక్షణ, విధానపరమైన సన్నాహాలు పూర్తయిన తర్వాత, అప్పీలేట్ ట్రిబ్యునళ్లు ప్రస్తుతం పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయని కూడా అది పేర్కొంది.ఇప్పటికే 34 లక్షలకు పైగా అప్పీళ్లు దాఖలయ్యాయని న్యాయస్థానం పేర్కొంటూ, ఈ ప్రక్రియ కోసం రూపొందించిన ప్రామాణిక నిర్వహణ విధానం ప్రకారమే వాటన్నింటినీ పరిష్కరించాలని సూచించింది. క్లిష్ట పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ఈ అప్పీళ్లను పరిష్కరిస్తున్న న్యాయాధికారుల కృషిని ధర్మాసనం అభినందించింది.సుప్రీం ఉత్తర్వులను ఆహ్వానించిన మమతసర్ వల్ల ప్రభావితమైన వారికి ఇది ఒక గొప్ప ఊరట అని పేర్కొంటూ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించారు.అందరికీ అభినందనలు. ప్రజలు సంయమనం పాటించాలని నేను మొదటి నుంచే చెబుతూ వచ్చాను. న్యాయవ్యవస్థ పట్ల నాకు ఎంతో సంతోషంగానూ, గర్వంగానూ ఉంది,అని ఆమె అన్నారు. సర్ ప్రక్రియకు సంబంధించి తాను సుప్రీం కోర్టును ఆశ్రయించిన విషయాన్ని కూడా ప్రస్తావిస్తూ, ఈ తీర్పు వెలువడిన తర్వాత తనకంటే ఎక్కువ సంతోషించిన వారు మరొకరు లేరని ఆమె పేర్కొన్నారు.
ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించబడిన వారి ఓటు హక్కులను పరిరక్షించడంలో ఈ నిర్ణయం ఒక కీలకమైన ముందడుగు అని ఆమె అభివర్ణించారు.అనుబంధ ఓటర్ల జాబితాలు ప్రచురితమైన వెంటనే, ఓటర్ల స్లిప్పులను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో జాబితాలో చోటు దక్కని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా, సవరించిన స్లిప్పులు ప్రతి ఇంటికీ చేరేలా పార్టీ కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

డీలిమిటేషన్ వివాదం

## ప్రతి దక్షిణాది రాష్ట్ర వాటా స్థిరం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం):**
ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన, రాజ్యాంగ సవరణ చర్యల వల్ల దక్షిణ రాష్ట్రాలపై పడే ప్రభావం గురించి లోక్‌సభలో వ్యక్తమవుతున్న ఆందోళనలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం స్పందిస్తూ, వారి ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గదని స్పష్టం చేశారు. చర్చ సందర్భంగా షా మాట్లాడుతూ, దక్షిణాది ప్రాంత రాజకీయ ప్రాబల్యాన్ని కొల్లగొడుతున్న వాదనలు తప్పుదోవ పట్టించేవి అని, వాస్తవానికి సీట్ల పునర్విభజన వల్ల ఆ ప్రాంతం నుంచి ఎంపీల సంఖ్య పెరుగుతుందని, సభలో వారి వాటా స్వల్పంగా మెరుగుపడుతుందని అన్నారు.

**సీట్లు పెరగనున్నాయి**
కీలక దక్షిణ రాష్ట్రాల్లో అంచనా వేసిన సీట్ల పెరుగుదలను షా వివరించారు. కర్ణాటక ప్రాతినిధ్యం 28 నుంచి సుమారు 42 43 సీట్లకు పెరగవచ్చని, ఆంధ్రప్రదేశ్‌లో సీట్ల సంఖ్య 38కి చేరవచ్చని అంచనా. తెలంగాణ సీట్లు 17 నుంచి 26కు, తమిళనాడు సీట్లు 39 నుంచి 59కి పెరగవచ్చు.ఈ మార్పులు జనాభా సర్దుబాట్లను ప్రతిబింబిస్తున్నాయని, దక్షిణ రాష్ట్రాల సాపేక్ష బలాన్ని ఏమాత్రం తగ్గించవని ఆయన నొక్కి చెప్పారు. అసమతుల్యత ఉందన్న ప్రతిపక్షాల వాదనలను తిప్పికొడుతూ, ఎలాంటి నష్టం లేదు, అని షా అన్నారు.

**వాటా స్థిరంగా ఉంటుంది**
తన వాదనను బలపరిచేందుకు హోం మంత్రి శాతాల వారీగా వాటాలను కూడా ప్రస్తావించారు. కర్ణాటకకు ప్రస్తుతం లోక్‌సభ సీట్లలో సుమారు 5.15% వాటా ఉంది, ఈ పెరుగుదల తర్వాత కూడా అది దాదాపుగా స్థిరంగా ఉంటుంది. ప్రస్తుతం సుమారు 4.60%గా ఉన్న ఆంధ్రప్రదేశ్ వాటా కూడా యథాతథంగా కొనసాగుతుంది. అదేవిధంగా, తెలంగాణ వాటా 3.13% నుండి సుమారు 3.18%కి స్వల్పంగా పెరుగుతుంది, కాగా తమిళనాడు వాటా 7.18% నుండి దాదాపు 7.23%కి చేరుకుంటుంది. ఈ స్వల్ప పెరుగుదలలు దక్షిణ రాష్ట్రాలు తమ పార్లమెంటరీ ప్రభావాన్ని నిలుపుకుంటాయని, కొన్ని సందర్భాల్లో స్వల్పంగా పెంచుకుంటాయని నిరూపిస్తున్నాయని షా నొక్కి చెప్పారు.

**దక్షిణాది సమగ్ర బలం**
మొత్తం మీద, దక్షిణ రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా పెరుగుతుందని అంచనా. ప్రస్తుతం, ఈ ప్రాంతం నుండి సుమారు 129 మంది ఎంపీలు లోక్‌సభలో ఉన్నారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఈ సంఖ్య సుమారు 195కి పెరగవచ్చు, దీంతో వారి ఉమ్మడి వాటా దాదాపు 24%కి చేరుతుంది. ప్రతిపాదిత మార్పులు దక్షిణాదికి నష్టం కలిగిస్తాయనే వాదనను ఈ విస్తరణ బలహీనపరుస్తుందని, బదులుగా జనాభా వాస్తవాలకు అనుగుణంగా ప్రాతినిధ్యాన్ని సర్దుబాటు చేసే లక్ష్యంతో చేపట్టిన విస్తృత పునర్వ్యవస్థీకరణలో వారిని లబ్ధిదారులుగా నిలుపుతుందని షా వాదించారు.

శాంతి ఒప్పందాన్ని తిరస్కరిస్తే

## యుఎస్ యుద్ధాన్ని తిరిగి ప్రారంభిస్తుంది



**వుదయం డెస్క్, ఏప్రిల్ 16:**
పాకిస్తాన్ మధ్యవర్తిత్వంతో జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు ఇరు పక్షాలను తిరిగి చర్చల బల్ల వద్దకు తీసుకురావడానికి యత్నిస్తున్న తరుణంలో, యుఎస్ ఒక కఠినమైన తుది హెచ్చరిక జారీ చేసింది. ఒకవేళ ఇరాన్ చర్చల నుంచి నిష్క్రమిస్తే, తిరిగి సైనిక చర్యలను ప్రారంభించడానికి సిద్ధంగా ఉందని యుఎస్ విదేశాంగ మంత్రి పీట్ హెగ్సెత్ హెచ్చరించారు.మేం మిమ్మల్ని గమనిస్తున్నాం అని ఆయన అన్నారు. ఇరాన్ కదలిస్తున్న ప్రతి సైనిక ఆస్తినీ యుఎస్ నిఘా ట్రాక్ చేస్తోందంటూ, ప్రస్తుత కాల్పుల విరమణ ఉన్నప్పటికీ అమెరికా దళాలు వెంట్రుకవాసిలోనే ఉన్నాయని ఆయన సూచించారు.సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి పాకిస్తాన్ ప్రతినిధి బృందం, తెహ్రాన్, వాషింగ్టన్ మధ్య మరొక విడత చర్చలను ప్రారంభించే అవకాశాలపై ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్న తరుణంలో ఈ హెచ్చరిక వెలువడింది. ఈ దౌత్యపరమైన ప్రయత్నం పట్ల వైట్‌హౌస్ ఆశావాదాన్ని వ్యక్తం చేసింది. భవిష్యత్తు చర్చలు ఇస్లామాబాద్‌లో జరిగే అవకాశం ఉందని ఒక ప్రతినిధి సూచించారు.ఇంతకు ముందుకన్నా మరింత శక్తితో అమెరికా రీలోడ్ అవుతోంది. ఇంధన పరిశ్రమను ధ్వంసం చేయలేదు. కనుక, మీకు అందుబాటులో ఉన్న ఒప్పందాన్ని అందిపుచ్చుకుంటారని ఆశిస్తున్నాను అని తెహ్రాన్‌కు పీట్ హెగ్సెత్ సందేశమిచ్చారు.దౌత్యానికి ఒక గడువు ఉంటుందని పీట్ హెగ్సెత్ స్పష్టం చేశారు. అమెరికా బలగాలు ఏ క్షణంలోనైనా పోరాటాన్ని పునఃప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాయని, ఎంత కాలం అవసరమైతే అంత కాలం ఇరాన్ ఓడరేవులపై అమెరికా తన నావికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తుందని ఆయన అన్నారు. వారాల తరబడి జరిగిన అమెరికా, ఇజ్రాయెల్ విధ్వంసకర దాడుల తర్వాత, ఇరాన్‌కు ఇకపై నావికాదళం లేదు అని నొక్కి చెబుతూ, ఇప్పుడు హొర్ముజ్ జలసంధి గుండా జరిగే రాకపోకలను అమెరికా నావికాదళం పూర్తిగా నియంత్రిస్తోందని ఆయన ఇంకా ప్రకటించారు.ఇరాన్ ఈ ఒత్తిడికి తలొగ్గలేదు. అమెరికా నావికా దిగ్బంధనం కొనసాగితే, ఎర్ర సముద్రంతో పాటు గల్ఫ్, ఒమన్ సముద్రంలో కూడా వాణిజ్యాన్ని అడ్డుకోగలమని హెచ్చరించింది. జలసంధికి ఆవల కూడా తమ పరిధిని విస్తరిస్తామని దాని సైన్యం బెదిరించింది. ఈ హెచ్చరిక ప్రపంచ ఇంధన, నౌకా రవాణా మార్కెట్లలో ప్రకంపనలు సృష్టించగలదు.

## అమీర్ హంజాపై పాక్‌లో కాల్పులు

- ఎల్‌ఇటి వ్యవస్థాపకుడు
- 26 /11 మాస్టర్ మైండ్



**వుదయం డెస్క్, ఏప్రిల్ 16:**
పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే, జమాత్‌ఉద్‌దవా (జెయుడి) అనే ముసుగు పేరుతో కార్యకలాపాలు సాగించే ఇస్లామిక్ మిలిటెంట్ సంస్థ లష్కర్ ఎతయ్యిబా (ఎల్ఇటి) వ్యవస్థాపక సభ్యుడు మౌలానా అమీర్ హంజా వాహనంపై గుర్తు తెలియని గనమెన్ గురువారం నాడు జరిపిన కాల్పులలో తీవ్రంగా గాయపడ్డారని, ఆయన పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వార్తలు వస్తున్నాయి.
కాగా, ఈ దాడి ముందస్తు ప్రణాళికతో జరిగిందని భావిస్తున్నారు. ఆయనకు పలు తీవ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు ఉన్నాయి. ముఖ్యంగా, భారతదేశంలో జరిగిన పలు దాడులలో అతడి ప్రమేయం ఉందని భారత నిఘా వర్గాలు కనుగొన్నాయి.ఒక టెలివిజన్ స్టూడియోలో రికార్డింగ్‌ను పూర్తి చేసుకొని, ఇంటికి తిరిగి వెడుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. టీవీ స్టూడియో ఆవరణ నుంచి అతడి వాహనం బయలుదేరి ముందుకు వెళ్లిన తర్వాత, కారుపై దాడి చేసేందుకు వేచి ఉన్న దుండగులు, అతడి వాహనంపై బుల్లెట్ల వర్షం కురిపించారు.

**పీకో రోడ్ సమీపంలో మెరుపు దాడి**
ప్రాథమిక నివేదికల ప్రకారం, పిండి స్టాప్‌కు సమీపంలోని పీకో రోడ్ వద్ద, ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఈ దాడి జరిగింది. మోటార్‌సైకిల్‌పై వచ్చినట్లు భావిస్తున్న దుండగులు, హంజా స్టూడియో నుంచి బయటకు వచ్చిన కొద్ది క్షణాలకే హంజా అప్రమత్తంగా లేకపోవడంతో ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.ఈ దాడిలో అతడి కుడి చేతికి బుల్లెట్ గాయమైంది. ఆ ఘటన జరిగిన సమయంలో, రిటైర్డ్ పాకిస్తానీ జడ్జి నజీర్ అహ్మద్ ఘాజీ కూడా అదే వాహనంలో ఉన్నారు.

**ఆయన 'సురక్షితంగా' ఉన్నారన్న సంస్థ**
ఘటనానంతరం హంజా ఫోటోను విడుదల చేస్తూ, ఆయన ప్రమాదం నుండి బయటపడ్డారని ష్కర్ఎతయ్యిబా రాజకీయ విభాగం పాకిస్తాన్ మర్కజీ ముస్లిం లీగ్ (పిఎంఎంఎల్) పేర్కొంది. సంస్థ తెలిపిన వివరాల ప్రకారం, కాల్పులు జరిగిన వెంటనే ఆయనకు ప్రథమ చికిత్స అందించి, ఆయనను ఇంటికి పంపించారు.
హంజా లాహోర్ పోలీసు అధికారులతో సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాడని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే, అతని పరిస్థితి లేదా దర్యాప్తు వివరాల గురించి లాహోర్ పోలీసుల నుండి ఎటువంటి అధికారిక ధృవీకరణ రాలేదు.
గుర్తుతెలియని ఇద్దరు మోటార్‌సైకిలిస్టులు ఈ దాడి చేసి, సంఘటనా స్థలం నుండి పారిపోయారని అధికార వర్గాలు సూచిస్తున్నాయి. కాల్పుల వెనుక ఉద్దేశ్యం ఇంకా అస్పష్టంగానే ఉంది.
భారతదేశం, అమెరికా ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన 'లష్కర్ఎతయ్యిబా'ను, హాఫీజ్ సయీద్‌తో కలిసి హంజా సహస్థాపించాడు.
1980ల్లో సోవియట్ దళాలకు వ్యతిరేకంగా ఆఫ్ఘన్ ముజాహిదీన్లతో కలిసి పోరాడటంతో ఆయన వెలుగులోకి వచ్చాడు. అనంతరం ఎల్ఇటి స్థాపనలో కీలక పాత్ర పోషించాడు. ఎల్ఇటి వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ తర్వాత, ఆ సంస్థలో అత్యంత కీలకమైన వ్యక్తిగా ఆయనను పరిగణిస్తారు. అంతేకాకుండా, ఆ సంస్థ కేంద్ర సలహా కమిటీలో ఆయన సేవలందిస్తున్నారని చెబుతారు.

**ఎల్ఇటి నుంచి దూరం, కొత్త సంస్థ ఏర్పాటు**
2018లో, లష్కరే తయ్యిబా (ఎల్ఇటి), దాని అనుబంధ సంస్థలైన జమాత్‌ఉద్‌దావా వంటి సంస్థలకు పాకిస్తాన్ అందిస్తున్న మద్దతును కట్టడి చేయాలంటూ అంతర్జాతీయ ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో, హంజా ఆ సంస్థ నుండి దూరమైనట్లు సమాచారం. ఆ తర్వాత ఆయన జైష్ఎమన్కాఫా అనే ఒక ప్రత్యేకమైన, అనుబంధ సంస్థను స్థాపించాడు. ఈ సంస్థ ఇప్పటికీ విస్తృత ఎల్ ఇటి నెట్‌వర్క్ పరిధిలోనే తన కార్యకలాపాలను కొనసాగిస్తోందని భారత నిఘా సంస్థలు భావిస్తున్నాయి.

## ఢిల్లీలో నావికా దళ కమాండర్ల సదస్సు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం):**
నౌసేనా భవన్‌లో భారత నావికాదళ కమాండర్ల సమావేశం ప్రారంభమైంది. నావికా దళాధ్యక్షుడు అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నౌకాదళాధికారులు, ఇతర ప్రాంతాల ఆపరేషనల్, ఏరియా కమాండర్లు, సైనిక ప్రధాన కార్యాలయాలు, నావికా దళ ప్రధాన కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.పశ్చిమాసియాలో ఘర్షణల నేపథ్యంలో, ఇంధన భద్రత సహా.. దేశ నౌకాయాన ప్రయోజనాల పరిరక్షణలో నావికా దళ విజయాలను అడ్మిరల్ ప్రశంసించారు. కార్యకలాపాల్లో పెరిగిన వేగం, సేవల్లో సమన్వయం మెరుగుపడడాన్ని అభినందించారు. పోరాట సన్నద్ధతపై నిరంతరం దృష్టి సారించాలని, అలాగే భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనేలా.. అధునాతన సాంకేతికతలను అందిపుచ్చుకొని మన దళాలు సిద్ధంగా ఉండాలని సూచించారు.మారుతున్న భౌగోళిక వ్యూహాత్మక పరిస్థితుల నేపథ్యంలో.. హిందూ మహాసముద్ర ప్రాంతంలో, అవతలి ప్రాంతంలో తన బాధ్యతలకు భారత నావికా దళం కట్టుబడి ఉంటుందని నావికా దళాధ్యక్షుడు పునరుద్ఘాటించారు. స్నేహపూర్వక దేశాలతో ద్వైపాక్షిక, బహుపాక్షిక విన్యాసాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా.. సమన్వయంతో కూడిన, విశ్వసనీయ విధానాన్ని అనుసరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఈ సమావేశంలో రక్షణ రంగానికి సంబంధించిన కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఇతర సైనిక విభాగాలతో సమన్వయం, నౌకలు తీర ప్రాంతాల్లో సామర్థ్యాన్ని పెంచుకోవడం, నిర్వహణ మరమ్మతులు, సమీకృత భద్రతా పద్ధతులు, శిక్షణ, విదేశీ సహకారం, మానవ వనరుల సమస్యలు, ఆవిష్కరణలు దేశీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం వంటి అంశాలు చర్చకు వచ్చాయి.నావికా దళ కమాండర్లనుద్దేశించి.. రక్షణ దళాల ప్రధానాధికారి జనరల్ అనిల్ చౌహాన్ ప్రసంగించారు. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులపై వారితో చర్చించారు. వేగంగా మారుతున్న యుద్ధ తంత్రాలకు అనుగుణంగా.. ఆర్థిక, సాంకేతిక అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు.

## మోసపూరిత మత మార్పిడులను నియంత్రించండి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం):**
నాసిక్‌లోని ఒక బహుళజాతి సంస్థలో (ఎమ్మెన్సీ) మత మార్పిడులు, లైంగిక వేధింపులకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో, మోసపూరిత మత మార్పిడులను నియంత్రించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ గురువారం సుప్రీం కోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది.నాసిక్‌లోని టిసిఎస్ కార్యాలయంలో పనిచేస్తున్న ఎనిమిది మంది మహిళా ఉద్యోగులు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు, బలవంతపు మత మార్పిడి ఆరోపణల నేపథ్యంలో ఈ పిటిషన్ దాఖలు చేశారు.
మత మార్పిడులను నియంత్రించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ పిటిషన్ దాఖలైంది. మత మార్పిడి కేసులను విచారించేందుకు ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయాలని, అలాగే మోసపూరిత మత మార్పిడులకు విధించే శిక్షలు ఏకకాలంలో కాకుండా, వరుస క్రమంలో అమలుయ్యేలా (కన్సెక్యుటివ్) ఉండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కూడా ఈ పిటిషన్ కోరింది.మత స్వేచ్ఛ హక్కు అనేది మోసం, బలప్రయోగం, ఒత్తిడి లేదా వంచన ద్వారా ఇతరులను మతమార్పిడి చేసే హక్కును కలిగి ఉండదని ఆ పిటిషన్ పేర్కొంది.ప్రజా శాంతి,



సంక్షేమం, నైతికతలకు లోబడి, మతాన్ని విశ్వసించే, ఆచరించే, పాటించే , ప్రచారం చేసే స్వేచ్ఛను ఆర్టికల్ 25 కల్పిస్తుందని అది తెలిపింది. ప్రతి వ్యక్తికీ తన మతాన్ని స్వేచ్ఛగా విశ్వసించే, ఆచరించే, ప్రచారం చేసే హక్కు ఉంటుందే తప్ప, ఆ హక్కును సంపూర్ణంగా లేదా అనియంత్రితంగా వినియోగించుకునే అధికారం ఉండదు. అంటే, మతాన్ని విశ్వసించే, ఆచరించే, ప్రచారం చేసే హక్కు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉన్నప్పటికీ, దానిని మాత్రం సంపూర్ణంగా లేదా అనియంత్రితంగా ఆచరించడానికి వీలుపడదు, అని పిటిషన్ వివరించింది.ఈ అభ్యర్థన పత్రం ప్రకారం, మత స్వేచ్ఛ అనేది ప్రజా శాంతి, నైతికత, సంక్షేమం, ఈ విభాగానికి సంబంధించిన ఇతర నిబంధనలకు లోబడి ఉంటుంది. తన మతాన్ని ఆచరించే స్వేచ్ఛ సంపూర్ణమైనది కాదని కూడా అందులో పేర్కొన్నారు .ఈ భావన ప్రకారం, మతం పేరుతో ఎవరైనా సరే తమకు నచ్చినట్లు ప్రవర్తించడానికి పూర్తి స్వేచ్ఛ ఉందని అర్థం కాదు. దానికి బదులుగా, ప్రతి ఒక్కరికీ తమ మతాన్ని స్వేచ్ఛగా విశ్వసించే, ఆచరించే, ప్రచారం చేసే హక్కు ఉందని దీని అర్థం. అయితే, ఈ స్వేచ్ఛ కూడా సహేతుకమైన పరిమితులకు లోబడి ఉంటుంది, అని ఆ అభ్యర్థన పత్రం వివరించింది.మోసపూరిత మత మార్పిడులను నియంత్రించేందుకు కేంద్రం, రాష్ట్రాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తాను దాఖలు చేసిన పెండింగ్ పిటిషన్‌లో, ఉపాధ్యాయ్ ఈ అభ్యర్థనను దాఖలు చేశారు.మత మార్పిడి అనేది ఒక తీవ్రమైన అంశమని, దీనికి రాజకీయ రంగు పులమకూడదని వ్యాఖ్యానిస్తూ, 2023లో సర్వోన్నత న్యాయస్థానం.

## డీలిమిటేషన్ బిల్లుపై వాగ్వాదం

**జనాభా లెక్కల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని**
**మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధం**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (వుదయం):**
గురువారం లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ కె.సి. వేణుగోపాల్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మధ్య తీవ్ర రాజకీయ వాగ్వాదం చోటుచేసుకుంది. మూడు కీలక బిల్లులను ప్రవేశ పెట్టడాన్ని వేణుగోపాల్ వ్యతిరేకించడంతో, ప్రతిపక్షం, ప్రభుత్వం మధ్య మాటల యుద్ధం చెలరేగింది. ప్రతిపాదిత చట్టాలైన—రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026,



డీలిమిటేషన్ బిల్లు, 2026,కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026—పార్లమెంటులో తీవ్ర వివాదాంశాలుగా మారాయి.

**ప్రతిపక్ష అభ్యంతరాలను తిప్పికొట్టిన అమిత్ షా**
వేణుగోపాల్ లేవనెత్తిన అభ్యంతరాలకు బదులిస్తూ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఒక విషయాన్ని స్పష్టం చేశారు: కాంగ్రెస్ నాయకుడు బిల్లుల ప్రవేశ దశలో వాటి సారాంశాన్ని ప్రశ్నించలేరని, కేవలం సాంకేతికపరమైన అభ్యంతరాలను లేవనెత్తడానికి మాత్రమే పరిమితమవుతారని ఆయన పేర్కొన్నారు. బిల్లులపై జరిగే సమగ్ర చర్చ జరిపే సమయంలో ప్రభుత్వం బలమైన సమాధానం ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.
మహిళా రిజర్వేషన్ బిల్లును ఒక తార్కిక ముగింపుకు చేర్చడానికి ఈ రెండు చట్టాలు అత్యవసరమని అమిత్ షా అన్నారు . అందుకే ఈ రెండు చట్టాలను కలిపి తీసుకువచ్చామని, ప్రతిపక్షాలు ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాయని, ఎందుకంటే తమ సమావేశంలో వారు ప్రతి అంశాన్నీ వ్యతిరేకించాలని నిర్ణయించుకున్నారని ఆరోపించారు.
భారతదేశ ఎన్నికల స్వరూపాన్ని పునర్నిర్మించే లక్ష్యంతో ప్రతిపాదించిన ఈ సంస్కరణల విషయంలో, కేవలం విధానపరమైన విభేదాలనే కాకుండా, అంతర్లీనంగా ఉన్న లోతైన రాజకీయ చీలికలను కూడా ఈ వాదోపవాదాలు స్పష్టం చేశాయి.

**జనాభా లెక్కల చర్చ, కులాల వారీగా గణన ప్రధానాంశం**
జాతీయ జనాభా లెక్కల నిర్వహణలో జాప్యంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేయడంతో ఈ చర్చ మరింత విస్తరించింది. ఈ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోందని, ఇందులో కులాల వారీగా గణన కూడా ఉంటుందని షా బదులిచ్చారు.
షా మాట్లాడుతూ, జనాభా లెక్కలు ఎందుకు నిర్వహించడం లేదని అఖిలేష్ యాదవ్ అడిగారు. జనాభా లెక్కల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని నేను యావత్ దేశానికి తెలియజేయాలనుకుంటున్నాను. కులాల వారీగా గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది, కుల సమాచారంతో పాటు గణన కూడా జరుగుతోంది. ఒకవేళ ఇది సమాజ్‌వాదీ పార్టీ చేతిలో ఉంటే, వారు కుటుంబాలకు కూడా కులాలను కేటాయించేవారు అని అన్నారు.
ముస్లిం మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ధర్మేంద్ర యాదవ్ డిమాండ్ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ, మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధం అని ఆయన పునరుద్ఘాటించారు.2027 జనాభా గణన ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని, ఇందులో కుల గణన కూడా ఉంటుందని షా స్పష్టం చేశారు. ప్రస్తుతం ఇళ్లను లెక్కిస్తున్నారు, ఇళ్లకు కులాలు ఉండవు కదా. జనాభా లెక్కింపు జరిగినప్పుడు, అందులో కులానికి సంబంధించిన ఒక విభాగం (కాలమ్) ఉంటుంది, అని ఆయన వివరించారు.

**ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల నడుమ కీలక బిల్లుల ప్రవేశం**
కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు2026, డీలిమిటేషన్ బిల్లు2026లను లోక్‌సభలో లాంఛనంగా ప్రవేశపెట్టగా, అమిత్ షా కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు2026ను ప్రవేశపెట్టారు. నారీ శక్తి వందన్ అధినియంకు సంబంధించిన సవరణలతో సహా, పలు కీలక శాసనపరమైన మార్పులను ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో ఏప్రిల్ 16 నుండి 18 వరకు నిర్వహించ తలపెట్టిన ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల సమయంలో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

**నిబంధన 66 సస్పెన్షన్— ఉమ్మడి ఆమోదానికి మార్గం సుగమం**
ఒక కీలకమైన విధానపరమైన చర్యలో భాగంగా, లోక్‌సభ కార్యకలాపాల నియమావళిలోని నిబంధన 66లోని అంశాలను నిలిపివేయాలని కూడా మేఘవాల్ ప్రతిపాదించారు. రాజ్యాంగ సవరణతో పాటు, డీలిమిటేషన్ బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల సవరణ బిల్లులను ఏకకాలంలో పరిశీలించి ఆమోదించడానికి వీలు కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశం.
నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, 2026, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లు, 2026 — ఈ రెండు బిల్లులు రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 పై ఆధారపడి ఉన్నందున, వాటిని పరిశీలనలోకి తీసుకోవడానికి, ఆమోదించడానికి ఉద్దేశించిన తీర్మానాలకు సంబంధించి, నియమం 66లోని మినహాయింపు నిబంధనను (ప్రొవిజో) సభ నిలిపివేస్తుందని ఆ తీర్మానం పేర్కొంది.
2011 జనాభా లెక్కల ప్రాతిపదికన, 2029 నుండి లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లను అమలులోకి తీసుకురావాలని భావిస్తున్న సవరణ బిల్లు ఆమోదం పొందేలా చూసేందుకు ప్రభుత్వం ప్రతిపక్షాల మద్దతును కోరుతోంది.




# సురక్షిత ప్రయాణానికి కంటి చూపే ప్రాణం




**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**జనగామలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం**
**జనగామ, ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) :**

రోడ్డు ప్రమాదాల నివారణలో కంటి చూపు అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. '99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 'అరైవ్ అలైవ్' కార్యక్రమం కింద జనగామ గ్రేయిన్ మార్కెట్ యార్డులో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రెండు జాతీయ రహదారులు ఉన్నందున వాహనదారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వయసుతో పాటు వచ్చే కంటి సమస్యలను గుర్తించి, ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. పోలీస్, రవాణా శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ అవగాహన కార్యక్రమాలను ఆయన అభినందించారు. డీసీపీ రాజ మహేంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ ఆరు నెలలకోసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారు తప్పనిసరిగా కళ్లద్దాలు ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం బాధ్యతగా గుర్తించాలని, మద్యం సేవించి వాహనాలు నడిపినా, లైసెన్స్ లేకపోయినా భారీ జరిమానాలతో పాటు జైలు శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా డ్రైవర్లకు దృష్టి సామర్థ్య పరీక్షలు నిర్వహించి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ గౌడ్, డీఎంహెచ్ఓ మల్లిఖార్జున రావు, సీఐ రెడ్డి, కౌన్సిలర్ రజని, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేలా కృషి చేయాలి
### జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూలూరుపాడు రైతు వేదికలో గురువారం మండల స్థాయి సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో రాష్ట్ర గీతాన్ని ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి సభను ప్రారంభించారు. మండలంలోని రహదారుల భద్రత అరైవ్ అలైవ్, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, మిషన్ భగీరథ, ఐసిడిఎస్, మహిళా సంఘాలు వంటి వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల వివరాలను అధికారులు సభలో తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సమస్యలను గుర్తించి పరిష్కరించే ప్రక్రియ వేగవంతమవుతోందన్నారు. ఇప్పటికే గ్రామసభలు నిర్వహించడం, సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విధులు సమర్థంగా నిర్వహిస్తేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని, వేసవి తీవ్రత దృష్ట్యా ప్రధాన కూడళ్లలో, కార్యాలయాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో ప్రజలకు సేవలు అందించేలా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు . చేయూత వంటి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికి మాత్రమే లబ్ధి చేకూరేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని అన్నారు. గ్రామ స్థాయిలో పంచాయతీ వ్యవస్థ కీలకమని, సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో తాళ్లూరి రవి, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో సమగ్ర మార్పు తీసుకురావాలి
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**
**ఖమ్మం బ్యూరో, కూసుమంచి ఏప్రిల్16(వుదయం):**

జిల్లాలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణతో గ్రామాలలో సమగ్ర మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. గురువారం కూసుమంచి మండల కేంద్రంలోని విజయరామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన మండల స్థాయి ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి ప్రతిష్టాత్మకంగా 99 రోజుల "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోని ప్రతి అంశాన్ని ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏప్రిల్ 2న గ్రామ స్థాయి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని, అదే విధంగా మండల కేంద్రాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇటీవల గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉత్సాహంతో ఉన్నారని, వారిని సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని ముఖ్యమంత్రి సూచించారని తెలిపారు.

గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో ఉన్న సమస్యలను స్థానిక నాయకత్వంతోనే పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెండింగ్ నిధులను విడుదల చేసిందని తెలిపారు.మండలంలో 690 ఇళ్లు మంజూరు కాగా, ఇంకా ప్రారంభం కాని 43 ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేలా సర్పంచులు, స్థానిక నాయకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, 500 గ్యాస్ సిలిండర్, వడ్డీ లేని రుణాలు, క్వింటాల్‌కు 500 బోనస్, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, కూసుమంచి మండల ఇన్చార్జి ఎంపీడీవో రాజారావు,

తహసీల్దార్ సైదులు, అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి, హెచ్ ఓ అపర్ణ, ఎంఈఓ వీరస్వామి, ఐసిడిఎస్ ఉమా, వైద్యాధికారి డాక్టర్ సాయి, వెటర్నరీ డాక్టర్ నీలకంఠం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## వాహన డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు, సి.పి.ఆర్ పై శిక్షణ



**డ్రైవర్లే ప్రాణదాతలు...**
**వాహనం నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించకండి**
**ఐ.జి కె. రమేష్ నాయుడు ఐపీఎస్**
**మహబూబాబాద్ ఏప్రిల్ 16 (జిల్లా వుదయం ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యక్రమం సందర్భంగా, అరైవ్ అలైవ్ -2026 లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్తి గార్డెన్స్‌లో జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పరిధిలోని ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, లారీ డ్రైవర్లు మరియు ఇతర వాహన డ్రైవర్లకు సీపీఆర్ శిక్షణ మరియు కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది .

ఈ కార్యక్రమంలో మొత్తం సుమారు 1000 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రోడ్డు భద్రత & రైల్వేస్ ఐజీ కె. రమేష్ నాయుడు, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ గారు ఐజీ ని మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది.కేసముద్రం సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఐఏఎస్ మరియు ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుండి ఎలా సమర్థవంతంగా అమలు చేస్తున్నారో ఫోటోల ద్వారా వివరించారు. అనంతరం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల వీడియోలను అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రదర్శించి, ప్రాణాల విలువ మరియు ప్రమాదాలకు దారితీసే పొరపాట్లపై అవగాహన కల్పించారు.. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, బస్సు డ్రైవర్లు, లారీ డ్రైవర్లు ఇతర వాహన డ్రైవర్లు కేవలం ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చేవారే కాకుండా ప్రమాదాల సమయంలో ముందుగా స్పందించే ప్రాణదాతలని తెలిపారు. ప్రతి డ్రైవర్‌కు సీపీఆర్‌పై అవగాహన తప్పనిసరిగా ఉండాలని, తెలియని వారు నేర్చుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్ని వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించడం, అవసరమైన వారికి కళ్లద్దాలు అందించడం, అలాగే సీపీఆర్ శిక్షణ ఇవ్వడం అని పేర్కొన్నారు.ఐజీ రమేష్ నాయుడు, ఐపీఎస్ గారు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఐఏఎస్ గారు, జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ గారుల చేతుల మీదుగా అర్హులైన డ్రైవర్లకు కళ్లద్దాలు పంపిణీ చేయబడింది. అలాగే ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాన్ని ముఖ్య అతిథులు పరిశీలించి, వైద్య సిబ్బందితో మాట్లాడి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# గ్రామ వికాసమే లక్ష్యంగా 'ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక'



**- 99 రోజుల కార్యాచరణపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద దిశానిర్దేశం**
**- కోనాయిమాకులంలో మండల స్థాయి సమీక్షా సమావేశం**
**గీసుకొండ/వరంగల్, ఏప్రిల్ 16 :వుదయం ప్రతినిధి) :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా మండలం కోనాయిమాకులం రైతు వేదికలో గురువారం రోజున మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్ర గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పది ముఖ్య అంశాలపై (పరిశుభ్రత, ఫైళ్ల పరిష్కారం, ఆరోగ్యం, రోడ్డు భద్రత, సంక్షేమం, మహిళాశిశు సంరక్షణ, డ్రగ్ నియంత్రణ, వ్యవసాయం, విద్య, పర్యావరణం) ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

కలెక్టర్ మాట్లాడుతూ..సర్పంచుల పాత్ర కొత్తగా ఎన్నికైన సర్పంచులు ప్రశ్నించే తత్వంతో, పట్టుదలతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి. ప్రభుత్వ విద్య సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందుతోంది. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి.వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉంది. సమస్యలుంటే టోల్ ఫ్రీ నంబర్ 18004253424 కు ఫిర్యాదు చేయవచ్చు. వాయిస్ రికార్డింగ్ ద్వారా వీటిని నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. అధికారుల సమన్వయంతో ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలి.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి, 21 గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి
### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి భువనగిరి ఏప్రిల్ 16(వుదయం):**

జిల్లాలోని చేనేత కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పిలుపునిచ్చారు.గురువారం ఆలేరు గౌడ సంఘ భవనంలో చేనేత కార్మికుల కోసం "ఆరోగ్య భరోసా" కార్యక్రమం నిర్వహించారు.

చేనేత వృత్తిని సాంస్కృతిక వారసత్వంగా కొనసాగిస్తున్న కార్మికులకు ఆరోగ్య రక్షణ కల్పించాలనే లక్ష్యంతో జిల్లా కేంద్రం, ఆరోగ్య శాఖ, జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ శాఖ, యాదాద్రి భువనగిరి సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు .ఈ కార్యక్రమాన్ని ఆలేరు మున్సిపల్ చైర్‌పర్సన్ బాలమణి భాస్కర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ ఆరోగ్య కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు, ల్యాబ్ పరీక్షలు అందించడంతో పాటు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. అలాగే అవసరమైన ఔషధాలను కూడా అందజేశారు. ప్రతి కార్మికుడి పూర్తి వైద్య చరిత్రను హెల్త్ కార్డులో నమోదు చేయడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిపై సమగ్ర అవగాహన ఏర్పడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి, ఏడి (హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్) శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ చేనేత సంఘం సభ్యులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. హైమవతి, ఇతర ఆరోగ్య మరియు ఫీల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా గోకారపు శ్యాం నియామకం



**హనుమకొండ, ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) :**

హనుమకొండ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడిగా సీనియర్ ఫోటో జర్నలిస్ట్ గోకారపు శ్యాం కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పౌర సంబంధాల శాఖ కార్యాలయం నుండి ఆయన గురువారం రోజున నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్యాం కుమార్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన అల్లం నారాయణకు, మారుతి సాగర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, టి.యు.డబ్ల్యూ.జే (TUWJ) హెచ్ 143 యూనియన్ నాయకులకు, తోటి ఫోటో జర్నలిస్టులకు, వీడియో జర్నలిస్టులకు, పాత్రికేయ మిత్రులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. శ్యాం కుమార్ నియామకం పట్ల జిల్లాలోని పాత్రికేయలోకం హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తోంది.

## జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ ఖరారు

**సభ్యులుగా పలువురు జర్నలిస్టుల నియామకం**
**హనుమకొండ టౌన్, ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి) :**

హన్మకొండ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీని ప్రభుత్వం అధికారికంగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది (నెం. 010432/MR/HNK/202628). జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు, వివిధ మీడియా విభాగాల నుండి సభ్యులను నియమించారు. కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి:

వర్గం ప్రతినిధి పేరు / సంస్థ హోదా చైర్మన్ జిల్లా కలెక్టర్, హన్మకొండ చైర్మజ్జ ర్నలిస్ట్ సంఘాలు గడ్డం కేశవమూర్తి (వరంగల్ వాయిస్), బి.ఆర్. లెనిన్ (TV5), వల్లాల జగన్ (స్కైలైన్) సభ్యులు పెద్ద పత్రికలు (తెలుగు) కె. సంతోష్ (సాక్షి) సభ్యుడు ఉర్దూ పత్రికలు ఎం.ఏ. నయీమ్ (సియాసత్) సభ్యుడు మధ్యతరహా పత్రికలు ఎన్. బుచ్చిరెడ్డి (ప్రజాతంత్ర) సభ్యుడు చిన్న పత్రికలు జి. మధు (న్యూస్‌బూమ్) సభ్యుడు ఎలక్ట్రానిక్ మీడియా ఎం. సుధాకర్ (మహా న్యూస్) సభ్యుడు ఫోటో జర్నలిస్టులు గోకరాపు శ్యామ్ (ది హన్స్ ఇండియా) సభ్యుడు వీడియో జర్నలిస్టులు బొల్లా అమర్ (PTI) సభ్యుడు అధికారిక సభ్యులు: ఈ కమిటీలో టీజీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే ప్రతినిధి, ఐ,పిఆర్ (I&PR) శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సభ్యులుగా ఉంటారు

. కాగా, ఐ&పిఆర్ అసిస్టెంట్ డైరెక్టర్/డిపిఆర్ఓ (DPRO) సభ్య కార్యదర్శిగా (Member Convener) వ్యవహరిస్తారు.ఈ కమిటీ జిల్లాలోని జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల మంజూరు మరియు ఇతర మీడియా సంబంధిత అంశాలను పర్యవేక్షించనుంది. 202628 కాలపరిమితికి గాను ఈ కమిటీ పనిచేయనుంది.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**వచ్చే ఏడాది నాటికి హనుమకొండను క్షయ రహిత జిల్లాగా మారుద్దాం**
**గ్రామాల్లో రోడ్ సేఫ్టీ కమిటీల ఏర్పాటు, గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు.**
**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి.**
**హనుమకొండ, ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి):**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు మండల స్థాయి సమావేశాలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. గురువారం ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన "ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నిధుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. 100% ప్రగతి సాధించిన చింతలపల్లి, ఇందిరానగర్, గుంటూరుపల్లి గ్రామాలను ఆమె అభినందించారు. మిగిలిన వారు కూడా బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు పొంది గృహాలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. 2. ఆరోగ్యం, పోషకాహారం వచ్చే ఏడాది నాటికి హనుమకొండను సంపూర్ణ టీబీ (క్షయ) రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని వైద్య సిబ్బందికి పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 100% విద్యుదీకరణ ఉండాలని, గర్భిణీలు, చిన్నారుల్లో రక్తహీనత తగ్గించేలా 'విలేజ్ న్యూట్రిషన్ డే'ను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. 3. సామాజిక భద్రత, నియంత్రణ రోడ్డు భద్రత 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని, హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించాలని సూచించారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయిని నిర్మూలించేందుకు గ్రామ స్థాయిలో కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు సమావేశం అంగన్‌వాడీ చిన్నారులకు కలెక్టర్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శేషాద్రి, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, డీపీవో లక్ష్మీ రమాకాంత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం



**దివ్యాంగులకు మోటరైజ్డ్ వాహనాలు!**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వెల్లడి**
**- మల్లంపల్లి 'మండల సభ'లో ప్రజాపాలన - ప్రగతిపై సమీక్ష**
**మల్లంపల్లి/ములుగు, ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి) :**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. గురువారం మల్లంపల్లి రైతు వేదికలో నిర్వహించిన 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' మండల సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...

విద్యా రంగం పదవ తరగతితో పాటు ఇకపై ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దివ్యాంగులకు చేయూత కోసం ఉన్నత చదువులు చదువుతున్న దివ్యాంగ విద్యార్థుల సౌకర్యార్థం వారికి మోటరైజ్డ్ వాహనాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.సామాజిక భద్రత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' అనే నూతన పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెడుతోందని వివరించారు.

రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లాలని కలెక్టర్ కోరారు. ఎకరానికి 40 వేల రూపాయల సబ్సిడీ ఇస్తున్నామని, ఇంచర్ల వద్ద నిర్మిస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ద్వారా సుమారు 300 మందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. మండల అభివృద్ధి కోసం మల్లంపల్లిలో నూతన మార్కెట్ యార్డ్, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.ఆర్.డి.ఓ కృపాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, స్థానిక తాసిల్దార్, ఎం.పి.ఓ, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి




**మండల స్థాయిలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక మండల సభ**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**
**సూర్యాపేట ఏప్రిల్ 16(వుదయం):**

ప్రజల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మునగాల మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన మండల సభలో జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులు గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామ సభలలో ప్రజా సమస్యలపై అందరూ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమం అందరికి చేరడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గ్రామ, మండల వ్యవస్థ బలోపేతం అయ్యి వేగవంతంగా సేవలు అందించాలని తెలిపారు. సమస్య లేని గ్రామాలు ఉండవని, సమస్యను గుర్తించి సత్వరమే సమస్యకు పరిష్కారం ఏ విధంగా జరుగుతుందో ఆలోచన చేసి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన అందరికి చేరాలని, చాలా మందికి ప్రభుత్వ పథకాలపై అవగాహన లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.200కోట్లతో యాంగ్ ఇండియా స్కూళ్లను నిర్మిస్తుందన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును కలెక్టర్ వివరించారు. మహాలక్ష్మి, గృహ జ్యోతి రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.శిరీష, తహసిల్దార్ సరిత ఎంపీడీవో రమేష్ సర్పంచ్ ప్రమీల ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో సంక్షేమ పథకాల అమలు



**కోదాడ ఏప్రిల్ 16(వుదయం):**

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కోదాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు.ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతురుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు అలాగే పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, గ్రామాలలో పాశుధ్య పనులు చేపట్టడం. ఈ నేపథ్యంలో వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వల్ల తమ సమస్యలు పరిష్కారమవుతున్నాయని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని... ప్రతీ గడపకి అందించేందుకు.. జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు మండల సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో హుస్సేన్, ఏఈ హౌసింగ్ జేఎస్ఎన్ మూర్తి, ఎంపిఓ రాంబాబు, ఏవో రజని గ్రామపంచాయతీ సెక్రెటరీ సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో లక్ష్మి కిరణ్ తనదైన ముద్ర

## కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ (వుదయం ప్రతినిధి)** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచి, పాలనలో తనదైన ముద్ర వేసుకున్న అధికారిగా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ గుర్తింపు పొందారని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించి డైనమిక్ అధికారిగా ఆమె పేరు సంపాదించుకున్నారని కొనియాడారు.లక్ష్మీ కిరణ్ బదిలీపై సిద్దిపేట జిల్లాకు వెళుతున్న సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, లక్ష్మీ కిరణ్ దాదాపు మూడు సంవత్సరాల పాటు కరీంనగర్ జిల్లాలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని తెలిపారు. రెవెన్యూ పరంగా అనేక క్లిష్ట సమస్యలను పరిష్కరించి ప్రజలకు చేరువయ్యారని, కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు అందరి మెప్పు పొందారని అన్నారు. ముఖ్యంగా రైతులు పండించిన వరి కొనుగోలులో జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపారని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేశారని పేర్కొన్నారు. అకుంఠిత దీక్ష, విధుల పట్ల నిబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేసిన అధికారిగా లక్ష్మీ కిరణ్ నిలిచారని కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా తనకు ఎంతో గుర్తింపునిచ్చిందని తెలిపారు. ఈ జిల్లాలో వివిధ హోదాల్లో పనిచేయడం జీవితంలో మర్చిపోలేని అనుభవమని పేర్కొన్నారు. ఉద్యోగులు, అధికారులు అందరూ ప్రజా సమస్యల పరిష్కారంలో చక్కటి సహకారం అందించారని తెలిపారు. గత కలెక్టర్ పమేలా సత్పతి, ప్రస్తుత కలెక్టర్ చిత్రా మిశ్రా సారథ్యంలో పనిచేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, వారి మార్గదర్శకత్వంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా పనిచేశానని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటానని చెప్పారు. ఈ సందర్భంగా లక్ష్మీ కిరణ్‌ను జిల్లా కలెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, టీఎన్జీవో నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవోలు కే. మహేశ్వర్, రమేష్ బాబు, డిఆర్డిఓ శ్రీధర్, ఏవో సుధాకర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కాళీచరణ్ తహసిల్దారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి కట్టుగా పని చేయాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, (వుదయం ప్రతినిధి)** గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎంబీ గార్డెన్స్ లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజాపాలన పేరిట పాలన కొనసాగుతుందని, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పింఛన్లు, గృహ జ్యోతి, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి పేరిట వడ్డీ లేని రుణాలు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడానికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుతో 99 రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల నుండి సూచనలు స్వీకరించి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ వార్డుల్లో ప్రజలకు ఉన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు ఉంటే వెంటనే యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్నాయని పేర్కొన్న కలెక్టర్, తీవ్రవాద దాడులు లేదా ఘోర రోగాల కంటే రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని అన్నారు. ప్రమాదాల నియంత్రణకు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణ, ఓవర్ స్పీడింగ్ తగ్గించడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల సమయంలో గోల్డెన్ అవర్‌లోపు బాధితులను ఆసుపత్రికి తరలిస్తే రహ వీర్ పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం అందిస్తామని, అలాగే బాధితులకు సమీప ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. డిసిపి రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి

**అదిలాబాద్, వుదయం:** రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'రోడ్డు భద్రత అవగాహన' సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి, సూచిక బోర్డులు, హెచ్చరిక లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలన్నారు.కేవలం చట్టాలు సరిపోవని, ప్రజల్లో ముఖ్యంగా యువతలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపు అత్యంత అవసరమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం మానుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలను వివరించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు (రెవెన్యూ) కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, రెవెన్యూ, రవాణా, పోలీసు, మున్సిపల్ శాఖల అధికారులు, రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

### డ్రైవర్లకు కంటి పరీక్షలు..

# రోడ్డు భద్రతపై అవగాహన



**ధర్మపురి, (వుదయం ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా గురువా రం ధర్మపురి పట్ట ణంలోని ప్రభు త్వ ఆసుపత్రిలో డ్రైవ ర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వ హించా రు. ఈ శిబిరంలో పట్టణా నికి చెం దిన ఆటో,కారు,గూడ్స్ వాహ నా ల డ్రైవర్లకు కంటి వైద్య నిపు ణు లు డాక్ట ర్ తిరుపతి, ఆసుపత్రి సూ ప రింటెం డెంట్ డాక్టర్ రవి ఆధ్వ ర్యంలో పరీక్షలు చేసి, అవసరమై న వారికి సల హాలు సూచనలు అంద జేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా సీఐ రాం నర్సిం హారెడ్డి పాల్గొ న్నారు. ఈ సంద ర్భంగా సీఐ మాట్లాడుతూ వాహన చోద కులకు కంటిచూపు అత్యంత కీలకమని పేర్కొన్నారు. చూపు మం దగించ డం వల్ల రహదారి ప్రమాదాలు జరిగే ము ప్పు ఉంద ని, దృష్టి లోపాలు ఉంటే తక్షణమే వైద్యుల సలహాతో అద్దాలను వా డా లని సూచించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపేవా రు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించా లని కోరారు. డ్రైవర్ల అజా గ్రత్త వారి ప్రాణాలకే కాకుం డా, వాహనంలో ప్రయాణించే ప్రయా ణికుల కుటుం బాలకు కూడా తీరని లోటును మిగి లిస్తుం దని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో ఎస్సై లు జి. మహేష్, ఎం. ర వీం దర్,ఆటో యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది,డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలి



**జగిత్యాల (వుదయం ప్రతినిధి)** జిల్లాలో నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్థవంతంగా నిర్వ హించాలని రాష్ట్రంలో జిల్లాను అగ్రగామిగా నిలపాలని సూచించారు మండల స్థాయిలో జరిగే సమావేశాల నేపథ్యంలో గురువారం మేడిపెల్లి మండలంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ విచ్చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గురువారం జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు సంక్షేమ పథకాల వారిగా లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని సూచించారు రైతు భరోసా రేషన్ కార్డుల పంపిణీ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మహిళలకు రుణాలు కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు మహాలక్ష్మి పథకం సన్న బియ్యం పంపిణీ వంటి అంశాలపై అర్హులైన ప్రజలకు ప్రత్యేకంగా వివరించాలన్నారు మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు విద్య వైద్యం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమం రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు జగిత్యాల జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలబెట్టే విధంగా సమావేశాలను నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు ఈ సమావేశంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి మేడి పెల్లి మండలం స్పెషల్ ఆఫీసర్ సురేంద్ర కుమార్ తహసీల్దార్ మునిందర్ ఎంపిడివో గంగాధర్ స్థానిక ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# హిందూ సమ్మేళన కార్యక్రమం



**రామకృష్ణాపూర్, (వుదయం ప్రతినిధి)**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దరాగడి శాంఖరీ గార్డెన్ లో ఈ నెల 18 న హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సమ్మేళన అధ్యక్ష, ప్రధాన కారుదర్శులు పత్తి శ్రీనివాస్, బండారి వేణుగోపాల్ తెలిపారు. శాంఖరీ గార్డెన్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సమ్మేళనంకు సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేసి వారు మాట్లాడారు. దేశంలో హిందువులపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్ట వేయాలంటే హిందువులందరు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. హిందూధర్మం, సంస్కృతి, నేటి తరానికి తెలుపడం కోసం, ఈ సమ్మేళనం ఎంతో ఉపయోగపడుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలతో ఈ సమ్మేళనానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాగ్వశ్వర్ రావు, రవికుమార్, నగేష్, కృష్ణ భాస్కర్, రమేష్, మహేందర్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్, వుదయం ప్రతినిధి :** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమాలలో అన్ని వర్గాల వారు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం సిరికొండలోని ఎ.జీ.దాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల సభలో కలెక్టర్ పాల్గొన్నారు. జయజయహే తెలంగాణ రాష్ట్ర గేయంతో సభకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల వివరాలను ఒక్కో పథకం వారీగా అధికారులు వెల్లడించడం ద్వారా పథకాల అమలులో పారదర్శకతను చాటారు. రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, గృహ జ్యోతి, చేయూత పథకం, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ తదితర వాటి ద్వారా లబ్ది పొందిన వారి వివరాలు చదివి వినిపించారు. పలువురు లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల చేకూరిన ప్రయోజనాల గురించి సభలో తమ అభిప్రాయాలు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మునుముందు అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రగతి, సంక్షేమంలో వారిని భాగస్వామ్యం చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. ప్రభుత్వం రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500/కి గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్), కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, చేయూత పథకం కింద పెన్షన్ లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతోందని అన్నారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, ఆయా పథకాల ద్వారా లబ్ది చేకూర్చడం జరుగుతుందని భరోసా కల్పించారు. తొలివిడత ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు తుది దశకు చేరాయని, త్వరలోనే ప్రభుత్వం రెండవ విడత కింద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయనుందని అన్నారు. వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న యంత్రలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పథకం కింద కల్టివేటర్లు, రోటవేటర్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలను ప్రభుత్వం సబ్సిడీపై సమకూరుస్తోందని అన్నారు. రైతులకు లాభదాయకంగా ఉండేలా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ (ఎఫ్.పీ.ఓ)లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహారాష్ట్రలోని బారామతి ప్రాంత రైతులు ఎఫ్.పీ.ఓలను ఏర్పాటు చేసుకుని, నూతన విధానాలలో పంటలను సాగు చేయడం ద్వారా ఆర్థికంగా ఎంతో వృద్ధి సాధించారని అన్నారు. జిల్లా రైతాంగం కూడా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటిస్తూ సేద్యపు రంగంలో ప్రగతి సాధించాలని, ఈ దిశగా ప్రభుత్వం రైతు వేదికల ద్వారా అమలు చేస్తున్న రైతు నేస్తం కార్యక్రమాలలో పాల్గొని పంటల సాగు విషయమై సలహాలు, సూచనలు పొందాలని కలెక్టర్ సూచించారు.

**పసుపు రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయం**

కాగా, పసుపు రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, వారికి మేలు చేకూర్చడమే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులకు భరోసా కల్పించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించాలనే ఉద్దేశ్యంతో స్థానిక మార్కెట్ యార్డులో పసుపు అమ్మకాలలో బహిరంగ వేలం విధానాన్ని అమలు చేయడం జరిగిందని అన్నారు. పసుపు పంట క్వింటాలుకు సగటున రూ. 16,000 ధర లభిస్తోందని తెలిపారు. రైతులు ఎలాంటి అపోహలకు గురి కాకూడదని, వారి ప్రయోజనాలకు విఘాతం కలుగకుండా చూస్తామని కలెక్టర్ సూచించారు.ఇదిలాఉండగా, సభలో పాల్గొన్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మండలంలో నెలకొని ఉన్న పలు సమస్యలను ప్రస్తావించగా, వాటి పరిష్కారం విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సభలో మండల ప్రత్యేక అధికారి నాగూరావు, ఎంపీడీఓ మనోహర్, తహసీల్దార్ రవీందర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ పంటతో రైతులకు అధిక లాభాలు



**కామారెడ్డి, (వుదయం ప్రతినిధి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లో గురువారం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై, జయ జయ హే తెలంగాణ రాష్ట్రగీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించే దిశగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల సమావేశంలో లేవనెత్తిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి విజ్ఞప్తిని ప్రాధాన్యంగా పరిగణించి, నిర్ణీత కాలంలో పరిష్కారం చూపించాలని సూచించారు. గ్రామ స్థాయిలో ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్, ఇతర మౌలిక వసతుల సమస్యలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.అనంతరం కలెక్టర్ సర్పంచ్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో కనీసం పది మంది రైతులతో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆయిల్ పామ్ పంట ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వినియోగించుకోవాలని కోరారు. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు, శిక్షణలు అందిస్తూ ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో పాటు, ప్రతి ఇంటికి అవగాహన కల్పించే బాధ్యత సర్పంచ్‌లపై ఉందన్నారు. ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలపై రైతులకు ప్రోత్సాహం కల్పించి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారు.అనంతరం మండల సమాఖ్య సభ్యురాలు మాట్లాడుతూ, మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ అభివృద్ధిలో సంఘాల పాత్ర గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో మహిళలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.కలెక్టర్ చొరవ తో త్వరలో మండలానికి ఆర్టీసీ బస్ రానున్నదని సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ లబ్ధిదారులు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమకు స్థిరమైన నివాసం కలగడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇంతకాలం ఎదుర్కొన్న గృహ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని, తమ కుటుంబాలకు భద్రతతో కూడిన జీవనం అందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమలాంటి పేదలకు ఇల్లు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంబంధిత అధికారులు పథకం అమలులో పారదర్శకతను పాటిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎన్ వి గిరి, డిఆర్డీవో సురేందర్, ప్రత్యేక అధికారి సతీష్, డీఎంహెచ్ ఓ రవీందర్, తహసీల్దార్ సత్యం, సర్పంచ్ శిరీష, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు




**రాజన్న సిరిసిల్ల , వుదయం ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో నిర్వహించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో గురువారం మండల సభ నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, మహిళా సంఘాల బాధ్యులు, రైతులు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.
ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్.. అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రత నియమాలు వివరించారు. పలు అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు పంపిణీ చేశారు. దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేశారు పోషక పదార్థాలతో ఉపయోగాలు తెలిపే స్టాళ్లువ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో ఆయిల్ పామ్, పురుగు మందులు పిచికారి చేసే డ్రోన్, నానో యూరియా విశేషాలు వెల్లడిస్తూ.. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పోషక పదార్థాలతో ఉపయోగాలు తెలియజేస్తూ.. మహిళా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్రాలు, ఆహార పదార్థాల స్టాళ్లను పరిశీలించి.. పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, తహసిల్దార్ సురేష్, ఎంపీడీఓ శశికళ, సర్పంచ్ మామిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్స్ కు రోడ్డు భద్రత అవగాహన



**ఆసిఫాబాద్ ( ఉదయం, ప్రతినిధి:)** "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రెబ్బెన బస్టాండ్ వద్ద మండలంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఆటో డ్రైవర్లు వేగ పరిమితులను అతిక్రమించకూడదని, మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. అవసరమైన పత్రాలు ఎల్లప్పుడూ వెంట ఉంచుకోవాలని, రాత్రి వేళల్లో వాహనాల లైట్లు సరిగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వుదయం






# 6 గ్యారంటీల అమలుకు రూ.1000 కోట్లకు పైగా వ్యయం

- కలెక్టర్ కే. హైమావతి

**సిద్దిపేట, ఏప్రిల్ 16( వుదయం ):**

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ప్రజల మరియు రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం 6 గ్యారంటీల అమలుకు రూ.1000 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం జిల్లావ్యాప్తంగా మండల స్థాయి సభలు నిర్వహించగా, కొమురవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన సభకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసేందుకు 99 రోజులపాటు ఈ కార్యాచరణ కొనసాగుతున్నదని తెలిపారు. ప్రతి వారం ఒక శాఖకు సంబంధించిన థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, హెల్త్ వీక్, అరైవ్‌అలైవ్ ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.రైతులు పంట మార్పిడి, సేంద్రియ వ్యవసాయం చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. జిల్లాలో 25 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా, ప్రతి నెల 6580 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ రహదారి భద్రతపై, మహిళా శిశు సంక్షేమ శాఖ పౌష్టికాహారంపై ప్రతిజ్ఞ చేయించగా, అనంతరం ఏర్పాటు చేసిన పోషకాహార ప్రదర్శనను కలెక్టర్ పరిశీలించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపే సురక్షిత ప్రయాణానికి మూలం

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




- 99 రోజుల ప్రజాపాలనలో భాగంగా రోడ్డు భద్రతా శిబిరం
- రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

**నాగర్ కర్నూల్,ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి):**

గురువారం నాగర్‌కర్నూల్ పోలీస్ పరేడ్ మైదానంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆటో డ్రైవర్లు, స్కూల్ బస్ డ్రైవర్లు, ఇతర వాహనదారులకు కంటి చూపు పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,.......రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక పరిణామాలకు దారి తీస్తుందని, కంటి చూపు బాగా ఉంటేనే సురక్షిత ప్రయాణం జరుగుతుందన్నారు.డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని నిరంతరం పరీక్షించుకుంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కంటి చూపు ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత ముఖ్యమని, ముఖ్యంగా వాహనదారులు ప్రతి 6 నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారు కచ్చితంగా కళ్లజోళ్లు ఉపయోగించాలని, ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని కోరారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతతో వాహనాలు నడపాలని సూచించారు. రోడ్డు మీద క్రమశిక్షణ పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించగలమని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా, సురక్షితంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే వాహనదారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అత్యంత అవసరమని, హెల్మెట్, సీటు బెల్ట్ వినియోగం, వాహన వేగ నియంత్రణ, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం వంటి ప్రాథమిక భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగాన్ని పూర్తిగా నివారించాల్సిన అవసరాన్ని కూడా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గుర్తు చేశారు."అరైవ్-అలైవ్" వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో సురక్షిత ప్రయాణంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రతి వ్యక్తి స్వీయ క్రమశిక్షణ పాటిస్తేనే రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టం గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ట్రాన్స్‌పోర్ట్ విభాగ అధికారులు, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు. అధికారులు డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు, భద్రతా ప్రమాణాలపై వివరణ ఇచ్చారు. ప్రజలు పోలీస్ శాఖ, ఆరోగ్యశాఖ సూచనలను పాటిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సమాజం మొత్తం కలిసి కృషి చేస్తేనే ప్రమాదాలను తగ్గించి సురక్షిత వాతావరణాన్ని సృష్టించవచ్చని ఆయన ఆకాంక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్... స్వయం గా డ్రైవర్లకు అక్షరాలను గుర్తించడం లో ఉన్న కంటి సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామేశ్వర్, డి.ఎస్.పి శ్రీనివాసులు, డిఎంహెచ్వో డాక్టర్ రవి నాయక్, ఆప్తాలమిక్ అధికారులు వెంకటస్వామి, కొత్త బాలాజీ ఎల్వీ ప్రసాద్ కంటి వైద్యశాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు .

# జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యులు రాక

**మహబూబ్ నగర్, ఏప్రిల్ 16(వుదయం ప్రతినిధి):**

నేడు (ఏప్రిల్ 17 న) జాతీయ ఎస్.టి. కమిషన్ సభ్యులు జాతోతు హుస్సేన్ మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు రానున్నారు.జిల్లా పర్యటనలోభాగంగా మహబూబ్ నగర్ రూరల్ మండలం లాల్య నాయక్ తండా, రామ్ నాయక్ తండా, హన్వాడ మండలం గిరిజన గ్రామాలలో పర్యటన ఉంటుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి యం. చత్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యటన అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోమధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టర్,ఎస్.పి.,వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించ నున్నారని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్విమ్మింగ్ పూల్‌లో యువకుడు మృతి

- నిర్లక్ష్యంపై ఆరోపణల
- బాధిత కుటుంబం ధర్నా, ట్రాఫిక్‌కు అంతరాయం
- పోలీసుల జోక్యంతో ధర్నా విరమణ

**సిద్దిపేట, ఏప్రిల్ 16 (వుదయం):**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో స్విమ్మింగ్ పూల్‌లో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ పట్టణంలోని తుప్రాన్ రోడ్డులో ఉన్న ఓ ప్రైవేట్ స్విమ్మింగ్ పూల్‌కు వంశీ అనే యువకుడు ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తు లోతైన ప్రాంతంలోకి వెళ్లి మునిగిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే బయటకు తీసినా, అప్పటికే అపస్మారక స్థితిలోకి వెళ్లిన వంశీ మృతి చెందినట్లు తెలిపారు.స్విమ్మింగ్ పూల్ నిర్వహణలో నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని మృతుడి బంధువులు ఆరోపించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ పట్టణంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. దీంతో కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం బంధువులను సమాధానపరచి ధర్నాను విరమింపజేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

**నారాయణపేట, ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి):**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం గా చేపట్టిన అరైవ్ అలైన్ కార్యక్రమం కింద గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యం లో ఆటో, టాక్సీ, టిప్పర్, ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ డ్రైవర్లకు నిర్వహిస్తున్న కంటి పరీక్ష లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా వయస్సు పెరుగుతున్న కొద్దీ కంటి చూపు మందగించడం, కలర్ బ్లైండ్ వంటి సమస్యలు రావచ్చని, అందువల్ల డ్రైవర్లు తరచూ కంటి పరీక్షలు చేయించుకోవడం అవసరమని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డ్రైవర్లకు కంటి వైద్య పరీక్షలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్య క్రమం చేపట్టినట్లు తెలిపారు. గతంలో కంటి పరీక్షలు చేసు కున్న కొంతమందికి కళ్లద్దాలు అందించారు. ప్రస్తుతం కంటి వైద్య పరీక్షలు చేసుకున్న వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడంతో పాటు తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అందించబడ తాయని చెప్పారు.ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్ర తపై పలు సూచనలు చేశారు. డ్రైవర్లు తప్పనిసరిగా డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలని, వేగ పరిమితులను మించకుండా వాహనాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలను పాటించాలి, మద్యం సేవించి వాహనం నడపకూడదు, కారులో సీట్ బెల్ట్, ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అని పేర్కొన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదు, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు



వాహనం నడపవద్దని హెచ్చరించారు. అలాగే వాహనాలకు సంబం ధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, పీయూసీ, రిజిస్ట్రేషన్ పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు.ఈ శిబిరం ద్వారా 100 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీ క్షలు నిర్వహించబడినట్లు తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడ గలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్డీవో రామ్ చందర్, డీఎంహెచ్ఓ జయ చంద్ర మోహన్, ఆర్టీఓ మేఘా గాంధీ, ఆర్టీఓ మెంబర్ పోశాల్ రాజేష్, సీఐ శివశంకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హరి నారాయణ బట్టడ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్లు సునీల్, మల్లిక, సాయి ఆదిత్య, ఎస్సైలు వెంకటేశ్వర్లు, రాజు, ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య, సిబ్బంది డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు

- అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించడం శుభసూచకం
- ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన సభ

**గద్వాల, ఏప్రిల్ 16 (వుదయం ప్రతినిధి):**

జిల్లా విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆధ్వర్యంలో గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చాటిన జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడుతో కలిసి ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులతో పాటు కేజీబీవీ, గురుకుల విద్యాలయాల్లోనూ చదివి టాపర్లుగా నిలిచిన సుమారు 125 మంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో జిల్లా మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు, కళాశాలల యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ తర్వాత ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వైద్య వృత్తిలోనూ రాణించి జిల్లాలోనే తమ సేవలందించాల్సిందిగా కలెక్టర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గద్వాలలో అడ్వాన్స్ టెక్నాలజీ స్కిల్ సెంటర్ ద్వారా వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఇస్తున్నందున యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం 20262027 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలలోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోందన్నారు. కేటి దొడ్డి వద్ద రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని, నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను కూడా ఏర్పాటు చేస్తుండడంతో విద్యాపరంగా ముందుకెళ్లేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ



విద్యారంగంలో వెనుకబడ్డ మన జిల్లాలో ఈ ఏడాది ఇంటర్లో మంచి ఫలితాలు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంజనీరింగ్, మెడిసిన్ కోర్సులే కాక బిబిఏ వంటి కోర్సులు కూడా చదవాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో అనేక విద్యా సంస్థలను నెలకొల్పడం జరుగుతోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో మన జిల్లా ఈ ఏడాది రాష్ట్రంలో ద్వితీయ సంవత్సరంలో 14వ స్థానం, ప్రథమ సంవత్సరంలో 18వ స్థానం చేరుకుని ప్రతిభ చాటడం జరిగిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ ఇలాగే చదివి తమ తల్లిదండ్రులకు, గురువులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చదువుతోనే ఎవరైనా సరే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, కళాశాలలకు ముఖ్య అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్ సిఓ శ్రీనివాసులు, డిఐఈఓ హృదయ రాజ్, వివిధ కళాశాలల ప్రధానాచార్యులు, అధ్యాపకులు, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని ల ఆరోగ్యం ,విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్,బొంరాస్ పేట్ (వుదయం ప్రతినిధి):**

విద్యార్థినుల ఆరోగ్యం మరియు విద్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మెనూ ప్రకారము భోజనం ఉండాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి సంభందిత అధికారులకు సూచించారు. గురువారము బొంరాస్ పెట్ మండల పరిధిలోని బొట్లోని తండా గిరిజన గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ జడ్పీ సీ ఈ ఓ తో కల్సి సందర్శించారు .ఈ సందర్భాంగా గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థినుల విద్యా ప్రమాణాలు మరియు ఆరోగ్య పరిస్థితులను సమీక్షించారు. తరగతి గదులను పరిశీలించి బోధన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి చదువు, సౌకర్యాలు, ఆరోగ్య సమస్యలపై సమాచారం సేకరించారు. ప్రతి విద్యార్థినికి నాణ్యమైన విద్య అందించడమే కాకుండా, వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. 9 వ తరగతి చదివే విద్యార్థిని లతో మాట్లాడుతూ వేసవి సెలవుల సందర్భంగా ఇండ్లకు వెళ్లి సెల్ ఫోన్స్ చూడటం చేయరాదని,



వచ్చే సంవత్సరం పదవ తరగతికి వస్తారని, ముందుగానే తరగతి సిలబస్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, బాగా చదువు కోవాలని ఆదేశించారు. పాఠశాలలో పరిశుభ్రత, పోషకాహారం, తాగునీరు, వసతి సౌకర్యాలపై ఎటువంటి లోపాలు ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆరోగ్య పరీక్షలను నిరంతరం నిర్వహించి, విద్యార్థినుల ఆరోగ్యంపై పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. సిబ్బంది మరియు విద్యార్థుల హాజరు నమోదు రిజిస్టర్లను పరిశీలించారు. ఉపాధ్యాయులు విద్యార్థినుల వ్యక్తిగత అభివృద్ధి, క్రమశిక్షణ, మరియు నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టాలని తెలిపారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థిని లతో పాటు కల్సి కలెక్టర్ భోజనం చేశారు .ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పద్మావతి, ఎం పి డి ఓ వెంకన్న గౌడ్, ఎం ఇ ఓ హరిలాల్,వార్డెన్ విక్రం సింగ్, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు



# అక్రమ కేసులతో గొంతు నొక్కలేరు

- గజ్వేల్ కోర్టులో బీజేపీ నాయకుల ధ్వజం

**గజ్వేల్, ఏప్రిల్ 16 (ప్రజా ప్రతినిధి):**

గత ప్రభుత్వ హయాంలో గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన బీజేపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమని బీజేపీ నాయకులు విమర్శించారు. 2022లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ పర్యటన సందర్భంగా ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేసినందుకు గాను నమోదైన కేసులో భాగంగా, గురువారం బీజేపీ నాయకులు గజ్వేల్ కోర్టుకు హాజరయ్యారు.

**హామీలు నెరవేర్చమంటే కేసులు పెడతారా?**

ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు బండారు మహేష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం గజ్వేల్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న ముఖ్యమంత్రి ప్రజల ఇబ్బందులు పట్టించుకోవాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలిపితే, అప్పటి అధికారులు కక్షపూరితంగా అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు.ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న బీజేపీ నాయకుల జీవితాలు సగం రోజులు కోర్టుల చుట్టూ తిరగడానికే సరిపోతున్నాయి. గత ప్రభుత్వమే కాదు, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తోంది అన్నారు.ప్రభుత్వాలు ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని నాయకులు స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు బీజేపీ అండగా ఉంటుందని, ప్రజా క్షేత్రంలో పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.మద్దతుగా నిలిచిన నాయకులకు రాష్ట్ర నాయకులు ఏలు రాంరెడ్డి, కోదండం శ్రీనివాస్ రెడ్డి మద్దతుగా నిలిచారు. కోర్టుకు హాజరైన వారిలో మనోహర్ యాదవ్ (పట్టణ పార్టీ అధ్యక్షుడు), ఉప్పల మధుసూదన్ (సీనియర్ నాయకులు), నత్తి శివకుమార్, పంజాల వెంకటేష్ గౌడ్, అరికెల కరుణాకర్, బైండ్ల నాంపల్లి తదితరులు ఉన్నారు.

# అప్పాయిపల్లిలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**దౌల్తాబాద్, ఏప్రిల్ 16 (వుదయం):**

దౌల్తాబాద్ మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును గురువారం లబ్ధిదారురాలికి అందజేశారు. గ్రామానికి చెందిన ముత్తన్నగారి శ్యామలకి మంజూరైన రూ.9,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ ఉపసర్పంచ్ కేశబోయిన ప్రభాకర్ చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య, అత్యవసర అవసరాల సమయంలో సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ఈ సహాయం ఒక పెద్ద ఊరటనిస్తుందని పేర్కొన్నారు.అలాగే, మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఈ చెక్కును లబ్ధిదారురాలికి అందజేసినట్లు తెలిపారు.ప్రజల కష్టసుఖాల్లో ప్రభుత్వం అండగా నిలవడం అభినందనీయమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. గ్రామస్థుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు.లబ్ధిదారురాలు



శ్యామల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, అవసర సమయంలో అందిన ఈ ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయోగపడుతుందని, ఇందుకు సహకరించిన ప్రజాప్రతినిధులు మరియు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ బీజేపీ అధ్యక్షుడు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు పరమేశ్వర్, మల్లేష్, వంశీ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పలువురు స్థానికులు హాజరై లబ్ధిదారురాలికి అభినందనలు తెలిపారు.

# రెండేళ్లలో అద్భుత ప్రగతి సాధించిన ప్రజా ప్రభుత్వం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి
- భద్రతే ప్రాధాన్యతగా అరైవ్రో అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాలు, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- పంట మార్పిడి విధానం అవలంబించాలని రైతులకు విజ్ఞప్తి

**వనపర్తి ఏప్రిల్, 16 (వుదయం ప్రతినిధి):**

తెలంగాణలో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే పని చేస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని పెబ్బేరు మండల కేంద్రంలో సహారా ఫంక్షన్ హాల్ నందు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి కార్యక్రమం తో పాటు 'అరైవ్ అలైవ్ ' రోడ్డు భద్రత కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి తో పాటు, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అందించిన సందేశాన్ని చదివి గ్రామ ప్రజలకు వినిపించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుతీరిన తర్వాత రెండున్నర ఏళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చదివి వినిపించారు. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో రెండున్నరేళ్ళ క్రితం కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని, ఆ దిశగానే పని చేస్తోందని తెలిపారు. ఈ రెండున్నరేళ్ళ ప్రజలకు చేసిన మంచిని వివరించేందుకు ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గొప్ప కార్యక్రమం తీసుకురావడం సంతోషం కలిగిస్తోందన్నారు. పెబ్బేరు మండలంలో 4138 మంది రైతులకు గాను మొత్తం రూ. 35.08 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 11,459 మంది రైతులకు గాను 24,215 ఎకరాలకు రూ.14.52 కోట్లు పెట్టుబడి సాయం కింద రైతు భరోసాను అందించడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 10,783 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో కొత్తగా 4398 రేషన్ కార్డులను జారీ చేసినట్లు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఈ రెండున్నర ఏళ్లలో ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందించింది, ఏ విధమైన అభివృద్ధి చేసింది అనే విషయాలను ప్రజలకు వివరించడమే కాకుండా, ఇంకా ప్రజలకు కావాల్సిన అవసరాలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, గృహ జ్యోతి, రేషన్ కార్డులు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను ప్రజలకు వివరించారు. విద్యా రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం త్వరలోనే పాఠశాలల విద్యార్థులకు బ్రేక్ఫాస్ట్ సదుపాయాన్ని కూడా అమల్లోకి తీసుకురానుందని తెలిపారు. పెబ్బేరు మండలం విషయానికి వస్తే మండలంలో 364 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. మొత్తం 4046 మంది రైతుల నుంచి 202526 ఖరీఫ్ పంట కొనుగోలు చేసి జరిగిందన్నారు. 6737 మంది మహిళలకు ఏకరూప చీరలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 1144 మహిళా స్వయం సహాయక సంఘాలకు 1.81 కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలు కరెంటు బిల్లు భారాన్ని మోయకుండా ఇబ్బందులను తొలగిస్తూ గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందించడం జరుగుతుందని తెలియజేశారు. గ్రామంలో 4894 మంది లబ్ధిదారులు గృహజ్యోతి ఫలాలను పొందుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డి ఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో యాదయ్య, డిటిఓ మానస, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ సుమిత్ర, కార్మిక శాఖ అధికారి రవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్, నాయకులు యాదయ్య, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# జీరో యాక్సిడెంట్ జోన్‌గా మెదక్ జిల్లా తీర్చిదిద్దాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్
- రోడ్డు భద్రత నియమాలు పాటించాలి – జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**మెదక్, ఏప్రిల్ 16 (వుదయం)**

జీరో యాక్సిడెంట్ జోన్‌గా మెదక్ జిల్లా తీర్చిదిద్దాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మెదక్ మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో పోలీస్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో "అరైవ్‌అలైవ్" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మెదక్ జిల్లాను జీరో యాక్సిడెంట్ జోన్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ విషయంలో ఆదర్శంగా నిలవాలని, ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు.డ్రైవర్లకు కంటి చూపు అత్యంత ముఖ్యమని, కంటి చూపు బాగుంటేనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ అతివేగం, డ్రింక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపడుతోందన్నారు .ఈ కార్యక్రమంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ల పంపిణీ చేయడంతో పాటు సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించారు. హార్ట్ ఎటాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాలు రక్షించే విధానంపై వైద్యులు అవగాహన కల్పించారు.తదనంతరం మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాణ రక్షణ కవచాలుగా పనిచేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి వెంకటస్వామి, డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ చైర్మన్ కనుగుల రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, సంబంధిత అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# చక్కని ఆరోగ్యం

## ఎడాపెడా తినేస్తే లేనిపోని చిక్కులు..



బొప్పాయిలోని పోషకాలు అనేక వ్యాధులను కూడా నివారించగలవు. ఈ పండు ఆరోగ్యానికి ఎంత మేలు చేసేదైనప్పటికీ, కొన్ని రకాల వ్యాధులతో బాధపడేవారి ఆరోగ్యానికి బొప్పాయి అంత మంచిది కాదు. అంటే బొప్పాయి అందరికీ ఒకే విధంగా ప్రయోజనం చేకూర్చదన్నమాట. బొప్పాయి పోషకమైన పండు. ఈ పండులో అవసరమైన విటమిన్లు, అనేక ఇతర ఆరోగ్య ప్రయోజనాలు అందించే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండులో విటమిన్ సితో పాటు ఫైబర్, కెరోటిన్, విటమిన్ ఇ, ఎ, శరీరానికి చాలా ప్రయోజనకరమైన అనేక ఇతర ఖనిజాలు కూడా ఉన్నాయి. బొప్పాయిలోని పదార్థాలు అనేక వ్యాధులను కూడా నివారించగలవు. ఈ పండు ఆరోగ్యానికి ఎంత మేలు చేసేదైనప్పటికీ, కొన్ని రకాల వ్యాధులతో బాధపడేవారి ఆరోగ్యానికి బొప్పాయి అంత మంచిది కాదు. అంటే బొప్పాయి అందరికీ ఒకే విధంగా ప్రయోజనం చేకూర్చదన్నమాట. కాబట్టి బొప్పాయి తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. బొప్పాయిలో పీచుపదార్థం అధికంగా ఉండి, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇందులో విటమిన్లు ఎ, సి, అలాగే యాంటీఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. అందువల్ల ఇది జీర్ణక్రియకు, రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కాబట్టి ప్రతిరోజూ బొప్పాయి తినడం మంచిది. అయితే ఈ కింది ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం దీనిని తినకూడదు. పచ్చకామెర్లు, ఆస్తమా వంటి వ్యాధులతో బాధపడేవారు బొప్పాయిని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. బొప్పాయిలో పాపైన్ వంటి ఎంజైమ్‌లు, బీటా-కెరోటిన్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. కొన్ని సందర్భాల్లో కామెర్లు, ఆస్తమాతో బాధపడేవారిలో ఇవి పరిస్థితిని మరింత తీవ్రతరం చేయగలవు. మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారు, మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉన్నవారు బొప్పాయిని పరిమిత పరిమాణంలో మాత్రమే తినాలి. ఎందుకంటే బొప్పాయిలో విటమిన్ సి ఉంటుంది. దీనిని శరీరంలో అధికంగా తీసుకుంటే అది ఆక్సలేట్‌గా మారే అవకాశం ఉంది. ఈ అదనపు ఆక్సలేట్ మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటానికి దారితీస్తుంది. ఇప్పటికే ఉన్న రాళ్ల పరిమాణాన్ని పెంచే అవకాశం కూడా లేకపోలేదు. అధిక రక్తపోటు, గుండె సమస్యలు ఉన్నవారు బొప్పాయిని పరిమితంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ వ్యాధులు ఉన్నవారు తీసుకునే కొన్ని మందులతో బొప్పాయిలోని ఎంజైమ్‌లు చర్య జరిపి దుష్ప్రభావాలను కలిగిస్తాయి. దీనివల్ల అలర్జీలు, దురద, శరీరంపై దద్దుర్లు వస్తాయి. అందుకే వైద్యుల సలహా మేరకు మాత్రమే బొప్పాయి తినాలి. అంతేకాకుండా ఏవైనా ఇతర దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కూడా తప్పకుండా వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే బొప్పాయి తీసుకోవాలి.

## ఆవలింతల ఎందుకు వస్తాయి..?

ఆవలింతలు అదుపు తప్పి వస్తున్నాయా? పగటిపూట కూడా రు విపరీతమైన ఆవలింతలతో ఇబ్బంది పడుతున్నారా? అయితే శరీరం ఒక ప్రమాదకరమైన అనారోగ్యానికి సంకేతం ఇస్తోంది. గుండె సమస్యల నుండి శ్వాసకోస ఇబ్బందుల వరకు.. తరచుగా వచ్చే ఆవలింతల వెనుక అనేక ఆరోగ్య కారణాలు దాగి ఉన్నాయి. ఆఫీసులో పని చేస్తున్నప్పుడో లేదా పుస్తకం పట్టుకుని చదువుతున్నప్పుడో అకస్మాత్తుగా ఆవలింతలు రావడం సహజం. అప్పుడు మనకు నిద్ర సరిపోలేదని అనుకుంటాము. కానీ ఈ ఆవలింతలు ప్రతిరోజూ, పదే పదే వస్తుంటే మాత్రం ఖచ్చితంగా అలర్ట్ అవ్వాల్సిందే. తరచుగా వచ్చే ఆవలింతలు కేవలం అలసటకు సంకేతం మాత్రమే కాదు, మన శరీరంలో ఏదో అసాధారణ స్థితి నెలకొందని చెప్పడానికి మెదడు చేసే ప్రయత్నం అని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మెదడు తన ఉష్ణోగ్రతను నియంత్రించుకోవడానికి, చురుకుదనాన్ని పెంచుకోవడానికి చేసే ఒక సహజమైన పక్రియే ఆవలింత. నిద్రలో అవాంతరాలు: రాత్రిపూట స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌ల ముందు గడపడం వల్ల నిద్ర నాణ్యత తగ్గుతుంది. దీనివల్ల పగటిపూట మేల్కొని ఉండటానికి మెదడు పదే పదే ఆవలింతలను ఆశ్రయిస్తుంది. డీహైడ్రేషన్: శరీరంలో నీటి శాతం తగ్గినప్పుడు రక్త ప్రసరణ మందగిస్తుంది. ఫలితంగా త్వరగా అలసట చెంది ఆవలింతలు పెరుగుతాయి. మిర్రర్ న్యూరాన్లు: ఎదుటివారు ఆవలింత తీయడం చూసినప్పుడు మనకు కూడా రావడం అనేది మెదడులోని మిర్రర్ న్యూరాన్‌ల వల్ల కలిగే న్యాచురల్ ఇమిటేషన్. స్లీప్ అప్నియా: నిద్రలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం వల్ల ఆక్సిజన్ స్థాయిలు తగ్గి, పగటిపూట విపరీతమైన అలసట కలుగుతుంది. ఆక్సిజన్ లోపం: ఊపిరితిత్తులు లేదా గుండె రక్తానికి తగినంత ఆక్సిజన్‌ను అందించలేనప్పుడు తరచుగా ఆవలింతలు వస్తాయి. నిద్ర రుగ్మతలు: నార్కోలెప్సీ మరియు దీర్ఘకాలిక నిద్రలేమి వంటి సమస్యల వల్ల శరీరం సరిగ్గా విశ్రాంతి తీసుకోలేకపోతుంది. ఒత్తిడితగ్గింపు: యోగా, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతతను పొందాలి. ఆహార నియమాలు: నిద్రపోయే ముందు భారీ ఆహారం తీసుకోవడం మానుకోవాలి.



## యువతలో సడెన్ హార్ట్ ఎటాక్ దీని వెనుక అసలు కథ ఇదే!



ఇటీవలి కాలంలో గుండె సంబంధిత వ్యాధులు సర్వసాధారణం అయిపోయాయి. ముఖ్యంగా యువతలో కూడా గుండెపోటు కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. గుండె నరాలలో అడ్డంకి ఏర్పడటం గుండెపోటుకు ప్రధాన కారణం. గుండె ధమనులలో కొవ్వు లేదా కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల రక్త ప్రసరణ సరిగ్గా జరగదు. దీనివల్ల గుండెకు తగినంత రక్తం, ఆక్సిజన్ అందక గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. వైద్య పరిభాషలో దీనిని కరోనరీ ఆర్టరీ వ్యాధి అంటారు. అయితే గుండెలో ఈ అడ్డంకి అకస్మాత్తుగా ఏర్పడదు. దీర్ఘకాలిక ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా ఇది సంభవిస్తుంది. ఈ సమస్య లక్షణాలు చాలా కాలం క్రితమే కనిపించినప్పటికీ, చాలా మంది వాటిని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాదం అంచులకు చేరుతుంటారు. గుండెలో అడ్డంకికి అత్యంత సాధారణ లక్షణం ఛాతీ నొప్పి. ఛాతీలో ఒత్తిడి వంటి నొప్పి ఉంటుంది. ఈ నొప్పి కొన్నిసార్లు ఎడమ చేయి, భుజం, మెడ నుంచి దవడకు వ్యాపిస్తుంది. కొంతమంది మామూలుగా నడుస్తున్నప్పుడు కూడా ఆయాసపడుతుంటారు. గుండెకు సరైన మోతాదులో రక్తం అందకపోవడం వల్ల శరీరానికి ఆక్సిజన్ లోపిస్తుంది. దీనివల్ల స్వల్ప శారీరక శ్రమ చేసినా కూడా శ్వాస వేగంగా సాగుతుంది. అంతేకాకుండా అకస్మాత్తుగా తల తిరగడం, కారణం తెలియకుండా చెమట పట్టడం కూడా గుండె సంబంధిత సమస్యలకు సంకేతాలు కావచ్చు. వైద్యుల ప్రకారం కుటుంబంలో గుండె జబ్బులు, అధిక రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్ ఫ్యామిలీ హిస్టరీ ఉన్న వారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఇవన్నీ కరోనరీ ఆర్టరీ వ్యాధి లక్షణాలు. ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉందో తెలిసింది కాబట్టి గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండటానికి ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, రక్తపోటును అదుపులో ఉంచుకోవడం వంటివి అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.

## కళ్ల కింద నల్లటి వలయాలు తగ్గాలంటే..!

కళ్ల కింద నల్లటి వలయాలు.. చాలామందిని ఇబ్బంది పెట్టే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అయితే ఈ సమస్యను కొన్ని సహజ చిట్కాలతోనే తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు. నిద్రలేమి, అలసట, కంప్యూటర్/మొబైల్ ఎక్కువసేపు వాడడం, ఒత్తిడి, పోషకాహార లేమి, తగినన్ని నీళ్లు తీసుకోకపోవడం.. ఇలా చాలా అంశాలు కళ్ల కింద నల్లటి వలయాలకు కారణం కావచ్చంటున్నారు నిపుణులు. అదేవిధంగా హైపర్ పిగ్మెంటేషన్, వృద్ధాప్యం, ఎగ్జిమా, కొన్ని రకాల ఎలర్జీలు, ఎండలో ఎక్కువగా తిరగడం, మేకప్ పూర్తిగా తొలగించుకోకపోవడం.. వంటి కారణాల వల్ల కూడా కళ్ల కింద చర్మం నల్లగా మారే అవకాశం ఉందంటున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవాలి. పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడంతో పాటు రోజూ కనీసం 7-8 గంటలు కంటి నిండా నిద్ర పోవాలి. ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వినియోగాన్ని తగ్గించాలి. ఒత్తిడి, ఆందోళనల నుంచి దూరంగా ఉండాలి. ఇందు కోసం ధ్యానం, యోగా.. మొదలైన వాటిని జీవనశైలిలో భాగం చేసుకోవాలి అని సూచిస్తున్నారు నిపుణులు. ముఖాన్ని శుభ్రపరచుకోవడం కోసం చర్మతత్వానికి సరిపడే సబ్బులను ఎంచుకోవాలి. మధ్యాహ్నం లంచ్ తర్వాత చాలామందికి నిద్ర ముంచుకొస్తుంటుంది. అయితే పని వల్లో, ఇతర కారణాల వల్లో ఆ నిద్రను ఆపుకోవడం.. లేదా కాఫీ, టీలతో నిద్రను దూరం చేసుకోవడం చేస్తుంటారు. ఇది మంచిది కాదు. ఇంట్లో ఉండే వారు వీలైతే మధ్యాహ్న సమయంలో కాసేపు కునుకు తీయడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుంది. అయితే అది అరగంటకు మించకుండా చూసుకోవడం మంచిది. అర్ధరాత్రి వరకు మేల్కొనకుండా సాధ్యమైనంత త్వరగా నిద్రకు ఉపక్రమించాలి. దీనివల్ల కళ్లపై ఒత్తిడి తగ్గుతుంది. ఒత్తిడి, ఆందోళన కలిగించే వ్యక్తులు, వస్తువులకు పూర్తి దూరంగా ఉండాలి. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్ల వాడకాన్ని తగ్గించాలి. అయితే కళ్ల కింద నల్లటి వలయాలు ఒక్కోసారి అంతర్లీనంగా ఉండే కొన్ని ఆరోగ్య సమస్యలకు కూడా సంకేతం కావచ్చు. అందువల్ల పైన చెప్పిన చిట్కాలు పాటించినా సమస్య తగ్గకపోతే.. అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలి.



## ఎంత సహజమైనా... జాగ్రత్త!

ఖరీదైన బ్యూటీ చికిత్సల వెంట పరుగెత్తలేం అనుకున్నవాళ్లు చూసేది వంటగది వైపే! అక్కడ వాడే ఎన్నో పదార్థాలు మన సౌందర్యాన్నీ పెంచేస్తాయి మరి. వంటింటి చిట్కాలు వాడటం మేలే కానీ... సరిగానే వాడుతున్నారా? కొన్ని మేలు చేయకపోగా హానికరం కావొచ్చు మరి. నిమ్మ: విటమిన్ సి చర్మానికి మేలు చేస్తుందని చాలా మంది నిమ్మని ముఖానికి రాస్తుంటారు. కానీ నిమ్మచెక్కను ముఖానికి రుద్దడం, నేరుగా నిమ్మరసాన్ని రాయడం మంచిది కాదు. చర్మం పొడిబారి... దద్దుర్లు, దురదలకు కారణమవుతుంది. కొన్ని చుక్కలు అది కూడా దేనిలోనైనా కలిపి రాసుకుంటేనే ప్రయోజనం. దాల్చిన చెక్క: దీన్ని ఎక్కువగా మొటిమలు ఉన్నవాళ్లు రాస్తుంటారు. ఇదీ దద్దుర్లు, రంగు మారిపోవడం కొన్ని సార్లు చర్మం మీద మంటకీ కారణమవుతుంది. ఈ నూనె కూడా కొందరిలో ఇరిటేషన్‌కి దారితీస్తుంది. కాబట్టి, గమనించుకోవాల్సిందే. చక్కెర: స్క్రబింగ్‌లో దీన్ని నిమ్మకాయ లేదా టొమాటో మీద వేసి, కాఫీలో కలిపి రాస్తుంటారు. మృతకణాలు పోగొట్టడానికి మేలు చేస్తుందన్న మాట వాస్తవమే కానీ... గాయాలకీ దారితీస్తుంది. చర్మం ఎంత సున్నితంగా ఉంటుందో తెలిసిందేగా! పంచదార గుళికల ఉపరితలం కాస్త పదునుగా ఉంటుంది. ఇవి చర్మ కణజాలానికి గాయం చేస్తాయి. యాక్నే, మొటిమలు ఉంటే సమస్యని మరింత జఠిలం చేస్తాయి. కాబట్టి, కరిగే దాకా ఆగడం మేలు. లేదంటే ప్రత్యామ్నాయాలనైనా ఎంచుకోవాలి. యాపిల్ సిడార్ వినెగర్: దీనిలో ఆమ్ల గుణాలెక్కువ. ఇదీ చర్మంపై కాలిన గాయాలకు కారణమవగలదు. కాబట్టి, నేరుగా వాడొద్దు. నీటిలో గానీ వేరే ఇతర వాటిలోగానీ కలిపి రాయాలి. సున్నిత చర్మతత్వం ఉన్నవాళ్లు వీలైనంత దూరంగా ఉంటే మంచిది.



## మామిడి చేసే మేలు!



మామిడి పండ్లు రుచికే కాదు, ఆరోగ్యానికీ మేలు. ముఖ్యంగా పోస్ట్‌మెనోపాజ్ దశలో ఉన్న మహిళల్లో ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా చేపట్టిన ఓ అధ్యయనం ఈ అంశాలను వెల్లడించింది. 50-70 ఏళ్ల మధ్య వయసు మహిళలు ఒక కప్పున్నర మామిడి పండ్ల ముక్కలను రోజులో రెండు విడతలుగా తీసుకున్నప్పుడు వాళ్లలో బీపీ, కొలెస్ట్రాల్ స్థాయులు తగ్గాయట. ఈ అధ్యయనంలో భాగంగా అధిక బరువున్న 24 మంది మహిళలకు రెండు వారాలపాటు మామిడి పండ్లను అందించారు. వాటిని తిన్న రెండు గంటల తర్వాత ఆ మహిళల్లో సిస్టోలిక్ బీపీ ఆరు పాయింట్లు తగ్గడం గమనించారు. రెండు వారాలకు వీళ్లలో చెడు కొలెస్ట్రాల్ 13 పాయింట్లు తగ్గడం విశేషం.

## కొబ్బరి నీళ్లు ఎప్పుడు తాగితే మంచిది..?

కొబ్బరి నీళ్లు కేవలం రుచికరమైన పానీయం మాత్రమే కాదు.. అవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. రోజూ కొబ్బరి నీళ్లు తాగడం వల్ల శరీరం శక్తివంతంగా, తాజాగా ఉంటుంది. కొబ్బరి నీళ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, మెగ్నీషియం, సోడియం, పొటాషియం, కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయి. కొబ్బరి నీళ్లు సహజంగా లభించే ఒక శ్రేష్ఠమైన పానీయం. వీటిని సూపర్‌ఫుడ్ అని కూడా పిలుస్తారు. కొబ్బరి నీళ్లు రోజూ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కొబ్బరి నీళ్లతో పాటు లేత కొబ్బరిని కూడా తినడం వల్ల రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం లభిస్తాయంటున్నారు.. ఎలక్ట్రోలైట్లతో నిండిన ఈ పానీయం ఎన్నో రకాల అనారోగ్యాల నుంచి మనల్ని రక్షిస్తుందని.. అందుకే.. ప్రతి ఒక్కరూ కొబ్బరి నీటిని తాగవచ్చని సూచిస్తున్నారు. అయితే.. కొబ్బరి నీళ్లు తాగడానికి ఉత్తమ సమయం ఉదయం ఖాళీ కడుపుతో (ఉదయం పూట) తాగడం.. ఇలా నిత్యం తాగడం వల్ల.. ఇది శరీరంలోని మలినాలను తొలగించి, రోజంతా ఎనర్జీని ఇస్తుంది. అయితే, మధ్యాహ్నం, వ్యాయామం తర్వాత లేదా దాహం వేసినప్పుడు కూడా తీసుకోవచ్చ.. ఇది శరీరానికి ఎలక్ట్రోలైట్స్.. తక్షణ శక్తిని అందిస్తుందని పేర్కొంటున్నారు. రోగనిరోధక శక్తి పెరుగుదల: కొబ్బరి నీళ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, ఇన్ఫెక్షన్ల బారి నుండి శరీరాన్ని కాపాడుతుంది. క్యాన్సర్ ప్రమాదం తగ్గింపు: అధ్యయనాల ప్రకారం, కొబ్బరి నీళ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. చర్మ ఆరోగ్యం మెరుగుదల: యాంటీ ఆక్సిడెంట్లు సూర్య కిరణాల నుండి చర్మాన్ని రక్షించి, చర్మాన్ని హైడ్రేటెడ్‌గా, ఆరోగ్యంగా ఉంచుతాయి. జీర్ణక్రియ సహాయం: కొబ్బరి నీళ్లు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. జీర్ణ సంబంధిత సమస్యలున్నప్పుడు ఆయుర్వేద వైద్య సలహా తీసుకోవడం మంచిది. బరువు తగ్గడంలో తోడ్పాటు: కొబ్బరి నీళ్లలో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటాయి. ఇది కడుపు నిండిన భావన కలిగించి, ఆహారం తక్కువగా తినడానికి దోహదపడుతుంది. ఉదయం తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. రక్తంలో చక్కెర నియంత్రణ: ఇందులో ఉండే మెగ్నీషియం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యం: కొబ్బరి నీళ్లలోని మెగ్నీషియం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జుట్టు ఆరోగ్యం మెరుగుదల: కొబ్బరి నీళ్లు జుట్టును హైడ్రేటెడ్‌గా ఉంచి, దాని ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కండరాల ఆరోగ్యం: ఎలక్ట్రోలైట్లు కండరాల రికవరీకి సహాయపడతాయి. వ్యాయామం తర్వాత అలసిన కండరాలకు శక్తినిచ్చి, తాజాగా ఉంచుతాయి. రక్తపోటు నియంత్రణ: కొబ్బరి నీళ్లలో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గించి, దానిని నియంత్రణలో ఉంచుతుంది. శరీర హైడ్రేషన్: శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడంలో కొబ్బరి నీళ్లు అద్భుతంగా పనిచేస్తాయి. వేసవిలో శరీరానికి హాని చేసే కూల్ డ్రింక్స్‌కు బదులుగా కొబ్బరి నీళ్లను ఎంచుకోవడం ఉత్తమం. ఎలక్ట్రోలైట్ సమతుల్యత: కొబ్బరి నీళ్లలో సోడియం, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం వంటి ఎలక్ట్రోలైట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఎలక్ట్రోలైట్ అసమతుల్యతను సరిదిద్ది, కండరాలకు, శరీర ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వృద్ధులలో ఈ సమస్య తరచుగా కనిపిస్తుంది.. అలాంటి వారికి కొబ్బరి నీళ్లు అమృతంలా పని చేస్తాయి.



## వేసవి తాపాన్ని జయించే లిక్విడ్

వేసవి కాలం రాకతో అందరిలోనూ దాహం పెరిగిపోతుంది, దీనివల్ల ప్రజలు ఐస్ క్రీమ్ పార్లర్లు లేదా జ్యూస్ షాపుల వైపు పరుగులు తీస్తుంటారు. ప్రకృతి ప్రసాదించిన కొబ్బరినీళ్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయనేది నిజమే అయినప్పటికీ, ప్రస్తుతం వాటి ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయి. ఒక్కో కొబ్బరిబొండం ధర 50 రూపాయల నుండి ప్రారంభమై కొన్ని ప్రాంతాల్లో 80 రూపాయల వరకు పలుకుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతిరోజూ కొబ్బరినీళ్లు కొనడం అందరికీ సాధ్యం కాకపోవచ్చు. అయితే శరీర వేడిని తగ్గించడానికి, దాహాన్ని తీర్చుకోవడానికి అతి తక్కువ ఖర్చుతో కూడిన ఒక అద్భుతమైన పానీయం మనందరికీ అందుబాటులో ఉంది. అదే చల్లని మజ్జిగ. మనం రోజూ ఇంట్లో పాలు వాడుతుంటాం, ఆ పాలతో తోడుపెట్టిన పెరుగు నుండి సులభంగా మజ్జిగను తయారు చేసుకోవచ్చు. పెరుగులో తగినంత నీరు కలిపి చిలికితే ఆరోగ్యకరమైన మజ్జిగ సిద్ధమవుతుంది. ఇందులో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. మజ్జిగలో క్యాల్షియం, పొటాషియం, ప్రోటీన్, విటమిన్లు, మెగ్నీషియం మరియు రకరకాల ఎంజైములు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో అనవసరమైన కొవ్వు పేరుకుపోకుండా చూస్తూనే మనకు అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇది తాగినప్పుడు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది కాబట్టి అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవాలనే కోరికను తగ్గిస్తుంది. మజ్జిగ తయారీలో అల్లం, మిరియాలు, జీలకర్ర వంటి మసాలా దినుసులను ఉపయోగించడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. భారీ భోజనం చేసిన తర్వాత ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల ప్రేగులలో పేరుకుపోయిన కొవ్వు వ్యర్థాలను తొలగించి జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. అజీర్ణం, శరీరంలో అధిక వేడి వంటి సమస్యలకు ఇది ఒక ఉత్తమ సహజ ఔషధం. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్ సూక్ష్మజీవులు కడుపు సంబంధిత వ్యాధులకు కారణమయ్యే క్రిముల పెరుగుదలను అడ్డుకుంటాయి. ముఖ్యంగా ఎండల వల్ల విపరీతంగా పట్టే చెమటను నియంత్రించి, శరీరానికి తక్షణ ఉపశమనాన్ని కలిగిస్తుంది. మజ్జిగలో 90 శాతం కంటే ఎక్కువ నీరు ఉంటుంది, దీనితో పాటు ఎలక్ట్రోలైట్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇందులో ఉండే పొటాషియం శరీరంలోని ద్రవాల సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. వేసవిలో శరీర ఉష్ణోగ్రతను క్రమబద్ధీకరించడానికి ఇది ఒక థెరప్యూటిక్ డ్రింక్ లా పనిచేస్తుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశలో ఉన్న మహిళలకు శరీర వేడి సమస్య ఎక్కువగా ఉంటుంది, అటువంటి వారికి ఒక గ్లాసు మజ్జిగ తాగడం వల్ల మంచి ఉపశమనం లభిస్తుంది. ఉప్పు, జీలకర్ర, పుదీనా కలిపిన మజ్జిగ శరీరానికి అమృతంతో సమానం. కాబట్టి ఈ వేసవిలో ఖరీదైన పానీయాల కంటే తక్కువ ధరలో లభించే ఈ ఆరోగ్యకరమైన మజ్జిగను దైనందిన జీవితంలో భాగం చేసుకోండి. చల్లని మజ్జిగను సేవించండి, ఆరోగ్యంగా ఉండండి.



## చిన్న తప్పుతో హెల్త్ ప్రాబ్లమ్స్!



వంటనూనె కొనేటప్పుడు చాలామంది ప్యాకెట్ లేదా ప్లాస్టిక్ బాటిల్ ఎంచుకుంటారు. అయితే ఆరోగ్యానికి ఏది సురక్షితం అనే విషయంలో 99 శాతం మంది తెలియక తప్పులు చేస్తుంటారు. మనం వాడే నూనె నాణ్యత ఎంత ముఖ్యమో, దానిని ఏ విధంగా నిల్వ చేస్తున్నాం అనేది కూడా మన ఆరోగ్యంపై అంతే ప్రభావం చూపుతుంది. చాలామంది తక్కువ ధరకే లభిస్తాయని ప్లాస్టిక్ పౌచ్‌లు కొంటుంటారు. కానీ ఈ ప్లాస్టిక్ పొరలు ఎండ తగిలినప్పుడు లేదా వేడి వాతావరణంలో ఉన్నప్పుడు కరిగి నూనెలో కలిసే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిళ్లు కొంచెం గట్టిగా ఉన్నా, వాటిలో ఎక్కువ కాలం నూనె నిల్వ ఉండటం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాలు నూనెలోకి చేరే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ సైన్సెస్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం, ప్లాస్టిక్ పౌచ్‌లలో నిల్వ ఉంచే నూనెలు ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి. ప్లాస్టిక్ తయారీలో ఉపయోగించే బిస్ఫినాల్-ఏ, థాలేట్స్ వంటి రసాయనాలు నూనెలో సులభంగా కరిగిపోతాయి. ఇవి మన శరీరంలో చేరి హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి. ముఖ్యంగా ఎండాకాలంలో ప్లాస్టిక్ నుండి వెలువడే విషపూరిత అణువులు వేగంగా నూనెలోకి విడుదలవుతాయి. దీని వల్ల థైరాయిడ్ సమస్యలు, సంతానలేమి వంటి దీర్ఘకాలిక ఆరోగ్య ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. చాలా మంది నూనె ప్యాకెట్లను కొనుగోలు చేసిన తర్వాత, వాటిని తిరిగి ప్లాస్టిక్ డబ్బాల్లోనే నిల్వ చేస్తారు. నూనెకు వెలుతురు, వేడి తగిలినప్పుడు అది వేగంగా ఆక్సీకరణకు గురవుతుంది. ఈ పక్రియ వల్ల నూనెలోని పోషకాలు నశించి, అది విషపూరితంగా మారుతుంది. ప్లాస్టిక్ డబ్బాల్లో నూనెను నిల్వ ఉంచడం వల్ల అందులోని కెమికల్స్ నూనెతో చర్య జరిపి దాని గుణాన్ని మార్చేస్తాయి. మనం ఆరోగ్యకరమైన నూనెను వాడుతున్నామని అనుకున్నా, నిల్వ చేసే విధానం సరిగ్గా లేకపోతే అది శరీరానికి మేలు చేయకపోగా కీడు చేస్తుంది. వంటనూనెను ఎల్లప్పుడూ గాజు సీసాలు లేదా స్టీల్ కంటైనర్లలో మాత్రమే నిల్వ చేయాలి. నూనె ప్యాకెట్లు లేదా ప్లాస్టిక్ బాటిళ్లు కొన్న వెంటనే, వాటిని స్టీల్ లేదా గాజు పాత్రల్లోకి మార్చుకోవడం ఉత్తమమైన పద్ధతి. నూనె డబ్బాలను ఎప్పుడూ చల్లని, చీకటిగా ఉండే ప్రదేశంలో ఉంచాలి. స్టవ్ పక్కన లేదా ఎండ తగిలే చోట నూనెను ఉంచకూడదు.

# భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా చైనా

ఈ ఏడాది మార్చితో ముగిసిన 2025-26 ఆర్థిక సంవత్సరంలో అమెరికాను దాటి చైనా భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా అవతరించింది. ఈ కాలంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 151.1 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 14.09 లక్షల కోట్ల)కు చేరుకోగా, చైనాతో మనదేశ వాణిజ్య లోటు 112.16 బిలియన్ డాలర్లకు పెరిగిందని ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. గత 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు వరుసగా నాలుగేళ్ల పాటు అమెరికానే భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా కొనసాగింది. కానీ, గతేడాదిలో చైనాకు భారత ఎగుమతులు 36.66 శాతం పెరిగి 19.47 బిలియన్ డాలర్ల(1.81 లక్షల కోట్ల)కు చేరుకోగా, దిగుమతులు 16 శాతం పెరిగి 131.63 బిలియన్ డాలర్ల(12.27 లక్షల కోట్ల)కు చేరాయి.




# అప్పుల ఊబిలో ప్రపంచం




అభివృద్ధి చెందిన, చెందుతున్న ఆర్థికవ్యవస్థలలో ద్రవ్యపరమైన ఒత్తిళ్లు తీవ్రమవుతున్నందున, ప్రపంచ దేశాల అప్పులు ఆందోళనకర స్థాయికి పెరగనున్నాయని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ(ఐఎంఎఫ్) హెచ్చరించింది. 2029 నాటికి ఇది ప్రపంచ జీడీపీలో 100 శాతానికి చేరవచ్చని అంచనా చేసింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితులు క్రమంగా క్షీణిస్తున్నాయి. 2025 నాటికే ప్రపంచ రుణం జీడీపీలో సుమారు 94 శాతానికి చేరింది. నిరంతర లోటు, పెరిగిన వడ్డీ ఖర్చులు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు దీనికి ప్రధాన కారణాలని ఐఎంఎఫ్ పేర్కొంది. అవి ఇంకా పెరుగుతూనే ఉంటాయని అంచనా. ఇటీవలి పశ్చిమాసియా ఘర్షణలు, భౌగోళిక సమస్యలు ఇంధన ధరలను పెంచి ప్రపంచ ఆర్థిక పరిస్థితులను మరింత క్లిష్టతరం చేస్తున్నాయి. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా ఆహార, ఇంధన ధరలు కూడా పెరుగుతున్నాయి. ఈ ప్రభావం ముఖ్యంగా దిగుమతి ఆధారిత, తక్కువ ఆదాయ దేశాలపై ఎక్కువగా పడుతోంది. తద్వారా ఈ దేశాలు అధిక ఖర్చులు, పరిమిత ఆర్థిక వెసులుబాటు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. అయితే, ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత్‌తో పాటు మెక్సికో, టర్కీ వంటి దేశాలు కొంత మెరుగైన ఆర్థిక స్థితిలో ఉన్నాయి. భారత్‌లో ఖర్చుల నియంత్రణ సరిగ్గానే ఉందని, అత్యంత పటిష్టమైన వృద్ధి ఇందుకు కారణమని ఐఎంఎఫ్ స్పష్టం చేసింది. భారత రుణ-జీడీపీ నిష్పత్తి ఇంకా 84 శాతం కంటే ఎక్కువగా ఉంది. మనదేశం తర్వాత మధ్యస్థంగా అప్పుల భారం ఉన్న దేశాల్లో బ్రెజిల్(90 శాతం), చైనా(100 శాతం), యూకే(105 శాతం), కెనడా(105 శాతం), స్పెయిన్(110 శాతం) ఉన్నాయి. అంతర్జాతీయ సంక్షోభాలు కొనసాగితే ఇంధన ధరలు, నిధులు, ఆర్థిక నిర్వహణపై ఒత్తిడి పెరుగుతుందని ఐఎంఎఫ్ హెచ్చరించింది. గత దశాబ్దంతో పోలిస్తే అదనంగా డబ్బు ఖర్చు చేయడానికి లేదా అప్పు తీసుకోవడానికి ఉన్న సామర్థ్యం ప్రపంచ దేశాల్లో చాలా తగ్గిపోయింది. ప్రస్తుతం చాలా దేశాలు అధిక వడ్డీ రేట్లతో రుణాలు తీసుకోవాల్సి వస్తోంది, దీంతో వడ్డీ భారం వేగంగా పెరుగుతోంది. జపాన్(జీడీపీలో 240 శాతం అప్పుల భారం), సింగపూర్(180 శాతం), గ్రీస్(170 శాతం), ఇటలీ(145 శాతం), అమెరికా(125 శాతం) దేశాలు భారీ అప్పులను ఎదుర్కొంటున్నాయి. రష్యా, సౌదీ అరేబియా, యూఏఈ, ఆస్ట్రేలియా, జర్మనీ, నెదర్లాండ్స్ దేశాలు 20-65 శాతం మధ్య తక్కువ రుణాలు కలిగి ఉన్నాయి.

# రాటెత్తిన టోకు ధరలు

దేశంలో ధరలు రాటెత్తుతు సామాన్యుడి నడ్డి విరుస్తోన్నాయి. ఈ ఏడాది మార్చిలో టోకు ద్రవ్యోల్బణం సూచీ (డబ్ల్యుపిఐ) 4 శాతం చేరువకు ఎగిసింది. ఇది గత మూడేళ్లలోనే అత్యధికంగా కావడం ఆందోళకరం. బుధవారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. ఈ ఏడాది మార్చిలో డబ్ల్యుపిఐ 3.88 శాతానికి చేరింది. ఇది 38 నెలల గరిష్ట స్థాయి. ఇంతక్రితం ఫిబ్రవరిలో 2.13 శాతంగా ఉన్న ఈ ధరల సూచీ.. కేవలం నెల రోజుల వ్యవధిలోనే భారీగా ఎగబాకడం తీవ్ర ఆందోళనకరం. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా ఇంధన ధరలు పెరగడమే దీనికి ప్రధాన కారణమని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. మార్చి నెలలో ముడి చమురు ధరలు ఏకంగా 51.57 శాతం మేర పెరగడమే ధరల మంటకు ప్రధాన కారణం. ఇది సామాన్యుడి రవాణా బడ్జెట్‌ను అస్తవ్యస్తం చేసింది. గత ఏడాది కాలంగా ప్రతికూల దిశలో ఉన్న ఇంధనం, విద్యుత్ విభాగం ద్రవ్యోల్బణం ఇప్పుడు 1.05 శాతానికి చేరడం భవిష్యత్తులో ధరలు మరింత పెరుగుతాయనడానికి హెచ్చరికగా మారింది. సామాన్యుడు ఎక్కువగా ఉప




యోగించే నూనె గింజల ద్రవ్యోల్బణం 22.81 శాతం పెరగడం గమనార్హం. దీంతో వంట నూనెల ధరలు భారంగా మారాయి. డబ్ల్యుపిఐలో 64 శాతానికి పైగా వాటా ఉన్న తయారీ ఉత్పత్తుల ద్రవ్యోల్బణం మార్చిలో 3.39 శాతానికి చేరుకుని 40 నెలల గరిష్ట స్థాయి కావడం గమనార్హం. ఫిబ్రవరిలో ఇది 2.92 శాతంగా ఉంది. ఇదే నెలలో 3.21 శాతంగా ఉన్న రిల్ ఆహార ద్రవ్యోల్బణం.. మార్చిలో ఇంధన ధరల పెరుగుదల కారణంగా 3.4 శాతానికి పెరిగింది. మరోవైపు వినియోగదారుల ధరల సూచీ 3.40 శాతానికి చేరింది. ఆదాయాలు హరించుకుపోతున్న తరుణంలో అధిక ధరల వల్ల సామాన్యుడి వాస్తవ ఆదాయం తగ్గుముఖం పడుతోంది. దీంతో గతంలో వంద రూపాయలకు వచ్చే సరుకులు ఇప్పుడు సగం కూడా రావడం లేదు. వర్షాభావ పరిస్థితులు గనుక తలెత్తితే ఆహార వస్తువుల ధరలు పెరిగి వచ్చే ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 5 శాతం దాటే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ధరలను ప్రభుత్వం అదుపు చేయకపోతే అనేక కుటుంబాలు తన దైనందిన అవసరాల కోసం అప్పులు చేయక తప్పని స్థితి ఏర్పడుతుందని విశ్లేషిస్తున్నారు. ఆదాయం పెరగక పోగా.. ఖర్చులు మాత్రం గరిష్ట స్థాయికి చేరడం దేశంలోని మధ్యతరగతి ప్రజల ఆర్థిక పునాదులను దెబ్బ తీయనుందని విశ్లేషిస్తున్నారు.

# భారీగా తగ్గిన వాణిజ్య లోటు



దేశీయ వాణిజ్య లోటు గత నెలలో గణనీయంగా దిగొచ్చింది. ఇరాన్ యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల ఎగుమతులకు ఆటంకం ఉండవచ్చని, ఇంధనంతో పాటు ఇతర దిగుమతుల ధరలు పెరగవచ్చనే ఆందోళలు ఉన్నప్పటికీ మార్చి నెలలో భారత వాణిజ్య లోటు 20.67 బిలియన్ డాలర్ల(రూ. 1.93 లక్షల కోట్ల)కు తగ్గిందని ప్రభుత్వ గణాంకాలు బుధవారం వెల్లడించాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, వస్తు ఎగుమతులు అంతకుముందు నెలలో 36.61 బిలియన్ డాలర్ల నుంచి మార్చిలో 38.92 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ఇదే సమయంలో, దిగుమతులు మాత్రం 63.71 బిలియన్ డాలర్ల నుంచి 59.59 బిలియన్ డాలర్లకు తగ్గాయి. ఎగుమతులు పెరగడం, దిగుమతులు క్షీణత పరిణామాలతో వాణిజ్య లోటు క్షీణించిందని నిపుణులు తెలిపారు. ఇరాన్-గల్ఫ్ ప్రాంతాల్లో యుద్ధ పరిస్థితుల కారణంగా ఆయిల్ సరఫరా, వాణిజ్య మార్గాలపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. ముఖ్యమైన హోర్ముజ్ జలసంధి సమస్యలు ఇంధన రవాణాకు ఆటంకం కలిగించవచ్చని భావిస్తున్నారు. మనదేశం గల్ఫ్ దేశాల షిప్పింగ్ మార్గాలపై ఎక్కువగా ఆధారపడుతుంది. ఈ పరిస్థితుల్లో రవాణా, బీమా ఖర్చులు పెరగడం వల్ల వాణిజ్య ఖర్చులు మరింత ప్రమాదకరంగా మారవచ్చు. ఈ పరిస్థితులు భవిష్యత్తు దిగుమతులు, ఎగుమతులపై ప్రభావం చూపవచ్చు.

# వరుసగా మూడో రోజు పెరిగిన ధరలు



హైదరాబాద్‌లో వరుసగా బంగారం ధరలు పెరిగిపోయాయి. పెరిగిన ధరలు పసిడి ప్రియులకు షాక్ ఇస్తూ.. పై పైకి పరుగులు పెడుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు, దేశీయంగా పెరిగిన డిమాండ్ నేపథ్యంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో వరుసగా మూడో రోజు కూడా బంగారం ధరలు పెరిగాయి. గత మూడు రోజుల్లోనే తులం బంగారంపై మూడు వేల రూపాయలకు పైగా పెరుగుదల నమోదు కావడం గమనార్హం. ఈ రోజు హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) నేడు రూ.220 పెరగడంతో, తులం బంగారం ధర రూ.1,55,570 కు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.200 పెరిగింది దీంతో దీని ధర రూ.1,42,600 గా నమోదైంది. గత మూడు రోజులుగా బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. మొత్తంగా ఈ మూడు రోజుల్లోనే 24 క్యారెట్ల బంగారంపై రూ.3,110 పెరుగుదల కనిపించింది. 22 క్యారెట్ల బంగారం రూ.2,850 మేర ధర పెరిగింది. హర్మూజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్తతలు మరియు స్టాక్ మార్కెట్లలోని అనిశ్చితి కారణంగా ఇన్వెస్టర్లు సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు మొగ్గు చూపుతుండటమే ఈ పెరుగుదలకు ప్రధాన కారణమని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తుండటంతో సామాన్య ప్రజలపై ఈ ధరల భారం మరింత పడే అవకాశం ఉంది.




# చరిత్ర సృష్టించిన వైశాలి



భారత మహిళా గ్రాండ్‌మాస్టర్ ఆర్. వైశాలి చరిత్ర సృష్టించింది. సైప్రస్ వేదికగా జరుగుతున్న మహిళల క్యాండిడేట్స్ టిల్‌ను కైవసం చేసుకుంది. బుధవారం జరిగిన 14రౌండ్‌లో లగ్నో కటెరినా(ఉక్రెయిన్)ను ఓడించింది. దీంతో మొత్తం 8.5 పాయింట్లను సాధించి, పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి, టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఈ విజయంతో ఆమె 2026 'ఉమెన్స్ వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్' ఫైనల్స్ కోసం ఛాలెంజర్‌గా అర్హత సాధించారు. వైశాలి ప్రపంచ మహిళల చెస్ టోర్నీ టిల్ కోసం చైనాకు చెందిన ప్రపంచ ఛాంపియన్ జూ వెన్జున్‌తో తలపడనుంది. దీంతో క్యాండిడేట్స్ టోర్నమెంట్‌ను నేరుగా గెలిచి, ప్రపంచ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్‌కి చేరుకున్న తొలి భారతీయ మహిళగా వైశాలి రికార్డు సృష్టించింది. 2024లో జరిగిన 45వ చెస్ ఒలింపియాడ్‌లో భారత మహిళల జట్టుకు స్వర్ణ పతకం అందించడంలో ఆమె పోషించిన పాత్ర చిరస్మరణీయం. జూ వెన్జున్‌తో జరగబోయే ప్రపంచ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో వైశాలి విజయం సాధిస్తే, అది భారత మహిళల క్రీడా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది.

# చెన్నై సూపర్ కింగ్స్‌కు షాక్.. ఐపీఎల్ నుంచి ఖలీల్ అహ్మద్ అవుట్



ఐపీఎల్ 2026 లో వరుస మూడు ఓటముల తర్వాత.. తిరిగి పుంజుకొని వరుసగా రెండు విజయాలతో చెన్నై జట్టు ఫామ్ లోకి వచ్చింది. ఈ క్రమంలో ఆ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ పేసర్ ఖలీల్ అహ్మద్ క్వాడ్రిసెప్స్ గాయం కారణంగా ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. ఏప్రిల్ 14న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో బౌలింగ్ చేస్తున్న సమయంలో ఖలీల్ తన కుడి వైపు తుంటి భాగంలో నొప్పిగా ఉన్నట్లు ఫిర్యాదు చేశాడు. దీనిపై వైద్య పరీక్షలు నిర్వహించగా, అతనికి 'గ్రేడ్-2 టియర్' (కండరాల గాయం) అయినట్లు తేలింది. ఈ గాయం నుంచి కోలుకోవడానికి కనీసం 10 నుంచి 12 వారాల సమయం పడుతుందని ఐపీఎల్ వర్గాలు వెల్లడించాయి. ఈ సీజన్‌లో ఇప్పటివరకు చెన్నై ఆడిన ఐదు మ్యాచ్‌ల్లోనూ ఖలీల్ అహ్మద్ (ఐష్జీశ్ర ీతీశ్రీ ంష్ట్రవవట) భాగమయ్యాడు. జట్టు విజయాల్లో తనదైన ముద్ర వేస్తూ, ప్రారంభ దశలో అత్యంత నిలకడగా రాణిస్తున్న బౌలర్లలో ఒకడిగా నిలిచాడు. ఎడమచేతి వాటం పేసర్ అయిన ఖలీల్, టీమ్ ఇండియా తరఫున ఇప్పటివరకు 11 వన్డేలు మరియు 18 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఆయన చివరిసారిగా జూలై 2024 లో భారత జట్టు తరఫున మైదానంలోకి దిగాడు. కీలకమైన సమయంలో ఖలీల్ దూరం కావడం చెన్నై బౌలింగ్ విభాగానికి పెద్ద లోటుగానే చెప్పవచ్చు.

# బ్యాడ్మింటన్‌కు అక్సెల్సన్ గుడ్‌బై



డెన్మార్క్ స్టార్ బ్యాడ్మింటన్ ఆటగాడు, మాజీ నంబర్‌వన్, రెండుసార్లు ఒలింపిక్, రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ డెన్మార్క్‌కు చెందిన విక్టర్ ఆక్సెల్సెన్ ప్రొఫెషనల్ బ్యాడ్మింటన్‌కు రిర్మెంట్‌ను ప్రకటించారు. 32ఏళ్లకే విక్టర్ ఆక్సెల్సెన్ తీసుకున్న ఈ నిర్ణయం క్రీడా ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసినా? రెండేళ్లుగా దీర్ఘకాలిక, తీవ్రమైన వెన్ను గాయం కారణంగా ఆక్సెల్సెన్ ఈ నిర్ణయం తీసుకున్నాడు. తన శరీరం ఆడటానికి సహకరించడం లేదని, ఆక్సెల్సెన్ తన రిర్మెంట్‌కు గల కారణాలను ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడించాడు. ఉచాలామందికి తెలిసినట్లుగా, నేను కొంతకాలంగా నా వీపు నొప్పితో బాధపడుతున్నాను. గత ఏడాది శస్త్రచికిత్స జరిగింది. విస్తతమైన పునరావాసం పొందాను, కానీ అక్టోబర్‌లో నాకు మరో ఎదురు దెబ్బ తగిలింది. అప్పటి నుండి, నేను అవసరమైన స్థాయిలో ఆడలేకపోతున్నాను.. శిక్షణ తీసుకోలేకపోతున్నాను. నొప్పి నన్ను ఆడకుండా నిరోధించింది. అది నన్ను ఈ చాలా కష్టమైన నిర్ణయం తీసుకునేలా చేసిందని పేర్కొన్నాడు. తన వైద్యులు, సర్జన్‌తో సంప్రదించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నానని ఆక్సెల్సెన్ పేర్కొన్నారు. అక్సెల్సన్ రెండుసార్లు ఒలింపిక్, మరో రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్ టిళ్లను కైవసం చేసుకున్నాడు.

# ఆటగాళ్లకు కాదు, అంపైర్లకే జరిమానా విధించాలి..



ఐపీఎల్ 2026 సీజన్‌లో మ్యాచ్‌ల నిడివి పెరగడం సోషల్ డియాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాత్రి ఆలస్యంగా మ్యాచ్‌లు ముగియడం వల్ల అభిమానులు, కామెంటేటర్లతో పాటు ఆటగాళ్లు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ముంబైలోని వాంఖెడే స్టేడియంలో జరిగిన ముంబై ఇండియన్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్, దాదాపు 4 గంటల 22 నిమిషాల పాటు సాగడంతో నెట్టింట మరింత చర్చకు దారి తీసింది. ముంబై-బెంగళూరు మ్యాచ్‌కు హాజరైన మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ హెడ్ ఫ్రేజర్ స్టీవార్ట్.. స్లో ఓవర్‌రేట్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. స్లో ఓవర్‌రేట్‌పై ఆటగాళ్లకు కాదు, అంపైర్లకే జరిమానా విధించాలని బీసీసీఐకి సూచించారు. ముంబైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఫ్రేజర్ స్టీవార్ట్ మాట్లాడుతూ.. ఐపీఎల్ మ్యాచ్‌లు నెమ్మదిగా సాగడానికి ప్రధాన కారణం అంపైర్ల నిర్లక్ష్యమేనని అభిప్రాయపడ్డాడు. ఆటను వేగంగా కొనసాగించడం అంపైర్ల బాధ్యత అని, కానీ వారు కఠినంగా వ్యవహరించడం లేదని తెలిపాడు. 'అంపైర్ల కారణంగానే ఐపీఎల్ మ్యాచ్‌లు ఆలస్యం అవుతున్నాయి. మ్యాచ్‌లను త్వరగా పూర్తి చేయించడం అంపైర్ల బాధ్యత. మ్యాచ్‌ను వీక్షిస్తోన్న కోట్లాది మందికి ప్రతి బ్రేక్ ఓ ప్రచార అవకాశంగా మారింది. మ్ ఔట్లు, తరచూ జరిగే ఫీల్డింగ్ మార్పులు, ఆటలో తక్షణ నిర్ణయాల లోపం వంటి అంశాలు మ్యాచ్ వేగాన్ని తగ్గిస్తున్నాయి. ముఖ్యంగా అంపైర్లు ఓవర్‌రేట్ నిబంధనలను కఠినంగా అమలు చేయడంలో వెనుకడుగు వేస్తున్నారు. నిబంధనల ప్రకారం వార్నింగ్స్, ఐదు పరుగుల పెనాల్టీలు విధించే అవకాశం ఉంది. కానీ వాటిని అమలు చేయడంలో అంపైర్లు ఆసక్తి చూపడం లేదు' అని అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'ఈ నేపథ్యంలో బీసీసీఐకి నేను ఓ సూచన ఇద్దామనుకుంటున్నా. ఓవర్‌రేట్ సరిగ్గా పాటించకపోతే ఆటగాళ్లకు కాకుండా అంపైర్లకే జరిమానాలు విధించాలి. స్లోఓవర్ రేట్ ఎదురైన ప్రతి సారీ అంపైర్లకే జరిమానాలు విధించాలి.

# సీఎస్‌కే రెండో విజయం వెనక ఎంఎస్ ధోనీ!

చెపాక్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) అద్భుతవిజయాన్ని అందుకుంది. దాంతో సీఎస్‌కే వరుసగా రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సీఎస్‌కే రెండో విజయాన్ని అందుకోవడంలో మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కీలక పాత్ర పోషించినట్లు జట్టు అసిస్టెంట్ బౌలింగ్ కోచ్ శ్రీధరన్ శ్రీరామ్ వెల్లడించాడు. యువ స్పిన్నర్ నూర్ అహ్మద్ అద్భుత ప్రదర్శన వెనుక ధోనీ సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపాడు. సీఎస్‌కే ఆడిన గత మూడు మ్యాచ్‌లలో నూర్ అహ్మద్ పెద్దగా ప్రభావం చూపించలేదు. కోల్‌కతాపై మాత్రం సత్తా చాటాడు. నాలుగు ఓవర్ల కోటాలో 21 పరుగులు మాత్రమే ఇచ్చి.. 3 వికెట్లు పడగొట్టాడు. అతడి స్పెల్ మ్యాచ్‌ను పూర్తిగా మలుపుతిప్పింది. కేకేఆర్ బ్యాటింగ్ లైన్‌ను కుదిపేసి.. సీఎస్‌కే విజయానికి మార్గం సుగమం చేశాడు. చెన్నై విజయంలో కీలక పాత్ర పోషించిన నూర్ అహ్మద్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. నూర్ అహ్మద్ ఈ సూపర్ ప్రదర్శన వెనక ఎంఎస్ ధోనీ సలహాలు ఉన్నట్లు కోచ్ శ్రీధరన్ శ్రీరామ్ తెలిపాడు. ప్రాక్టీస్ సెషన్‌లో అహ్మద్‌తో ధోనీ ప్రత్యేకంగా మాట్లాడినట్లు వెల్లడించాడు. లెగ్ బ్రేక్ బౌలింగ్‌ను మెరుగుపర్చుకోవాలని సూచించాడని తెలిపాడు. ధోనీ ఇచ్చిన సూచనలు నూర్‌కు ఎంతో ఉపయోగపడ్డాయని, మ్యాచ్‌లో ఆ ప్రభావం స్పష్టంగా కనిపించిందని చెప్పాడు. 'నూర్ అహ్మద్ కేకేఆర్ మ్యాచ్ ముందు వరకూ పెద్దగా ప్రభావం చూపించలేదు. అందుకే ఈసారి మంచి ప్రదర్శన ఇవ్వాలనే లక్ష్యంతో దిగాడు. మ్యాచ్ ముందు ఎంఎస్ ధోనీతో సుదీర్ఘంగా చర్చించాడు. ప్రాక్టీస్ సెషన్స్‌లో మహీ విలువైన సూచనలు ఇచ్చాడు. లెగ్ బ్రేక్‌కు సంబంధించి చేసిన సూచన బాగా వర్కౌట్ అయింది. అహ్మద్‌కు మొదటి మూడు మ్యాచులలో ఎక్కువ వికెట్లు రాక పోవడానికి ఫ్లాట్ పిచ్‌లు కూడా కారణం. అలాంటి పిచ్‌లపై ఎలా బౌలింగ్ చేయాలనే దానిపై వర్కౌట్ చేస్తున్నాడు.



# హిస్టరీ క్రియేట్ చేసిన ఆర్సీబీ.. సొంత గడ్డపై తొలిసారి లక్నో చిత్తు



ఐపీఎల్ 2026 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎట్టకేలకు తన సొంత గడ్డపై చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. చిన్నస్వామి స్టేడియంలో బుధవారం రాత్రి జరిగిన ఉత్కంఠభరిత పోరులో లక్నో సూపర్ జెయింట్స్‌ను ఆర్సీబీ చిత్తు చేసింది. ఐపీఎల్ చరిత్రలో లక్నో జట్టును తమ హోమ్ గ్రౌండ్‌లో ఓడించడం బెంగళూరుకు ఇదే తొలిసారి కావడం విశేషం. బౌలర్ల ధాటికి లక్నో బ్యాటర్లు చేతులెత్తేయగా, ఆపై విరాట్ కోహ్లీ మార్క్ బ్యాటింగ్‌తో ఆర్సీబీ అలవోక విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో బెంగళూరు అభిమానుల సంబరాలు ఆకాశాన్ని తాకాయి. టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ ఏమాత్రం ఆలోచించకుండా బౌలింగ్ ఎంచుకున్నాడు. స్టేడియంలో ఉన్న తేమను, పిచ్ స్వభావాన్ని చక్కగా వాడుకున్న బెంగళూరు బౌలర్లు మొదటి ఓవర్ నుండే లక్నోను ఉక్కిరిబిక్కిరి చేశారు. లక్నో ఓపెనర్ ఎయిడెన్ మార్క్రమ్ (12) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరగా, కెప్టెన్ రిషబ్ పంత్ గాయం కారణంగా రిర్డ్ హర్ట్‌గా వెనుదిరగడం ఆ జట్టును కోలుకోలేని దెబ్బ తీసింది. ఆ తర్వాత పంత్ బ్యాటింగ్‌కు వచ్చినా కేవలం ఒకే ఒక్క పరుగు చేసి అవుట్ అయ్యాడు. ఆయుష్ బదోని (38), ముకుల్ చౌదరి (39) కాసేపు పోరాడినా, లక్నో జట్టు 20 ఓవర్లలో 146 పరుగులకే కుప్పకూలింది. ఆర్సీబీ బౌలర్లలో రసిఖ్ దార్ నిప్పులు చెరిగే బంతులతో 4 వికెట్లు పడగొట్టి లక్నో వెన్ను విరిచాడు. వెటరన్ పేసర్ భువనేశ్వర్ కుమార్ తన స్వింగ్‌తో 3 వికెట్లు ఖాతాలో వేసుకోగా, కృనాల్ పాండ్యా 2 వికెట్లు తీశాడు. జోష్ హెజిల్‌వుడ్ కూడా ఒక వికెట్ తీసి లక్నోను కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించాడు. 147 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీ.. విరాట్ కోహ్లీని ఇంపాక్ట్ ప్లేయర్?గా రంగంలోకి దించింది. కోహ్లీ క్రీజులోకి రాగానే స్టేడియం మొత్తం 'కోహ్లీ.. కోహ్లీ..' నినాదాలతో హోరెత్తిపోయింది. విరాట్ కోహ్లీ తనదైన శైలిలో విరుచుకుపడుతూ 34 బంతుల్లో 6 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 49 పరుగులు చేసి జట్టుకు అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. కోహ్లీ అవుట్ అయినప్పటికీ, కెప్టెన్ రజత్ పాటిదార్ (13 బంతుల్లో 27), జితేష్ శర్మ (9 బంతుల్లో 23) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో మ్యాచ్ పూర్తిగా ఆర్సీబీ వైపు మళ్ళింది. చివరలో టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్ లాంఛనాన్ని పూర్తి చేశారు. కేవలం 15.1 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయి ఆర్సీబీ లక్ష్యాన్ని చేరుకుంది. చిన్నస్వామి స్టేడియంలో లక్నోపై దశాబ్దాల నిరీక్షణకు తెరదించుతూ బెంగళూరు ఘన విజయం సాధించింది.

# వుదయం సినిమా

## ‘పాపం ప్రతాప్’ ప్రీరిలీజ్ ఈవెంట్

‘పాపం ప్రతాప్’తో తిరువీర్ వీర ప్రతాపం చూపిస్తాడని నమ్ముతున్నాను. తప్పకుండా ఈ సినిమా పెద్ద సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను: ప్రీరిలీజ్ ఈవెంట్ లో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణుటాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ తిరువీర్ హీరోగా, ఎస్.పి. దుర్గ నరేష్ దర్శకత్వంలో రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ‘పాపం ప్రతాప్’. కృషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రదేవ్ మదిరెడ్డి సంయుక్తంగా నిర్మించారు. వరుస బ్లాక్ బస్టర్స్‌తో ఆడియన్స్‌ను అలరిస్తున్న ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ నుంచి రాబోతున్న ఈ సినిమా నుంచి రీసెంట్‌గా విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కు మంచి అప్లాజ్ వస్తోంది. ఏప్రిల్ 17న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈటీవీ విన్ వారు చాలా అద్భుతమైన కంటెంట్లు పట్టుకొని అందరికీ అర్థమయ్యే, రియల్‌గా అనిపించే కంటెంట్‌ను తీసుకొస్తున్నారు. వారికి ముందుగా కంగ్రాచ్యులేషన్స్. ఈ సినిమాకి నిర్మాతలకు కంగ్రాచ్యులేషన్స్. డైరెక్టర్ నరేష్ గారితో నాకు పరిచయం ఉంది. ఆయనకంటూ ఒక స్టైల్ ఉంది. 17వ తేదీన ఈ సినిమా రిలీజ్ అవుతుంది. తప్పకుండా అందరికీ ఈ కంటెంట్ నచ్చుతుందని కోరుకుంటున్నాను. తిరువీర్ చాలా మంచి సినిమాలు చేస్తున్నారు. ఆడియన్స్ సినిమాని ఇంకా ప్రమోట్ చేయాలని ఇస్తున్న ఫీడ్‌బ్యాక్‌ను మనం ఇప్పుడు కూడా పాజిటివ్‌గా తీసుకోవాలి. మనం నిజాయితీగల కంటెంట్ ఇస్తున్నప్పుడు ఒక శుక్రవారం మనదే అవుతుంది. థియేటర్లు అన్నీ విపరీతంగా ఫుల్ అవుతాయి. ఆ రోజు ఈ సినిమాతో రావాలని కోరుకుంటున్నాను. తెలుగు ఆడియన్స్ అన్నీ గమనిస్తుంటారు. టికెట్ 99 రూపాయలు మాత్రమే. బయట ఎండలు ఎక్కువగా ఉన్నాయి. ఒకసారి థియేటర్‌కి వచ్చి చూడండి. కచ్చితంగా ఈ సినిమాతో మీరు సాటిస్ఫై అవుతారని నమ్మకం ఉంది. 17న రిలీజ్ అవుతుంది, థియేటర్‌లో మా తిరువీర్ వీర ప్రతాపం చూపిస్తాడని నమ్ముతున్నాను. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. సినిమా మంచి సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. తెలుగు సినిమా ప్రేక్షకులు అందరూ ఈ సినిమాను దీవిస్తారని కోరుకుంటున్నాను. అందరికీ థాంక్యూ వెరీ మచ్.హీరో తిరువీర్ మాట్లాడుతూ.. మీడియాకి, శ్రీ విష్ణు అన్నకి థాంక్యూ. శ్రీ విష్ణు అన్న చాలా మంచోడు. ఈవెంట్‌కి రావాలని జస్ట్ మెసేజ్ చేశాను, ఎంత ప్రేమతో వచ్చారు. మంచి సినిమా చేయడం ఒక ఎత్తు, దాన్ని జనం వరకు తీసుకురావడం మరో పెద్ద ఎత్తు అయిపోయింది ఈ రోజుల్లో. గత రెండు సినిమాల విషయంలో నేను బాధపడ్డాను. ఒక మంచి సినిమా చేసాం కానీ ఇంకా బాగా రీచ్ కాలేదు. గత సినిమా ప్రీ వెడ్డింగ్ షోకి మీడియా, క్రిటిక్స్ అందరూ చాలా సపోర్ట్ చేశారు. కానీ జనానికి తెలిసేలోగానే సినిమా థియేటర్ నుంచి వెళ్లిపోయింది. ఓటీటీలో రెస్పాన్స్ బాగున్నప్పటికీ సినిమా థియేటర్‌లో ఆడితేనే బాగుంటుందని ఫీలింగ్ ఉంటుంది. ఈ సినిమా కోసం కథకి, క్యారెక్టర్‌కి దగ్గరగా ఉండే అన్ని ప్రమోషన్స్ చేశాను. ఈసారి జనానికి ఈ సినిమా వస్తుందని తెలిసిందని నమ్ముతున్నాను. ప్రమోట్ చేయమన్నారు, చేశాను. ఈ సినిమాకి టికెట్ కూడా 100 రూపాయలు మాత్రమే. ఇది చాలా క్లీన్ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీ మొత్తం కూర్చొని చూసే సినిమా. ఫీల్ గుడ్ సినిమా. ఏప్రిల్ 17న మీ దగ్గరలో ఉన్న థియేటర్‌కి రండి. మిమ్మల్ని ఏమాత్రం డిసప్పాయింట్ చేయను.డైరెక్టర్ ఎస్.పి. దుర్గ నరేష్ మాట్లాడుతూ.. ఈటీవీ విన్, మా ప్రొడ్యూసర్స్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ సినిమా ప్రతి ఒక్కరి జీవితంలో నుంచి తీసుకుని రాసిన కథ. ఈ సినిమా మీతో మాట్లాడుతుంది, మీరు మాట్లాడేలా చేస్తుంది. ఖచ్చితంగా మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తుంది. మా డిఓపీ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. ఈ సినిమాలో ఉన్న విజువల్స్‌కు ప్రాణం పోసింది. సురేష్ బొబ్బిలి గారు అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ చేశారు. ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. తిరువీర్ గారు చాలా మంచోడు. నేను ఏం చెప్పినా చేశారు. నా తొలి సినిమాకి ఆయన దొరకడం నా అదృష్టం. శ్రీ విష్ణు గారికి నేను పెద్ద ఫ్యాన్. ఆయన మా ఈవెంట్‌కి రావడం చాలా ఆనందంగా ఉంది.డైరెక్టర్ నందిని రెడ్డి మాట్లాడుతూ..ఈ వేడుకకు రాకేష్ కోసం వచ్చాను. నా కెరీర్‌లో చూసిన పర్ఫెక్ట్ ప్రొడ్యూసర్ రాకేష్ రెడ్డి. ఈ సినిమా విషయంలో ఆయన చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాడు. తనలో సాటిస్ఫాక్షన్ చూసినప్పుడు ఈ సినిమా ఖచ్చితంగా హిట్ అవుతుందని అనిపించింది. మూవీ యూనిట్ అందరికీ అడ్వాన్స్ కంగ్రాచ్యులేషన్స్. డైరెక్టర్ పడిన కష్టానికి ఫలితం దక్కుతుంది. చాలా డిఫరెంట్ సబ్జెక్ట్ ఇది. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఏప్రిల్ 17న నేను థియేటర్‌కి వెళ్లి చూస్తాను.మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా మాకు ఇచ్చిన ఈటీవీ విన్ వారికి ధన్యవాదాలు. సినిమా చాలా బాగుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడొచ్చు. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్నాయి. అచ్చ తెలుగు సినిమా ఇది. కచ్చితంగా మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తుంది.హీరోయిన్ పాయల్ రాధాకృష్ణ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది తెలుగులో నాకు నాలుగో సినిమా. ఈ కథ, ఈ క్యారెక్టర్ నాకు చాలా నచ్చాయి. సినిమాపై నాకు చాలా కాన్ఫిడెన్స్ ఉంది. డైరెక్టర్ ఈ కథను అద్భుతంగా రాశారు. తిరువీర్ గారితో నటించడం మంచి అనుభవం. నిర్మాతలకు, ఈటీవీ యాజమాన్యానికి కృతజ్ఞతలు. తప్పకుండా ఈ సినిమా మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తుంది.ఈటీవీ విన్ కంటెంట్ నితిన్ చక్రవర్తి మాట్లాడుతూ.. మన జీవితంలో జరిగిన చాలా సంఘటన సమాహారమే ఈ సినిమా. అది మెటాఫరీకల్ గా చెప్పడానికి అందరం లుంగీలు కట్టుకొని వచ్చాం. సినిమా చాలా బాగా వచ్చింది. రేపు రాత్రి నుంచి ప్రతి థియేటర్ ఒక కళ్యాణమండపం కాబోతోంది. ప్రతాప్ గాడు బుజ్జమ్మని తీసుకురాబోతున్నాడు. మీరందరూ ఆ పెళ్లికి రావాలి. టికెట్ 99 రూపాయలు మాత్రమే. మీరందరూ సినిమాని ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను. పరేషాన్ ప్రీవెడ్డింగ్ షో అందించిన తిరువీర్, అనగనగా లాంటి కంటెంట్ ని ఇచ్చిన ప్రొడ్యూసర్ రాకేష్, లిటిల్ హార్ట్స్ రాజు వెడ్స్ రాంబాయి లాంటి కంటెంట్ ని ఇచ్చిన ఈటీవీ విన్.. అందరు కలిసి చేస్తున్న ప్రామిస్ ఈ పాపం ప్రతాప్. ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుందిఈటీవీ




బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం శ్రీ విష్ణు గారికి కోన వెంకట్ గారికి నందిని రెడ్డి గారికి రోషన్ కి థాంక్యూ సో మచ్. చిన్న సినిమాకి టాలీవుడ్ ఎప్పుడు సపోర్ట్ చేస్తుంది ఏప్రిల్ 17న అందరూ ఈ సినిమాని థియేటర్లో చూడాలని కోరుకుంటున్నాను. కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు . టికెట్ ధర 99 రూపాయలు మాత్రమే.రైటర్ కోన వెంకట్ మాట్లాడుతూ.. తిరువీర్ ఆర్ట్ సినిమా హీరోలా అనిపిస్తాడు. తను చేసిన సినిమాలన్నీ కమర్షియల్ హిట్లయ్యాయి. ఇప్పుడు కమర్షియల్ హీరోగా చేశాడు. ఇది ఎంత బ్లాక్‌బస్టర్ అవుతుందో ఈ ప్రమోషన్ కంటెంట్ చూస్తుంటే అర్థమవుతోంది.

## 'రావు బహదూర్' సాంగ్ లాంచ్ ఈవెంట్

బిగ్ స్కేల్ లో చేసిన బాహుబలి, అవతార్ లాంటి సినిమాలు ఆడియన్స్ ని ఎంతలా అలరించాయో మా స్కేల్ లో చేసిన 'రావు బహదూర్' సినిమా కూడా అంతేలా మెస్మరైజ్ చేస్తుంది. ఇది నా ప్రామిస్: సాంగ్ లాంచ్ ఈవెంట్ హీరో సత్యదేవ్జిఎంబి ఎంటర్‌టైన్ మెంట్ ప్రెసెంట్స్, సత్యదేవ్, దీపా థామస్, వెంకటేష్ మహా, ఏ+ఎస్ మూవీస్ & శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ 'రావు బహదూర్' ఫస్ట్ సింగిల్ లవ్ మెలోడీ 'ఓ సుందరి' రిలీజ్ సూపర్‌స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జిఎంబి ఎంటర్‌టైన్‌మెంట్, ప్రముఖ దర్శకుడు వెంకటేష్ మహా దర్శకత్వంలో, వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్ కథానాయకుడిగా నటిస్తున్న 'రావు బహదూర్' చిత్రాన్ని సగర్వంగా అందిస్తోంది. ఈ చిత్రాన్ని ఏ+ఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. బలమైన కథాంశాలతో, కంటెంట్ బేస్డ్ తెలుగు సినిమాలకు మద్దతుగా నిలిచే ఈ రెండు నిర్మాణ సంస్థలకు ‘రావు బహదూర్’ మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా నిలవనుంది. టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన తర్వాత, టీం ఇప్పుడు మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ట్ చేశారు. ఫస్ట్ సింగిల్ 'ఓ సుందరి' ని రిలీజ్ చేశారు.స్మరణ్ సాయి మృదువైన స్వరాలతో, ఆహ్లాదకరమైన నేపథ్యంతో ఈ గీతాన్ని అద్భుతంగా స్వరపరిచారు. ఈ కంపోజిషన్ నెమ్మదిగా చిత్రంలోని వింటేజ్ భావాన్ని ప్రతిబింబించే వాతావరణాన్ని సృష్టిస్తుంది. రచయిత రెహ్మాన్ భావోద్వేగంతో నిండిన పదాలతో ప్రేమలోని ఆరాధనను, మనసులోని సున్నితమైన భావాలను అందంగా వ్యక్తీకరించారు.విజయ్ యేసుదాస్ తన హృద్యమైన వోకల్స్ తో ఈ పాటను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లారు. ఆయన స్వరం మెలోడీలో సునాయాసంగా ప్రయాణిస్తూ మధుర అనుభూతిని కలిగిస్తుంది. దర్శకుడు వెంకటేష్ మహా అభిరుచి ఈ పాటలోని విజువల్స్ , భావోద్వేగాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. సత్యదేవ్, దీపా థామస్‌ల ఆకట్టుకునే ఆన్‌స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ పాటకు ప్రత్యేకమైన వింటేజ్ అందం వచ్చింది.ఈ చిత్రానికి కార్తిక్ పార్మర్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు. స్మరణ్ సాయి సంగీతాన్ని అందించారు. రోహన్ సింగ్ ప్రొడక్షన్ డిజైనర్.అగ్రశ్రేణి నిర్మాతలు, ప్రత్యేకమైన కథన శైలితో కూడిన దర్శకుడు, అలాగే సత్యదేవ్ కెరీర్‌లోనే అత్యంత అద్భుతమైన నటనను కనబరిచే పాత్రలో కనిపిస్తున్న 'రావు బహదూర్' పై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇప్పుడు ‘ఓ సుందరి’ పాట వినగానే మనసుకు హాయిగా అనిపించే మెలోడీగా నిలుస్తోంది. మళ్లీ మళ్లీ వినాలనిపించే ఈ పాట సినిమా ప్రమోషన్స్‌కు మరింత జోష్ తీసుకొచ్చింది. ఓ సుందరి సాంగ్ లాంచ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది.సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు వెంకటేష్ మహా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ ఈవెంట్ చాలా స్పెషల్. దాదాపు ఐదేళ్ల తర్వాత నా సినిమాకి జరుగుతున్న తొలి ఈవెంట్ ఇది. ఈ సినిమా ప్రాసెస్‌కు ఐదేళ్లు పట్టింది. ఒక రోజు కీరవాణి ఫోన్ చేసి “మళ్లీ నీ సినిమా చూడాలని ఉంది, మరో సినిమా తీయవా?” అని అడిగారు. అదే రోజు అనురాగ్, శరత్ కూడా ఫోన్ చేసి నా విజన్‌పై నమ్మకం వ్యక్తం చేశారు. మహేష్ బాబు గారు, నమ్రత కథ విని ఓకే చెప్పగానే మేము మొదలుపెట్టాం. గోపాలకృష్ణ రావడంతో పని ఇంకా సులభమైంది. మహేష్ నమ్రత, శరత్, అనురాగ్. గోపాల్ కృష్ణ నాకు ఫైవ్ అవెంజర్స్. సత్య నా క్రియేటివ్ సోల్‌మేట్. ఈ సినిమా కోసం సత్య ప్రతిరోజూ ఐదు గంటల పాటు మేకప్ వేసుకునేవారు. ఈ పాత్ర కోసం ముప్పై టేకులు తీసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. సత్యలాంటి నటుడు ఉండటం అదృష్టంగా భావిస్తున్నాను. దీప ఈ సినిమాలో అద్భుతంగా నటించింది. ఆమె పాత్ర గుర్తుండిపోతుంది. ఈ సినిమాలోని ప్రతి ఒక్క నటుడు అద్భుతంగా చేశారు. స్మరణ్ సాయి సంగీతం సెలబ్రేట్ చేసుకునేలా ఉంటుంది. ‘ఓ సుందరి’ పాట దానికి నిదర్శనం. ఈ సినిమాకి పనిచేసిన టెక్నికల్ టీమ్, డైరెక్షన్ డిపార్ట్‌మెంట్, నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ‘కేర్ ఆఫ్ కంచరపాలెం’ సినిమా మీకు ఇచ్చిన అనుభూతికి పది రెట్లు అనుభూతి ఇవ్వాలనే ఉద్దేశంతో ‘రావు బహదూర్’ తీశాను. ఈ సినిమా మీ అందరికీ మంచి థియేట్రికల్ అనుభూతి ఇస్తుందని నమ్ముతున్నాను.హీరో సత్యదేవ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ‘ఓ సుందరి’ పాట వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది.



## ‘రాకా’లో ట్రాన్స్‌ఫర్మేషన్‌తో ఆశ్చర్యపరుస్తోన్న అల్లు అర్జున్..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, డైరెక్టర్ అట్లీ కాంబోలో రూపొందుతోన్న భారీ చిత్రం ‘రాకా’. రీసెంట్‌గా ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ నుంచి వచ్చిన అప్‌డేట్ భారతదేశమంతటా ప్రేక్షకులతో పాటు సినీ వర్గాల్లోనూ భారీ ఆసక్తిని రేకెత్తించింది. దేశంలో అత్యంత పేరు సంపాదించిన, కమర్షియల్ సక్సెస్‌ఫుల్ స్టార్స్‌లో కరైన అల్లు అర్జున్‌తో, భారీ చిత్రాలను లార్జ్ స్కేల్‌లో రూపొందించే ఫిల్మ్ మేకర్ అట్లీ కాంబోలో రూపొందుతోన్న రాకా సినిమాను భారతీయ సినిమా చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టంగా చూస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే సరిహద్దులను దాటి కొత్త స్థాయికి తీసుకెళ్లే విజువల్ ఎక్స్‌పీరియెన్స్‌డ్ మూవీగా నిలవబోతుందని చర్చ జరుగుతోంది.ప్రస్తుతం ఇండియన్ సినీ ఇండస్ట్రీలో అల్లు అర్జున్ అంత్యంత ప్రభావంతమైన, డైనమిక్ స్టార్. ఆయనకు సంబంధించిన ప్రతి విషయానికి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తోంది. అందుకు లేటెస్ట్ ఎగ్జాంపుల్ రాకా. ఈ సినిమాలో ఆయన కొత్త లుక్ ఆన్‌లైన్‌లో సంచనాలను క్రియేట్ చేసింది. ముఖ్యంగా ఆయన చేతితో చూపిస్తోన్నస్టైల్ వైరల్ అయ్యింది. ఇప్పుడు చాలా మంది దాన్ని అనుసరిస్తున్నారు. ఇటీవల ఇండియన్ స్టార్ క్రికెటర్ హార్దిక పాండ్య కూడా ఓ ఐపీఎస్ మ్యాచ్ సమయంలో ఆ స్టైల్‌ను రీ క్రియేట్ చేయటం విశేషం. ఈ లుక్, దాని ఇంటెన్సిటీ కోసం అల్లు అర్జున్ ఎంతగానో శ్రమించారు.రెండు దశాబ్దాలకు పైగా కొనసాగుతోన్న అల్లు అర్జున్ కెరీర్‌ను గమనిస్తే, ఆయన ఎప్పటికప్పుడు తన స్టైల్, నటన, మాస్ అప్పీల్‌ను మార్చుకుంటూ వాటికి కొత్త నిర్వచనాలను చెబుతూ ముందుకు సాగుతున్నారు. ట్రెండ్ సెట్టర్‌గా ఆయనుకున్న పేరు, ఆయన రోల్స్ కోసం అంకిత భావంతో పడుతోన్న శ్రమను చూస్తే ఈ వాదన మరింతగా బలపడుతోంది. ముఖ్యంగా రీసెంట్‌గా రిలీజైన రాకా లుక్ కోసం అల్లు అర్జున్ ప్రతీ రోజూ మూడు నుంచి నాలుగు గంటల పాటు సన్నద్ధమవంతున్నారు. ఈ స్థాయి క్రమశిక్షణ, చిన్న చిన్న విషయాలపై ఆయన చూపుతోన్న శ్రద్ధ చూస్తే ప్రతీ సన్నివేశంలో సహజత్వం, పరిపూర్ణత సాధించాలనే ఆయన తపన స్పష్టంగా కనిపిస్తోంది.పుష్ప సినిమా సాధించిన అపూర్వమైన విజయం తర్వాత అల్లు అర్జున్ తన సినిమాలకు సంబంధించిన కొత్త లుక్స్‌పై ప్రయోగాలు చేయటం, ఇంటెన్స్ ఉన్న పాత్రలను చేయటానికి సిద్ధపడటం, రొటీన్‌కు భిన్నంగా ఉండే క్రియేట్ నిర్ణయాలు తీసుకోవటం ద్వారా ఈ అంచనాలను మరింతగా పెంచుతున్నారు. ఇది ఆయనకు ప్రేక్షకులపై ఉన్న గౌరవాన్ని చూపిస్తోంది. లుక్, స్టైల్, స్వాగ్ ద్వారా ఆయన ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన అనుభవాన్ని ప్రేక్షకులకు అందిస్తూ నిజమైన ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తున్నారు అల్లు అర్జున్. ప్రతీ పాత్రతో తనను తాను కొత్తగా మలుచుకోవాలనే ఆయన నిబద్ధత, ఆయన స్క్రీన్ ప్రెజెన్స్‌లో స్పష్టంగా తెలుస్తోంది.ఇండియన్ సినీ ఇండస్ట్రీలో అత్యంత భారీ విజయాన్ని సాధించిన తర్వాత కూడా అల్లు అర్జున్ ధైర్యంగా తనని తాను సవాలు చేసుకునే రిస్క్‌తో కూడా విభిన్నమైన పాత్రలను ఎంచుకోవటానికి నిరంతరం ప్రయత్నిస్తున్నారు. రాకా సినిమాతో ఆయన చేస్తోన్న ఇతర ప్రాజెక్టులపై కూడా ఆసక్తి పెరుగుతోంది. ఆయన సినిమాలు రూపొందుతోన్న భారీ స్కేల్, నైపుణ్యం, పాపులారిటీ అన్నీ చూస్తే ఇది తన కెరీర్‌లో కీలకమైన దశగా అభివర్ణించవచ్చు. అద్భుతమైన నటన, డాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, మాస్ అప్పీల్ ఇలా అన్నింటినీ సమన్వయం చేస్తోన్న ఆయన సామర్థ్యం ఆయనొక సంపూర్ణ నటుడిగా ప్రత్యేకంగా నిలబెడుతోంది.

## "పోచమ్మ" సక్సెస్ అవుతుంది

### – ఆహా కంటెంట్ హెడ్ కవిత



ప్రముఖ తెలుగు ఓటీటీ ప్లాట్ ఫామ్ ఆహా మరో సరికొత్త వెబ్ సిరీస్ "పోచమ్మ" ను సబ్‌స్క్రైబర్స్ ముందుకు తీసుకొస్తోంది. మిస్టికల్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సిరీస్ లో అంబటి అర్జున్, రమేశ్ ఇందిర, ప్రియ శతమర్షన్, స్నేహల్ కామత్, శృతి నాయుడు, శ్రీ పూజ, కీలక పాత్రల్లో నటించారు. "పోచమ్మ" వెబ్ సిరీస్ ఈ నెల 17వ తేదీ నుంచి ఆహాలో తెలుగు, తమిళంలో స్ట్రీమింగ్ కు రాబోతోంది. గోల్డ్ సబ్ స్క్రైబర్స్ 24 గంటల ముందుగా యాక్సెస్ పొందవచ్చు. ఈ వెబ్ సిరీస్ ను శ్రుతి నాయుడు చిత్ర బ్యానర్ పై శ్రుతి నాయుడు నిర్మిస్తోంది. రమేష్ ఇందిర దర్శకత్వం వహించారు. ఈ రోజు "పోచమ్మ" వెబ్ సిరీస్ స్పెషల్ ప్రీమియర్ ప్రదర్శించి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోనటి స్నేహల్ కామత్ మాట్లాడుతూ – "పోచమ్మ" వెబ్ సిరీస్ జెస్సీ అనే క్యారెక్టర్ లో నటించాను. ఈ సిరీస్ షూటింగ్ మొత్తం చిక్ మంగళూరులో చేశాం. ఈ సిరీస్ కు నన్ను సెలెక్ట్ చేసుకున్న ప్రొడ్యూసర్ శృతి నాయుడుకి థ్యాంక్స్ చెబుతున్నా. అలాగే రమేష్ ఇందిర మంచి దర్శకుడి కాదు మంచి కోస్టార్ కూడా. నా కోస్టార్స్ అందరితో కలిసి నటించడం మర్చిపోలేని ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఈ వెబ్ సిరీస్ ను మీరంతా చూడాలని కోరుకుంటున్నా. అన్నారు.నటి శ్రీ పూజ మాట్లాడుతూ – ఈ వెబ్ సిరీస్ లో నటిస్తున్న మొదటి రోజే తప్పకుండా సక్సెస్ అవుతుందని నమ్మాను. ఎందుకంటే మా సిరీస్ కు పనిచేసిన వారంతా పని రాక్షసులు. పని రాక్షసులు ఉన్నచోట పరాజయం ఉండదు. ఈ సిరీస్ తమిళం, తెలుగులో ఈ నెల 17వ తేదీ నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. మిమ్మల్ని తప్పకుండా ఎంగేజ్ చేసేలా సిరీస్ ఉంటుంది. అన్నారు.ఆహా ఓటీటీ కంటెంట్ హెడ్ కవిత మాట్లాడుతూ – "పోచమ్మ" కథ విన్నప్పుడే ఈ సిరీస్ సక్సెస్ మీద మాకు నమ్మకం ఏర్పడింది. ఈ సిరీస్ చిత్రీకరణ మొత్తాన్ని పోచమ్మ తల్లే ముందుండి నడిపించింది అనిపించింది. ఈ సిరీస్ చేస్తున్నప్పుడు ఏదో ఒక విధంగా పోచమ్మ తల్లి గుడి, విగ్రహాలు మాకు ఎదురయ్యేవి. మా టీమ్ అంతా డిస్కస్ చేసుకుని సీన్స్ చేశాం. ఆ సీన్స్ అన్నీ చాలా బాగా వచ్చాయి. మ్యూజిక్ కూడా బాగా కుదిరింది. మిమ్మల్ని ఆకట్టుకునేలా ఈ సిరీస్ ఉంటుంది. మా ఆహా ఈ ఏడాది చిరంజీవ, త్రీ రోజెస్ సీజన్ 2, దూల్ పేట పోలీస్ స్టేషన్, సర్కార్, చెఫ్ మంత్ర వంటి ఇంట్రెస్టింగ్ కంటెంట్ సబ్ స్క్రైబర్స్ కు అందిస్తోంది. అన్నారు.నటుడు అంబటి అర్జున్ మాట్లాడుతూ – కొన్ని కంటెంట్ లు ముందు సైలెంట్ గా ఉంటాయి, కానీ రిలీజ్ అయ్యాక మంచి సౌండింగ్ చేస్తాయి. "పోచమ్మ" వెబ్ సిరీస్ లో అలాంటి కంటెంట్ ఉంది.

## ‘మిస్టర్ ఎక్స్’ ప్రీ రిలీజ్

హీరో ఆర్యఆర్య, గౌతమ్ కార్తీక్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ ‘మిస్టర్ ఎక్స్’. ఎఫ్ఐఆర్ సినిమాతో ఆకట్టుకున్న మను ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్. లక్ష్మణ్ కుమార్ నిర్మించారు. మంజు వారియర్ పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తున్న ఈ చిత్రంలో అతుల్య రవి, రైజా విల్సన్, అనఘ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ చిత్రం ఏప్రిల్ 17న తెలుగు, తమిళ్ లో




వరల్డ్‌వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో ఆర్య మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకలో మీ అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉంది. దాదాపు మూడేళ్ల తర్వాత నా సినిమా తెలుగులో రిలీజ్ అవుతోంది. సైంధవ్‌లో ఒక గెస్ట్ రోల్ చేశాను. పూర్తిస్థాయిలో ‘మిస్టర్ ఎక్స్ తో రావడం చాలా ఆనందంగా ఉంది. మిస్టర్ ఎక్స్ ఒక థియేటర్ ఎక్స్‌పీరియన్స్ సినిమా. డైరెక్టర్ మను ఆనంద్ గారి ఎఫ్ఐఆర్ సినిమా నాకు చాలా ఇష్టం. ఆయన మిస్టర్ ఎక్స్ కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. ఇందులో యాక్షన్, ఎమోషన్స్, క్యారెక్టర్స్ అన్నీ కలిసి గొప్ప అనుభూతి కలిగించేలా తీర్చిదిద్దారు. గౌతమ్ చాలా కొత్త క్యారెక్టర్ చేశాడు. అతను ఇప్పటివరకు చేయని పాత్ర ఇది. మంజు మేడం అద్భుతమైన యాక్షన్ చేశారు. ఆమె యాక్షన్ బిగ్ స్క్రీన్ మీద చాలా మంచి అనుభూతి ఇస్తుంది. అలాగే అతుల్య పాత్ర కూడా చాలా బాగా చేసింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. తెలుగు ప్రేక్షకులకు ఖచ్చితంగా మంచి థియేట్రికల్ అనుభూతి ఇస్తుంది. తప్పకుండా సినిమాకు అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను.మంజు వారియర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. చాలా మంచి టీంతో కలిసి చేసిన సినిమా ఇది. ఇంత మంచి సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ మను ఈ సినిమాలో నాకు చాలా బలమైన పాత్ర ఇచ్చారు. నా కెరీర్‌లో ఇప్పటివరకు ఇలాంటి పాత్ర చేయలేదు. ఈ సినిమాను ఇంత లావిష్‌గా నిర్మించిన మా నిర్మాతలకు ధన్యవాదాలు. ఆర్య ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. అలాగే గౌతమ్ కూడా చాలా ముఖ్యమైన పాత్ర చేశారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.